కమ్యూనిజం

సైద్ధాంతిక మాసపత్రిక

సంపుటి 45

రూ. 15/-

సంచిక 1

2020 జనవరి

527

2020

నూతన సంవత్సర శుభాకాంక్షలతో



ఈ సంచికలో . . .

- దేశ ఐక్యతకు చిచ్చు సిఎఎ, ఎన్ఆర్‌సి
- సిద్ధాంతం, హింస, అధికారం సమ్మేళనమే ఆర్ఎస్ఎస్
- శ్రేష్ఠ ప్రపంచం సాధ్యమే! దానికై పోరాడుదాం!
- కులం గురించి అవగాహన ఒక మిసాయిదా
- యుద్ధోన్మాదులతో మోడి చెలిమి
- ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఆత్మపరిశీలన
- ప్రమాదంలో లౌకికతత్వం, బహుళత్వం, మైనారిటీలు
- ఉరుముతున్న ఫాసిజం
- పాలకులు సృష్టించిన వ్యవసాయ సంక్షోభం
- ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం
- కమ్యూనిస్టు పార్టీల సమాచారం
- ఇంకా...

కొత్త పౌరసత్వ బిల్లు : ఏ ప్రయోజనం ఆశించి?

ధూర్జటి ముఖర్జీ

ఇతర పార్టీలను గనుక విశ్వాసంలోకి తీసుకోనట్లైతే రాజకీయాల్లో గాని, ఆర్థిక, సామాజిక రంగాల్లో గాని నిర్ణయాలు తీసుకోవడంలో దూకుడుగా వ్యవహరించడం, అహంకారం ప్రదర్శించడం బెడిసికొడుతుంది. భారతదేశం వంటి ఒక ప్రజాస్వామిక దేశంలో, ఏకాభిప్రాయ సాధనే, ప్రధాన విధాన పరమైన నిర్ణయాలకు కీలకం అవుతుంది. అయితే పౌరసత్వ సవరణ బిల్లు (సిఎబి)కు పార్లమెంట్ ఆమోదం పొందిన దరిమిలా దేశమంతటికీ జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్ఆర్సి) ఉండాలనే అంశాన్ని బలంగా ప్రతిపాదిస్తూ పాలక పార్టీ తేనె తుట్టను కదిలించింది.

ఈ నూతన పౌరసత్వ చట్టం దేశ రాజధాని ఢిల్లీ సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద యెత్తున నిరసన ప్రదర్శనలకు హేతువైంది. అంతేగాక, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లో ఎన్ఆర్సిని అమలు జరిపేందుకు అనుమతించమని ప్రకటించాయి. అందులో బిగ్గరగా గొంతెత్తినవి పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాలు. అయితే సిఎబి వంటి కేంద్ర చట్టాలు అమలుజరపడాన్ని తిరస్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొందరు లాయర్లైతే పార్లమెంటరీ చట్టాలను బేఖాతరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేసినా అలాంటి ప్రభుత్వాన్ని రద్దు చేయవచ్చునని, అందుకు కొన్ని రాజ్యాంగపరమైన నిబంధనలు ఉన్నాయని గట్టిగా చెబుతున్నారు. ఈ కొత్త చట్టం, రాజ్యాంగంలో అధికరణం 14 కింద హామీ కల్పించిన సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోంది. ఈ సవరణలు, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుండి వలస వచ్చిన హిందువులకు పౌరసత్వ హక్కు కల్పిస్తామని ఎన్నికల ముందు బిజెపి చేసిన వాగ్దానాన్ని అమలులోకి తెస్తున్నాయి. బంగ్లాదేశ్ ఏర్పడిన తరువాత, ముస్లింలకు సహజ సిద్ధ రాజ్యం పాకిస్థాన్ అనే భావన ఎగిరిపోయింది. భారత దేశంలోని కొంతమంది రాజకీయ నాయకులు ముస్లింలను తరచూ పాకిస్థాన్ వెళ్లిపొమ్మని అంటూ ఉంటారు. అయితే భారత ముస్లింలకు పౌరసత్వం కల్పిస్తూ పాకిస్థాన్ ఎలాంటి ప్రత్యేక ఆహ్వానం ప్రకటించలేదు. సిఎబి, ఎన్ఆర్సిలతో భారత్ ప్రయాణం అసమానమైన పరిగణనకు దారితీస్తుంది. అదొక లాంఛనప్రాయ రూపం తీసుకొని, పౌరసత్వంలో పొందు పరచబడనుంది.

వివిధ సంస్థల నుండి 770 మందికి పైగా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు ఆమోదించిన ఒక ప్రకటన పౌరసత్వానికి మతాన్ని ప్రామాణికంగా ఉపయోగించడంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేసింది. అది రాజ్యాంగ మౌలిక స్వరూపంతో పొసగదు. అధికరణం 14ను ప్రస్తావిస్తూ అది ఏ వ్యక్తికైనా చట్టం ముందు సమానతను లేదా (భారత) భూభాగంలో చట్టాలన్నిటికీ సమానమైన రక్షణ"ను తిరస్కరించడాన్ని నిషేధిస్తోందని వారు పేర్కొన్నారు.

పౌరసత్వం మూలాల్లోకి వెళ్తే ఎవరైనా యునెస్కో నిర్వచనాన్ని ప్రస్తావించవచ్చు. అది "రాజకీయాల్లో పాల్గొనడంపై, ప్రాతినిధ్యం వహించడంపై హక్కు కలిగి ఉండే స్థితి" అని పేర్కొంది. అదొక హక్కులు, విధుల సంగ్రహం. అది వ్యక్తులకు చట్టసంబంధమైన అధికారిక గుర్తింపునిస్తుంది. పౌరసత్వం చట్టం, 1955 పౌరసత్వం పొందేందుకు వివిధ మార్గాలను పొందుపరచింది. పుట్టుక, సంతతి, రిజిస్ట్రేషన్, మంజూరు, భూభాగాన్ని భారత్‌లో కలుపుకోవడం ద్వారా పౌరసత్వం కల్పించేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. వీటితో పాటు, విదేశాల్లో నివసించే భారతీయ కార్డ్‌హోల్డర్‌ల (ఓసిఐలు) రిజిస్ట్రేషన్‌ను, వారి హక్కులను క్రమబద్ధీకరిస్తుంది. అట్టి భారతీయునికి అనేక సార్లు భారతదేశాన్ని సందర్శించేందుకు, బహుళ ప్రయోజన జీవిత కాల వీసా వంటి కొన్ని సదుపాయాలుంటాయి.

ప్రతీ రాష్ట్రానికి జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్ఆర్సి) తయారు చేయబడుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నవంబర్ 20న పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇప్పటివరకు అస్సాంకు మాత్రమే అటువంటి రిజిస్టర్ ఉంది. అది ప్రధానంగా ఆ రాష్ట్రంలో జీవిస్తున్న భారత పౌరుల జాబితా. ఈ రిజిస్టర్ బంగ్లాదేశ్ సరిహద్దుగా గల ఈ రాష్ట్రంలో విదేశీ జాతీయులను గుర్తించేందుకే ఉద్దేశించబడింది. 2013లో సుప్రీం కోర్టు ఆదేశాన్ననుసరించి అది తయారైంది. దాదాపు 3.3 కోట్లమంది రాష్ట్ర జనాభా 1971 మార్చి 24కు ముందే తాము భారత పౌరులమని రుజువుచేసుకోవటం ఈ క్రమం. తాజాపరచిన తుది ఎన్ఆర్సిని ఆగస్టు 31న విడుదల చేశారు. అందులో 19 లక్షల మంది దరఖాస్తుదారులు రుజువులు చూపించడంలో విఫలమయ్యారు.

బహుశా, ఎన్ఆర్సిపై పెద్ద యెత్తున వెల్లువెత్తిన నిరసనలను దృష్టిలో ఉంచుకొని, సిఎబి, వలస వచ్చిన వారందరికీ క్షమాభిక్ష

(తరువాయి 43వ పేజీలో)

2

కమ్యూనిజం

సంపుటి 45 జనవరి 2020 సంచిక 1

విషయ సూచిక

1. దేశ ఐక్యతకు చిచ్చు సిఎఎ, ఎన్ఆర్‌సి
డి. రాజా 4
2. సిద్ధాంతం, హింస, అధికార సమ్మేళనమే ఆర్ఎస్ఎస్
రామ్ పునియాని 6
3. శ్రేష్ఠ ప్రపంచం సాధ్యమే! దానికై పోరాడుదాం!
మిగ్వెల్ ఎం డియాజ్ కానెల్ బెర్ముడెజ్ 10
4. బలోపేతమవుదాం.. సంయుక్త ప్రజా పోరాటాలు చేపడదాం 14
5. కులం గురించి అవగాహన ఒక మున్సాయిదా
డా॥ అరుద్ర 17
6. మార్క్సిజం అధ్యయనం, శిక్షణ కమ్యూనిస్టు ఉద్యమానికి ఊపిరి
జె.వి. సత్యనారాయణమూర్తి 21
7. యుద్ధోన్మాదులతో మోడీ చెలిమి
స్వేతా చౌదరి 24
8. ఆర్.ఎస్.ఎస్.ప్రచారక్ ఆత్మపరిశీలన
డాక్టర్ దేవరాజు మహారాజు
9. పెరుగుతున్న హిందూత్వవాదంతో ప్రమాదంలో లౌకికతత్వం, బహుళత్వం, మైనారిటీలు
బద్రే ఆలం ఖాన్ 25
10. ఉరుముతున్న ఫాసిజం
అత్తులూరి గోపాలకృష్ణ 31
11. పాలకులు సృష్టించిన వ్యవసాయ సంక్షోభం
బి. సాంబశివరావు 36
12. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం
ఎం.సి. వెంకటేశ్వర్లు 40
13. కమ్యూనిస్టు పార్టీల సమాచారం 42

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ఒదరుబోతుతనం

తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ విజయ్ [illegible] శిబిరంలో సంఘ చాలక్ మోహన్ భగవత్ మాట్లాడుతూ భారతదేశంలోని 130 కోట్ల [illegible] భారతీయులు హిందువులేనంటూ ఒదరుబోతుతనాన్ని ప్రదర్శించుకున్నారు. మానవ సంస్కృతి [illegible] నియమాలను జీవితంలో ఆచరించే వారందరూ, భాష, ప్రాంతం, ఏ విధానంలో అయినా [illegible] చేసే, చేయని వారందరూ భారతమాత ముద్దు బిడ్డలే అంటూ సంఘ దృష్టిలో దేశంలోని 130 కోట్ల మంది హిందువులే అని పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేశాడు. భారతదేశం బహుళ భాషలకు, [illegible] కులాలకు, సంస్కృతులకు నిలయం. అటువంటప్పుడు అంతా హిందువులు ఎలా అవుతారు?

భారతదేశ జనాభా లెక్కల ప్రకారం (2011) హిందువులు 79.8 శాతం, ముస్లింలు [illegible] శాతం, క్రిస్టియన్‌లు 2.3 శాతం, సిక్కులు 1.72 శాతం, ఇతరులు 1.95 శాతం [illegible] మతాల వారున్నారు. ప్రధానంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ, జైన, పార్శీ [illegible] వారున్నారు. సిక్కులు ఏనాడు హిందూ మతంలో భాగంగా భావించుకోలేదు. వారిది సిక్కు [illegible] భావించుకుంటున్నారు. 1941లో 6.58 శాతంగా ఉన్న గిరిజనులు జనాభా లెక్కలురా [illegible] ప్రత్యేక తరగతిగా పరిగణించారు. స్వాతంత్ర్యం తరువాత వారిని హిందువుల్లో కలిపార [illegible] అధికారికంగా గుర్తించిన బాషలు 22, కులాలు 4 వేలకు పైగా ఉన్నాయి. ప్రపంచంలో ము[illegible] అధికంగా ఉన్న దేశాల్లో భారతదేశం మూడవది.

వాస్తవానికి భారతదేశానికి క్రీ.పూ. 1700 సం॥ల నుండి మధ్యాసియా నుండి ఆ[illegible] ప్రారంభమై క్రీ.శ. మొఘులులు, బ్రిటీష్, ఫ్రెంచి, డచ్ అనేక మంది వలస వచ్చిన వారే. సింధ [illegible] కాలంలో (క్రీ.పూ.3000 సం॥) ద్రావిడులు, మన్‌ఖ్మేరులు, నాగులు తదితర మ[illegible] భారతదేశంలో ఉన్నారు. సుమారు 5000 సంవత్సరాల కాలంలో భిన్న తెగలకు చెంది[illegible] కలిసిపోయి భారత జాతిగ రూపొందినప్పుడు భారతీయులంతా హిందువులనడం హా[illegible] భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిగ చరిత్రకారులు నిర్వచించారు.

ఈ వాస్తవాలను ఆర్ఎస్ఎస్ ఏనాడు గుర్తించలేదు. ఒకే దేశం, ఒకే జెండా (అ[illegible] జెండా), ఒకే భాష, ఒకే సంస్కృతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను గుర్తించ నిరాకరించింది. ఆర్ఎస్ఎస్ రెండవ సంఘ చాలక్ గురుగోల్వాల్కర్ [illegible] అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు బహిరంగంగానే ప్రకటించాడు. విడి సావర్కార్ [illegible] దీన్‌దయాళ్ ముస్లిం వ్యతిరేకతను ఏనాడు దాచుకోలేదు. వారి వారసత్వాన్ని స్వీకరించిన [illegible] మోహన్ భగవత్ వాళ్ళకు భిన్నంగా మాట్లాడుతాడనుకోవడం పొరపాటు. హిందూ మత[illegible] సిద్ధాంతంగా చేసుకున్న ఆర్ఎస్ఎస్ ఎజెండా హిందూ రాష్ట్ర (హిందు దేశం) స్థాప[illegible] నెరవేర్చుకొనుటకు మోడీ 2 ప్రభుత్వం వచ్చిన తరువాత అడుగుల వడిని పెంచారు. [illegible] వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రాజ్యాంగ నిర్మాతలు రూపొందించిన రాజ్యాంగాన్ని మోడీ, [illegible] నిరంతరం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని దేశ ప్రజలు గమని[illegible] జాతిఐక్యతను, దేశ సమగ్రతను రక్షించడానికి జమ్మూకాశ్మీర్, నాగాలాండ్, సిక్కిం [illegible] మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లాంటి రాష్ట్రాలకు 370, 35ఎ, 371 ఆర్టికల్స్‌ను ఏర్పా[illegible] మతపరమైన ఆచారాలు, గిరిజన సాంప్రదాయ నియమాలు, నియమాల రక్షణకు, భూమి [illegible] బదలాయింపు హక్కుల రక్షణకు మాత్రమె ఆ ఆర్టికల్స్‌ను రూపొందించారు.

కాని ఆర్ఎస్ఎస్ ఎజెండాలో భాగంగా 370, 35ఎ ఆర్టికల్స్‌ను రద్దు చేయడమే కాక [illegible] పౌరసత్వ సవరణ చట్టం తీసుకు వచ్చారనేది నిర్వివాదాంశం. మోహన్ భగవత్ ప్రక[illegible] నేపథ్యం నుండి చూడవలసిన అవసరం ఉంది. మత సామరస్యానికి, జాతీయ [illegible] సమగ్రతకు ప్రతీకగా నిలిచిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి ఎన్‌డీఏ ప్రభుత్వం [illegible] హిందూ, ముస్లిం సామాజిక విభజనను పెంచి, ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి హిందూ [illegible] ప్రాతిపదికపై రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి పార్లమెంటును ఉపయోగించుకుంటున్నది. [illegible] 150 దేశాలున్నాయి. హిందువులకు ఒకటి కూడా లేదని కేంద్ర గడ్కరీ, గుజరాత్ [illegible] రూపాని ఇచ్చిన బహిరంగ ప్రకటనలే సాక్ష్యం.


ఎవరికి వాళ్ళు తమకు సంబంధించినది కాదని అనుకోవచ్చు కాని బీజేపీ, ఆర్ఎస్ఎస్ [illegible] యత్నాలు తీవ్ర పర్యవసానాలకు దారి తీస్తాయి. ఇప్పటికే జరగవలసింది జరిగిపోయింది. [illegible] ఏ రూపంలో ఉన్నా కమ్యూనిస్టులందరూ కలిసి బలమైన వామపక్ష ఉద్యమాన్ని [illegible] లౌకికవాదులను ప్రజాస్వామిక వాదులను కలుపుకుని పోవడం ద్వారా మతోన్మా[illegible] ఓడించాలి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి. నూతన సంవత్సరం సందర్భంగా [illegible] ప్రజాస్వామిక శక్తులు తీసుకోవలసిన ప్రతిజ్ఞ.

దేశ ఐక్యతకు చిచ్చు సిఏఏ, ఎన్ఆర్సి

డి. రాజా (సీపీఐ కార్యదర్శి, మాజీ ఎంపి (రాజ్యసభ))


ప్రస్తుత ప్రభుత్వం దాని హింసాత్మక బ్రాహ్మణీక భావజాలంతో మన ప్రజాస్వామ్య మూల పునాదులపైనే దాడి చేస్తున్నది; ఇది రాజ్యాంగాన్ని అప్రకటితంగా ధ్వంసం చేయటం తప్ప మరొకటి కాదు. ఈ ప్రభుత్వం తన కార్పొరేట్ యజమానులకు సేవచేస్తూ హిందూ రాష్ట్ర ఎజెండాను విధించటానికి గట్టి ప్రయత్నం చేస్తూ మన స్వాతంత్ర్యోద్యమ దృఢమైన పునాదిపై నిర్మించిన ఈ దేశ ప్రజలందరి సామరస్యాన్ని నాశనం చేస్తున్నది.

రాజ్యాంగ నిర్ణాయక సభలో విస్తృత చర్చల అనంతరం పౌరసత్వానికి "జస్ సొలి" వైఖరిని (జన్మతహా లభించే హక్కు) అంగీకరించారు. రిపబ్లిక్ తొలి హోం మంత్రి, రాజ్యాంగ నిర్ణాయక సభ చర్చల్లో ముఖ్య దోహదకారి అయిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్, పౌరసత్వానికి విశాలమైన, వివక్షారహిత ప్రామాణికత కొరకు వాదిస్తూ ఇలా చెప్పారు." జాతీయత గూర్చి ఆధునిక ప్రపంచంలో రెండు భావాలున్నాయి. ఒకటి విశాల దృక్పథంతో కూడిన జాతీయత, రెండవది సంకుచిత జాతీయత" (సిఏడి, 29 ఏప్రిల్, 1947). దేశ విభజన బీభత్సాన్ని చూసిన తదుపరి కూడా మన రాజ్యాంగ నిర్మాతలు మత ప్రాతిపదిక ప్రామాణికత వైపు మొగ్గలేదని గమనించాలి. రాజ్యాంగం ఆమోదించబడి, చట్టంగా మారిన తదుపరి కూడా



పటేల్ భారత పౌరసత్వం విషయంలో వివేకవంతమైన ఆధునిక నాగరీక" దృక్పథాన్ని ఆమోదించినందుకు రాజ్యాంగ నిర్మాతలను మెచ్చుకున్నారు; జాతి ప్రాతిపదిక పౌరసత్వం కాలదోషం పట్టినదని చెప్పారు. సర్దార్ పటేల్, రాజ్యాంగ నిర్ణాయక సభలో ఆయన సహచరులైన జవహర్‌లాల్ నెహ్రూ, బి.ఆర్.అంబేద్కర్, మౌలానా అజాద్ తదితరులు ఉపఖండం భిన్నత్వం, చారిత్రక అనుభవ అవసరాలు నెరవేర్చే విధంగా పౌరసత్వం కొరకు చట్టాన్ని రూపొందించారు. అయితే సర్దార్ పటేల్ పేరును నిత్యం జపించే గుజరాత్ ద్వయం, దురదృష్టవశాత్తు, ఒక్కొక్క ఇటుకను తొలగిస్తూ ఫెడరల్ రిపబ్లిక్ స్ఫూర్తికి గండి కొడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను ధ్వంసం చేస్తున్నారు.

దేశం పట్ల విధేయతకు మతం నిర్ణాయక శక్తి కాజాలదని చరిత్ర పదేపదే నిరూపించింది. "ఒకరి మతం, వర్ణం, లింగంతో నిమిత్తం లేకుండా చట్టం ముందు అందరూ సమానమన్న" సూత్రం ప్రాతిపదికపై సమాజం పనిచేయటానికి తప్పనిసరి అవసరమైన ముందు షరతు. పౌరసత్వం ఇవ్వటానికి మతాన్ని కొలబద్ద చేయటం, అందులో నుంచి ఒక మతాన్ని మినహాయించటం మన దేశ స్వాతంత్ర్య పోరాట వారసత్వాన్ని, అది పరిరక్షించిన విలువలను



అవమానించటం, మన రాజ్యాంగాన్ని దగా చేయటమే; ఇంకా ముఖ్యంగా ముస్లింలను సంస్థాగతంగా, ఇతరత్రా వేరుచేసి వారిని సందిగ్ధంలోకి, భయాందోళనలోకి నెట్టే దుష్ట ప్రయత్నం. పౌరసత్వ (సవరణ) చట్టం, 2019 (సిఏఏ) మత ప్రాతిపదిక కొలబద్దగా ఉన్నందున దాన్ని అనేక మంది వ్యతిరేకిస్తున్నారు. ఇది భారత రాజకీయ వ్యవస్థ లౌకిక స్వభావాన్ని ప్రాథమికంగా మార్చు చేస్తుంది. దీని వలన తీవ్ర పరిస్థితులు ఎదురవుతాయి. అయితే ఈ వ్యతిరేకత చెవిటి చెవులకు వినబడటం లేదు. ఈ చట్టం, దీనితో పాటు కేంద్ర ప్రభుత్వం ఇంతకు ముందు చేసిన అనేక నిర్ణయాలు భారతదేశాన్ని హిందూ రాష్ట్రం (దేశం)గా రూపొందించే ఆర్ఎస్ఎస్ ఎజెండాలోని అతిపెద్ద దుష్ట పన్నాగంలో భాగం. ఈ దేశంలోని స్వాతంత్ర్య సమరయోధులు, మౌలానా హస్రత్ మోహాని నుంచి సుభాష్ చంద్రబోస్ వరకు, భగత్‌సింగ్ నుంచి చంద్రశేఖర్ ఆజాద్ వరకు మన మహత్తర స్వాతంత్ర్య పోరాటానికి జీవితాలను అంకితం చేసిందీ, త్యాగాలు చేసిందీ లౌకిక ప్రజాతంత్ర భారత లక్ష్యం కొరకు తప్ప హిందూ రాష్ట్ర కొరకు కాదనే విషయాన్ని పదే పదే బిగ్గరగా చెప్పాలి.

పౌరసత్వ(సవరణ)చట్టం, 2019లోని నిర్దిష్ట అంశాల్లోకి వస్తే, శరణార్థులపట్ల వారి మత అనుబంధం ప్రాతిపదికపై వివక్ష చూపటం ద్వారా ఈ చట్టం, ఎవరు వేధింపులకు గురవుతున్నప్పటికీ వారి మతం గూర్చి అడగకుండా ఆశ్రయం ఇచ్చే గొప్ప మానవతా సాంప్రదాయం నుంచి భారతదేశాన్ని దూరం చేస్తున్నది. మూడు దేశాలను ఆఫ్ఘనిస్థాన్,

బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లను ఎంచుకోవటం నిరంకుశమైంది. భారత్ ఈ మూడు దేశాలతోనే గాక అనేక దేశాలతో సరిహద్దు కలిగి ఉంది. వేధింపులకు గురయిన మైనారిటీలపట్ల కేంద్రప్రభుత్వం నిజంగా ఆందోళన చెందుతున్నట్లయితే ఇదే సుహృద్భావాన్ని శ్రీలంకనుంచి వచ్చిన తమిళులకు, మయన్మార్ నుంచి వచ్చిన రొహింగ్యాలకు ఎందుకు అందించలేదు? అదే విధంగా ఆఫ్ఘనిస్థాన్‌లోని హజారాలు, పాకిస్థాన్‌లోని అహ్మదియాలు, షియాలు, బలూచ్‌లు ఇస్లాంలో వేరు తెగను అనుసరిస్తున్నందుకు వేధింపులకు గురవుతున్నారు. శ్రీలంకలో తమిళుల యొక్క మానవ హక్కుల ఉల్లంఘన, వారిపై జరిగిన యుద్ధ నేరాలు ఐక్యరాజ్యసమితికి, యావత్ ప్రపంచానికీ తెలుసు. మతం ప్రాతిపదికగా ఉన్న అనేక దేశాల్లో నాస్తికులపై ఎప్పుడూ దాడులు జరుగుతున్నాయి. చట్టం ఈ గ్రూపులకు ఎటువంటి రక్షణ ఇవ్వజూపలేదు. నిర్దిష్టంగా కొన్ని మతాలను మాత్రమే అందులో చేర్చారు. వేధింపులకు గురవుతున్న ఎవరికైనా ఆశ్రయమివ్వటం పవిత్రకార్యం, అయితే దానికి మతం రంగుపూయటం భారతదేశ మానవత్వ లక్షణాలకు ప్రపంచ వ్యాప్తంగా అపఖ్యాతి తెస్తుంది. ఈ చట్టం ఇప్పటికే, ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయంగా విమర్శలకు గురవుతున్నది.

ఒక మతాన్ని ఆచరిస్తున్నందుకు వేధింపులు ఒక్కటే వలసలకు కారణం కాదు. విభిన్న కారణాల రీత్యా ప్రజలు వలసపోతుంటారు. వాతావరణ మార్పులు, సామ్రాజ్యవాదులు సృష్టించిన స్థానిక యుద్ధాల ఫలితంగా కాందిశీకుల గూర్చి ప్రపంచవ్యాప్తంగా ఇవాళ ఆందోళన ఉంది. భూగోళ ఉష్ణోగ్రత, సముద్రమట్టం పెరుగుదల, భూమి ఎడారిగా మారటం వగైరా కారణాలతో తమ స్వస్థలాలు నివాసయోగ్యం కాకపోవటంతో ప్రజలు జీవనోపాధి వెతుక్కుంటూ వలసలు పోవటం పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ పేరాశ, అధికంగా ఉత్పత్తి చేసే లక్షణం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ప్రకృతి వనరులను హరించటంతో ప్రజలు వలసపోక తప్పడం లేదు. వారిలో అన్ని రకాల మతాలవారున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కూటమిలాగా ప్రకృతి, దారిద్ర్యం మతం ప్రాతిపదికపై వివక్షత చూపవు. ఈ కీలక సమస్య గూర్చి చట్టం మౌనం దాల్చింది. మతం ప్రాతిపదికపై ఎటువంటి వివక్షనూ మన రాజ్యాంగం నిర్దిష్టంగా నిషేధిస్తున్నందున ఈ చట్టం మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను (సమానత్వ హక్కు) పూర్తిగా ఉల్లంఘిస్తున్నది. మన రిపబ్లిక్ వ్యవస్థాపకులు దాన్ని నిర్మిస్తున్నప్పుడు మత మైనారిటీల సమస్య అత్యంత సున్నితమైన సమస్యల్లో ఒకటిగా పేర్కొన్నారు. భారతదేశంలోని మైనారిటీల గూర్చి నిర్ణయం తీసుకునేముందు, పాకిస్థాన్ తన మైనారిటీలను ఎలా పరిగణించాలని నిర్ణయిస్తుందో వేచిచూదామని రాజ్యాంగ నిర్మాణక సభలో అనేకమంది కోరుకున్నారు. అయితే మన వ్యవస్థాపకులు లౌకికతత్వం పట్ల తమ నిబద్ధత పట్ల దృఢంగా ఉన్నారు. మైనారిటీలకు సాపేక్ష హక్కుల సమస్య చర్చకు వచ్చినప్పుడు, దాన్ని గట్టిగా తిరస్కరిస్తూ డాక్టర్ అంబేద్కర్ ఇలా అన్నారు. అటువంటి అభిప్రాయాన్ని నేను ఖండిస్తున్నాను. మైనారిటీల హక్కులు పరిపూర్ణ హక్కులుగా ఉండాలి.

ఆయన ఇంకా ఇలా అన్నారు. మనకు ఆసక్తి ఉన్న [illegible] అధికార పరిధిలో ఉన్నటువంటి కొన్ని నిర్దిష్టమైన మైనా[illegible] భూభాగంలో ఉన్నటువంటి మైనారిటీలకు మనం [illegible] లభించనట్లయితే, ఆ విషయాన్ని దౌత్యమార్గంలో రాజ్య[illegible] తప్పులను దిద్దుబాటు చేయవచ్చు. అయితే ఇతరులు ఏమి [illegible] దానితో నిమిత్తం లేకుడా, మన సొంత తీర్పు ప్రకారం ఏది [illegible] దాన్ని మనం చేయాలి..." (సిఎడి, 1 మే 1947). భా[illegible]త్, [illegible] మధ్యనున్న ఈ తేడా మైనారిటీలకు రక్షణలు, భద్రతల [illegible] లౌకిక ప్రజాతంత్ర రాజ్యంగా భారత్‌కు ఎంతో మేలు చే[illegible] పౌరసత్వ (సవరణ) చట్టం, 2019తో పాటు, దేశవ్యా[illegible] పౌరుల రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి) చేబడతామన్న హోంమ[illegible] మైనారిటీలకిచ్చిన ఈ హామీని తీవ్రంగా ఉల్లంఘిస్తున్నది హిం[illegible] కొరకు ముందుకెళుతున్న ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి కూటమి మైనా[illegible] వేధిస్తున్నది, వారి హక్కులను క్రమంగా తొలగిస్తున్నది, [illegible] స్థాయి కలిగిన రెండవ తరగతి పౌరులుగా పరిగణి[illegible] అంబేద్కర్ పట్ల మాటమాత్రపు అభిమానం ఒలికిస్తున్నా[illegible] భావాలపట్ల, ఆయన ఆకాంక్షించిన సమానత్వ కల పట్ల [illegible] అది కప్పిపుచ్చజాలదు.

బిజెపి ప్రభుత్వం తనకున్న మెజారిటీని దుర్వినియో[illegible] వల్ల తలెత్తిన సంక్షోభం ముగిసేది కాదు. సిఎఎను ఎన్[illegible] చదవాలి. అది కూడా ముస్లింలను, ఇతర మత మైనా[illegible] తొలగించటం ద్వారా భారత పౌరసత్వానికి శు[illegible] కోరుకుంటున్నది. ఘర్‌వాపసీ యుద్ధ కేకలు ఇప్పటికీ [illegible]న్నాయి. కందమాల్, గోద్రా గాయాలు ఇంకా పచ్చిగా ఉ[illegible] ప్రభుత్వం దాని హింసాత్మక బ్రాహ్మణీక భావజాలంతో [illegible] మూల పునాదులపైనే దాడి చేస్తున్నది; ఇది రాజ్యాంగాన్ని [illegible] ధ్వంసం చేయటం తప్ప మరొకటి కాదు. మోడీ ప్రభుత్వ[illegible] యజమానులకు సేవచేస్తూ హిందూ రాష్ట్ర ఎజండాను [illegible] గట్టి ప్రయత్నం చేస్తూ మన స్వాతంత్ర్యోద్యమ దృఢ[illegible] నిర్మించిన ఈ దేశ ప్రజలందరి సామరస్యాన్ని హరిస్తున్న[illegible] చిక్కుల్లో పడింది. పెద్ద ఎత్తున నిరుద్యోగం, ద్రవ్యోల్[illegible] ప్రజల బతుకులను దుర్భరం చేస్తున్నవి. కశ్మీర్ నుంచి [illegible] పౌర అశాంతి, హింస వార్తలు సర్వసాధారణమైనాయి, [illegible] ప్రదర్శితమవుతోంది. మానవత, బహుళత్వం, సమానత[illegible] జరుగుతున్న ఈ దాడిని ప్రతిఘటించేందుకై ప్రజాస్వా[illegible] లౌకికత, సమానత్వం పట్ల శ్రద్ధ కలిగిన అన్ని సామాజిక [illegible] జాగు చేయకుండా ముందుకు రావలసిన సమయం ఆస[illegible] విభజిస్తున్న, వివక్ష చూపుతున్న ఎన్‌ఆర్‌సిలను మనం [illegible] వాటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి. నాజీ ప్రచార [illegible] రాజ్య ప్రేరేపిత ద్వేషాన్ని, న్యూరెంబెర్గ్ చట్టాలను [illegible] చేసిన అపరాధాన్ని ఒక దేశంగా మనం చేయకూడదు

సిద్ధాంతం, హింస, అధికారం సమ్మేళనమే ఆర్‌ఎస్‌ఎస్

రామ్ పునియాని (ఐఐటీ ముంబై విశ్రాంత ప్రొఫెసర్) ✍



దేశ రాజకీయాలతో పాటు సమాజాన్ని మూడు దశాబ్దాలుగా ప్రభావితం చేస్తున్న ప్రధాన సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్‌ఎస్‌ఎస్) హిందూ రాష్ట్ర (హిందూ దేశం) సాధననే అజెండాగా పెట్టుకుంది. హిందూత్వ సిద్ధాంతాలను ఆధారంగా చేసుకొని రాజకీయాలు చేస్తోంది. హిందూత్వ ఆధిపత్యానికి నిరంతరం కృషిచేస్తోంది. అయితే, ఈ ఉద్య మానికి మద్దతు పలికే క్షేత్రస్థాయి కార్యాచరణ, చారిత్రక మూలాలు, సిద్ధాంతాల గూడార్థం, హిందూ దేశ స్థాపనకు వ్యవస్థీకృత కసరత్తు వంటి వాటిపై అంతగా స్పష్టత లేదు. విదర్భలోని నాగపూర్ జిల్లాలో ఆర్‌ఎస్‌ఎస్‌కు పునాదులు పడ్డాయి. అప్పట్లో ఈ ప్రాంతాన్ని సీపీ & బేరర్ ప్రావిన్స్‌గా పిలిచేవారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపనలో ఐదుగురు చిత్తపవన్ బ్రాహ్మణుల పాత్ర కీలకం. ఈ వ్యవస్థ తొలి సర్‌సంచాలక్‌గా బాధ్యతలను డాక్టర్ కేశవ్ బలిరాం హేగ్డే చేపట్టారు. అప్పట్లో ఈ వ్యవస్థ కార్యకలా పాలన్నీ నాగపూర్‌కే పరిమితం కాగా కాలక్రమేణ ఉత్తరాదికి విస్తరించాయి.

ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం..

వలసవాద కాలంలో సంభవించిన సామాజిక మార్పుల కారణంగా పారిశ్రామికీకరణ, ఆధునిక విద్యా, జ్యుడిషియల్ వ్యవస్థతో పాటు కొత్త సామాజిక వర్గాలు తెరపైకొచ్చాయి. వారిలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, కార్మికులు, ఆధునిక విద్యావంతులు ఉన్నారు. ఈ క్రమంలోనే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, జ్యోతిరావ్ పూలేకు చెందిన సత్యశోధక్ సమాజ్, అంబేద్కర్‌కు సంబంధించి బహిష్కృత్ హితకారిణి సభ ప్రాచుర్యం పొందాయి. అదే సమయంలో నారాయణ్ మేఘాజీ లోఖడె, సింగరవేలు కార్మిక యూనియన్లను స్థాపించారు. ఇవన్నీ కొత్త సామాజిక వర్గాల్లో భాగం కాగా గత పాలక వర్గాల్లో భూస్వాములు, జమిందార్లు, ప్రభువులు, నవాబ్‌లు స్థాపించిన సంస్థలు / సంఘాలు కాలక్రమేణ కనుమరుగయి అవే ఓ వైపు ముస్లిం లీగ్‌గా మరో వైపు హిందూ మహాసభగా ఆవిర్భవించాయి. ఈ సంస్థల్లో మధ్యతరగతి, అగ్రవర్ణాల వారు, విద్యావంతులు భాగస్వాములయ్యారు.

1920వ దశకంలో ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడింది. ఈ దశకంలోనే అనేక సామాజిక మార్పులు సంభవించాయి. భూస్వామ్యం, కుల, లింగ సమీకరణలు మారిపోయాయి. నగరాల్లో కార్మిక వర్గం విస్తరించింది. దళితులు, మహిళలకు విద్య అందుబాటులోకి వచ్చింది. సమాజంలో మహిళల పాత్ర మారింది. సామాజిక వ్యవహారాల్లో వారికి సముచిత స్థానం దక్కింది.

ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడిన నేపథ్యాన్ని అర్థంచేసుకోవాల్సిన అవసరం ఉంది. మహాత్మా గాంధీ రాజకీయ అరంగేట్రంతో బ్రిటిష్ వ్యతిరేకోద్య మంలో సమీకరణలు ఒక్కసారిగా మారిపోయాయి. ఈ ఉద్యమం ఓ ప్రజా ఉద్యమంగా ఆవిర్భవించింది. కులం, మతం, వర్గం, జాతి అనే తేడా లేకుండా ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌లో బ్రాహ్మణులు, అగ్రవర్ణాల ఆధిపత్యం తగ్గుముఖం పట్టింది. అప్పట్లో జమిందార్లు, భూస్వాములకు బ్రాహ్మణుల మద్దతు ఉండేది. అయితే మారుతున్న సామాజిక సమీకరణల కారణంగా తమ ఆధిపత్యం తగ్గిపోతుండటంతో దానిని తిరిగి దక్కించుకోవాలన్న ఉద్దేశంతో మతాధారిత జాతీయ సంస్థగా ఆర్‌ఎస్‌ఎస్ స్థాపన జరిగింది.

ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పాటుకు ముందే హిందూ మతం ఆధారిత జాతీయవాదం, హిందూత్వ రాజకీయాల ఆలోచనలను సావర్కర్ వ్యక్తపరిచారు. (పునియాని, 2000, 51) సావర్కర్ తన హిందూత్వ వాదనను ఆర్య జాతి, సింధు నది నుంచి సముద్రాల వరకు విస్తరించివున్న భూభాగము, బ్రాహ్మణ సంస్కృతి ఆధారంగా సంపూర్ణ హిందూత్వాన్ని ఉద్బోధించారు. ఇక్కడ రెండు దేశాలు ఉన్నాయని, వాటిలో ఒకటి హిందూ దేశమని, మరొకటి ముస్లిం దేశమని ఆయన భావించేవారు.

ఇదే ఆలోచనను ఆర్‌ఎస్‌ఎస్ ముందుకు తీసుకెళ్లింది. సావర్కర్ వాదనకు పదును పెట్టింది. హిందూత్వ రాజకీయాలను ప్రోత్సహించింది. తద్వారా హిందూ దేశ సాధనకు అజెండాను సిద్ధం చేసుకుంది. ఆ దిశగా యువతను ప్రభావితం చేయసాగింది. 1920 దశకంలో బ్రాహ్మణేతరుల ఉద్యమం తారాస్థాయికి చేరుకోవడంతో జమిందారీ-బ్రాహ్మణ వ్యవస్థ పునాదులు కదిలిపోయాయి. అంతర్జాతీయ స్థాయిలో నాజీ జాతీయవాదం (జర్మనీ), ఫాసిజం (ఇటలీ) అభివృద్ధి చెందాయి. ఇవే ఆర్‌ఎస్‌ఎస్ 'జాతీయవాదం' ఆలోచనకు ప్రేరణ అయింది. ఇదే విషయాన్ని సంస్థ రెండవ సర్‌సంచాలక్ స్పష్టంచేశారు. " జర్మన్ జాత్యాహంకారం చర్చనీయాంశంగా మారింది. జర్మనీ తమ దేశ ప్రక్షాళన, తమ సంస్కృతి కొనసాగింపునకుగాను దేశంలో యూదులు (సెమిట్రిక్ రేసెస్) లేకుండా చేసి యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. జాత్యాహంకారానికి పెద్దపీట వేసింది. భిన్న జాతులు, సంస్కృతులు కలిసిమెలిసి ఉండలేవన్న పాఠాన్ని జర్మనీ మనకు నేర్పింది. దీనిని భారత్ అనుసరించి ప్రయోజనం పొందాలి" (గోవాల్కర్, 1938, 27).

హిందూ జాతీయవాదం మూలాలపై పరిశోధన చేసిన ఇటలీకి చెందిన మార్జియా కసోలరీ ఈ విధంగా పేర్కొన్నారు. " (ఎ) హిందూ జాతీయవాదాన్ని అనుసరించే సంస్థలు ఫాసిజం, నాజీయిజంపై అమితాసక్తిని కలిగివున్నాయి. (బి) హిందూ జాతీయవాదంపై ఫాసిస్టు సిద్ధాంతాల ప్రభావం కచ్చితంగా ఉంది. (సి) హిందూ జాతీయవాదులు, ఇటలీ ఫాసిస్టుల మధ్య ప్రత్యక్ష సంబంధాల ద్వారా ఇది కొంతమేరకు ప్రభావితం అవుతుంది. (కసోలరీ, 2000, 37).

ఈ క్రమంలో హిందూ దేశ స్థాపనకు ఆర్ఎస్ఎస్ పునరంకితమైంది. తమ లక్ష్య సాధన కోసం రోజువారీ రాజకీయాలకు దూరంగా ఉంటూ యువతకు హిందూత్వ సిద్ధాంతాలను నేర్పడం ప్రారంభించింది." కేవలం హిందువులే భారత దేశంగా ఉండాలని, వారే అసలు వాస్తవ్యులని, సమాజం, సంస్కృతికి ఏకైక సృష్టికర్తలవి

ఈ సంస్థ ప్రధానంగా ముస్లింలనే టార్గెట్ చేసింది. ముస్లిం రాజులను తప్పుగా చూపిస్తూ హిందూత్వను గొప్పగా చూపసాగింది. ముస్లింలను ద్వేషించాలంటూ ఉద్బోధించింది. ముస్లిం రాజులు నియంతలు అని, వారు తమ దేశాన్ని స్వాధీనం చేసుకొని మతమార్పిళ్లను ప్రోత్సహించారని, హిందూ రాజులు చాలా గొప్పవారంటూ కథలు వినిపించింది. బలవంతపు మతమార్పిళ్ల ద్వారా దేశంలో ఇస్లాం వ్యాప్తి చెందిందని యువకులకు నేర్పింది. వారి యువ మనస్సుల్లో విద్వేష బీజాన్ని నాటింది. పలువురు ముస్లిం, హిందూ రాజులను ఎంపిక చేసుకొని వారికి ఉదాహరణలను ఆర్ఎస్ఎస్ వర్గీయులు ఇచ్చారు. చరిత్రను వక్రీకరించారు. మహమ్మద్ గజినీని సోమనాథ్ విధ్వంసకుడిగా చిత్రీకరించారు. అయోధ్యలో రామ మందిరాన్ని నాశనం చేసినందు వల్లే మొఘల్ చక్రవర్తి బాబర్ ఏకాకిగా మిగిలారని ప్రచారం చేశారు. కత్తి పట్టి ఇస్లాం మతాన్ని వ్యాప్తి చేశారంటూ ఔరంగజేబ్‌ను నిందించారు.

బలంగా నమ్మే ఆర్ఎస్ఎస్ తన ఈ భావజాలాన్ని యువతకు నూరిపోయ సాగింది. " హిందూయిజం (హైందవవాదం) భిన్నమైనది. సహనంతో కూడుకున్నది. ఇతర మతవిశ్వాసాల కంటే గొప్పది. విదేశీయుల రాకతో వచ్చిన మార్పుల వల్ల భారతదేశమన్నది భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమన్న భ్రమ నెలకొంది. లౌకిక హిందూ దేశం మాత్రమే హిందూయేతరులకు రక్షణ ఇవ్వగలుగుతుంది" (బసు, 1993, 37).

ఆర్ఎస్ఎస్ శాఖ: బోధన

హిందూత్వ జాతీయవాద భావజాలాన్ని ప్రచారం చేయడం, ఆ మేరకు కేడర్‌ను తయారు చేసుకోవడంపైనే ఆర్ఎస్ఎస్ పూర్తిగా దృష్టిని కేంద్రీకరించింది. ఈ క్రమంలో ప్రత్యక్ష రాజకీయాలకు [illegible] ంది. శాఖల ద్వారా సంస్థ విస్తరణకు కార్యాచరణను సిద్ధ [illegible] యువతను ఆకర్షించేందుకు భారతీయ సంప్రదాయ క్రీడ [illegible] చేపట్టింది. ఈ నేపథ్యంలోనే శాఖాబౌద్ధిక్‌కు నాంది పలికిం [illegible] దేశ స్థాపనే లక్ష్యంగా తమ హిందూత్వ సిద్ధాంతాలను యు [illegible] నాటుకుపోయేలా మేధావులతో సభలు, సమావేశాలను [illegible] హిందువులది గొప్ప చరిత్ర అని దీనిని ముస్లింలు నా [illegible] యువకులకు బోధించింది. ప్రాచీన కాలం నుంచి అం [illegible] జరిగినప్పటి నుంచి ఈ దేశంలో ఉన్నది హిందువులేనని [illegible] "హిందువులు చాలా సహనంగా ఉంటారు. వారి సహనాని [illegible] తప్పుగా అర్థంచేసుకున్నారు. దేశం పై దండయాత్రలు జ [illegible] విదేశీయులు, ముస్లింలు, క్రైస్తవులైన బ్రిటిష్ వారు భారతదే [illegible] చుకున్నారు. ప్రస్తుత, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవాలంటే [illegible] సంఘటన్ ద్వారా బలాన్ని పుంజుకోవాలి" (బసు, పేజి [illegible]

ఈ సంస్థ ప్రధానంగా ముస్లింలనే టార్గెట్ చే [illegible] రాజులను తప్పుగా చూపిస్తూ హిందూత్వను గొప్పగా [illegible] ముస్లింలను ద్వేషించాలంటూ ఉద్బోధించింది. ము [illegible] నియంతలు అని, వారు తమ దేశాన్ని స్వాధీనం చేసుకొని [illegible] ప్రోత్సహించారని, హిందూ రాజులు చాలా గొప్పవా [illegible] వినిపించింది. బలవంతపు మతమార్పిళ్ల ద్వారా దేశంల [illegible] చెందిందని యువకులకు నేర్పింది. వారి యువ మన [illegible] బీజాన్ని నాటింది. పలువురు ముస్లిం, హిందూ రా [illegible] చేసుకొని వారికి ఉదాహరణలను ఆర్ఎస్ఎస్ వర్గీయ [illegible] చరిత్రను వక్రీకరించారు. మహమ్మద్ గజినీని సోమనాథ్ [illegible] చిత్రీకరించారు. అయోధ్యలో రామ మందిరాన్ని నాశ [illegible] వల్లే మొఘల్ చక్రవర్తి బాబర్ ఏకాకిగా మిగిలారని ప్ర [illegible] కత్తి పట్టి ఇస్లాం మతాన్ని వ్యాప్తి చేశారంటూ ఔరంగజేబ్‌ [illegible] హిందూ మతాన్ని ముస్లింలు ఏ విధంగా అవమానించార [illegible] విశ్వనాథ్ ఆలయ విధ్వంసం అద్దంపడుతుందని [illegible] ముస్లింలపై విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా అక్బర్, రాణా [illegible] అఫ్జల్ ఖాన్‌తో పాటు శివాజీ, ఔరంగజేబ్‌కు మధ్య జ [illegible] చరిత్రను వక్రీకరించారు. తమకు అనుకూలమైన [illegible] సన్నివేశాలను మార్చుకొని కథలు కథలుగా శాఖబౌద్ధిక్‌ల [illegible] చేశారు. ముస్లిం రాజులు, చక్రవర్తులను దుష్టులుగా [illegible] చేశారు. విద్యా వ్యవస్థ కాషాయీకరణకు పూనుకున్నారు [illegible] కూడుకున్న అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చారు. మరో [illegible] మను స్మృతిని అద్భుత శాస్త్రంగా ప్రచారం చేశారు. [illegible] మహాభారతం తరహాలో ఇది కూడా చారిత్రక గ్రంథమ [illegible] హిందూ రాజులను తక్కువ చేస్తూ ముస్లిం పాలకుల [illegible] చెప్పిన ముస్లిం చరిత్రకారులు లేకపోలేదు. ఈ క్రమంలో [illegible] హిందూ, ముస్లింల మధ్య విద్వేష బీజం పడింది.

మత ఘర్షణలు - [illegible]

సమాజంలో రగిలిన మతచిచ్చు కారణంగా హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. దేశం విడిపోక ముందు కూడా గోమాంసం, మసీదులో పందిమాంసం, ఆయా మతాలకు చెందిన మహిళలపై అత్యాచారం- లైంగిక వేధింపుల పుకార్లు, ఊరేగింపులు వంటివన్నీ మత హింసకు దారితీసేవి. అయితే ఈ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బ్రిటిష్ పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించేవారు.

విభజన తరువాత అల్లర్లు- కారకులు

తీస్తా సెతల్వాడ్ (హూ క్యాస్ట్ ది ఫస్ట్ స్టోన్, కమ్యూనలిజం కాంబాట్, మార్చి 1998) ఐదు దర్యాప్తు కమిషన్ల నుంచి సేకరించిన సమాచారాన్ని బట్టి మతఘర్షణలు- అల్లర్ల వెనుక నిజం తెలుస్తుంది.

అహ్మదాబాద్ 1969 : " అల్లర్లలో ఆర్ఎస్ఎస్, జనసంఘ్ (ప్రస్తుతం బీజేపీ) నాయకులు కొందరు చురుకుగా పాల్గొనడానికి సంబంధించి కమిషన్ సేకరించిన వివరాలు, వాస్తవాలను అణచివేసేందుకు ఉద్దేశపూర్వక ప్రయత్నం జరిగింది. (జస్టిస్ జగ్మోహన్ రెడ్డి కమిషన్ నుంచి).

"జంషెడ్పూర్ (మార్చి 23, 1979) ఎన్నికలకు ముందు మతతత్వ అజెండాపై ఇంటెలిజెన్స్ బ్రాంచ్ నివేదికలో నాడు మార్చి 31, ఏప్రిల్1 తేదీల్లో జరిగిన ఆర్ఎస్ఎస్ డివిజన్ స్థాయి సమావేశం గురించి ప్రత్యేక ప్రస్తావన ఉంది. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ సర్ సంచాలక్ పాల్గొనవలసి ఉంది. ఆర్ఎస్ఎస్‌తో వ్యవస్థాగత సంబంధాలు గల సంయుక్త బజరంగ్ బలి అఖారా సమితి వారు రోడ్లపైకొచ్చి ప్రదర్శన నిర్వహించారు. కరపత్రాలు పంచారు. మతఘర్షణలను మరింత రగిల్చారు. అగ్నికి ఆజ్యం పోసే పనిచేశారు. ఆయా మార్గాల్లో ఊరేగింపులు, ప్రదర్శనలకు అనుమతిని అధికార యంత్రాంగం నిరాకరించడంతో మరింత రెచ్చిపోయి ముస్లింలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ హింసకు పాల్పడ్డారు.

భివాండి, జల్గావ్ 1970 : " హిందుత్వ శక్తులు ముఖ్యంగా ఆర్ఎస్ఎస్, పీఎస్పీ వర్గీయులు ఈ అల్లర్ల వెనుక ఉన్నట్లు తెలిసింది. శివాజీకి గౌరవసూచకంగా ఈ ఊరేగింపులో పాల్గొనడం వారి ఉద్దేశం కాదు తమ హక్కు సాధనే లక్ష్యం. కుదిరితే జనాన్ని రెచ్చగొట్టి ముస్లింలను కించపర్చడమే వారి వాస్తవ ఉద్దేశం" అని తన ఉన్నతాధికారికిచ్చిన నివేదికలో థానే జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

"గ్రామస్తులంతా ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారిపై రెచ్చిపోయారు. చాలా దురుసుగా ప్రవర్తించారు. నకిలీ పోలీసుల సహకారంతో మోతీ మసీదు, హైదరీ మసీదులపై పంది మాంసాన్ని విసిరారు". (జస్టిస్ డీపీ మదన్ కమిషన్)

తెల్లిచేరి 1971: 'శతాబ్దాలుగా తెల్లిచేరిలో హిందువులు, ముస్లింలు సోదరులుగా కలిసిమెలిసి ఉంటున్నారు. అయితే ఈ ప్రాంతంలో ఆర్ఎస్ఎస్, జనసంఘ్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ముస్లిం వ్యతిరేక ప్రచారం కారణంగా మతచిచ్చు రగిలింది. తద్వారా ముస్లిం లీగ్ ఘాటుగా స్పందించింది. దాంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి." (జస్టిస్ జోసెఫ్ విత్యాతిల్ కమిషన్ నివేదిక).

జంషెడ్పూర్ 1979 : దర్యాప్తు కమిషన్ నివేదిక నుంచి.. "జంషెడ్పూర్ (మార్చి 23, 1979) ఎన్నికలకు ముందు మతతత్వ అజెండాపై ఇంటెలిజెన్స్ బ్రాంచ్ నివేదికలో నాడు మార్చి 31, ఏప్రిల్1 తేదీల్లో జరిగిన ఆర్ఎస్ఎస్ డివిజన్ స్థాయి సమావేశం గురించి ప్రత్యేక ప్రస్తావన ఉంది. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ సర్‌సంచాలక్ పాల్గొనవలసి ఉంది. ఆర్ఎస్ఎస్‌తో వ్యవస్థాగత సంబంధాలు గల సంయుక్త బజరంగ్ బలి అఖారా సమితి వారు రోడ్లపైకొచ్చి ప్రదర్శన నిర్వహించారు. కరపత్రాలు పంచారు. మతఘర్షణలను మరింత రగిల్చారు. అగ్నికి ఆజ్యం పోసే పనిచేశారు. ఆయా మార్గాల్లో ఊరేగింపులు, ప్రదర్శనలకు అనుమతిని అధికార యంత్రాంగం నిరాకరించడంతో మరింత రెచ్చిపోయి ముస్లింలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ హింసకు పాల్పడ్డారు.

కన్యాకుమారి అల్లర్లు (1982) : " మత హింసను రేకెత్తించడానికి ఆర్ఎస్ఎస్ పద్ధతి. దేశంలోని క్రైస్తవులు నమ్మకమైన పౌరులు కాదన్న దుష్ప్రచారంతో మతభావాలను రెచ్చగొట్టడం దాని పంథా. మైనారిటీల జనాభా పెరుగుతోందంటూ మెజారిటీ వర్గీయుల్లో భయాన్ని కల్పించడం. మెజారిటీ వర్గానికి చెందిన యువతకు కత్తులు, ఖడ్గాలు, బల్లెములతో శిక్షణ ఇవ్వడం. మతాల మధ్య మరింత దూరాన్ని పెంచేందుకు పుకార్లు సృష్టించడం. ప్రతి చిన్న అంశాన్ని మతంతో ముడిపెట్టడం, దానికి మతం రంగు పులుముతూ ప్రజలను రెచ్చగొట్టడం జరుగుతోంది". (జస్టిస్ వేణుగోపాల్ కమిషన్).

శ్రీకృష్ణ కమిషన్ నివేదిక : "బాబ్రీ మసీదు కూల్చివేత ఘన విజయంగా హిందుత్వ వర్గాలు విర్రవీగడం ముస్లింలకు పుండుపై కారం చల్లినట్లు అయ్యింది. వారి వేదనను మరింత పెంచింది. ఇందుకు ధారావి నియోజకవర్గంలో శివసేన నిర్వహించిన విజయర్యాలీనే ఉదాహరణ". ముస్లింలు రోడ్లపైకొచ్చి తమ ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. 1992 డిసెంబరు 6న రాత్రి 11.20 గంటల సమయంలో పైథోని నియోజకవర్గంలో మినారా మసీదు వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో చేరుకొని నిరసన తెలిపారు. ఆ సమయంలో ఇరు వర్గాల నాయకులు వ్యూహాత్మకంగా సందర్భోచితంగా వ్యవహరించి ఉంటే నిరసనలు శాంతియుతంగా జరిగివుండేవి" అయితే కమిషన్ ప్రకారం " పరిస్థితిని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. దాంతో ఉద్రిక్తత నెలకొంది. శాంతియుత ప్రదర్శన హింసాత్మకంగా మారింది. మున్సిపల్ వ్యాన్‌ను నిరసనకారులు

ధ్వంసం చేశారు. వారి వద్ద ఎలాంటి ఆయుధాలు లేవన్నది స్పష్టం. వారు కర్రలు, రాళ్లతో దాడి చేయలేదు. వారు కేవలం కోపంగా ఉన్నారు. అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తంచేయాలనుకున్నారు. కాగా ఆ పరిస్థితిని తప్పుగా చూపారు" (కమిషన్ నివేదిక వాల్యూమ్ 1 పేజి 4).

1992 డిసెంబరు 6వ తేదీ నుంచి 'మహా ఆర్తీ' సంప్రదాయం మొదలైంది. దీంతో మత ఘర్షణలు మరింత తీవ్రరూపం దాల్చాయి. విద్వేషపూరిత ప్రసంగాలు, ముస్లింల ఆస్తులను ధ్వంసం చేయడం, ఇళ్లు, దుకాణాల లూటీ, నిప్పు పెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. (వాల్యూమ్ 1 పేజి 13). 1993 జనవరి 1న సామ్నాలో 'హిందున్ని అక్రమాక్ వయాలా హావే' (హిందువులు మరింత రెచ్చిపోవాలి) అనే శీర్షికన ఓ వ్యాసం ప్రచురితమైంది. తద్వారా బహిరంగంగానే హిందువులను హింసకు ప్రేరేపిస్తున్నారు (వాల్యూమ్ 1, పేజి 13). 1993, జనవరి 4న హిందువుల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిగింది. షేరీ గజనన్న కీర్తికర్, శ్రీరమేష్ ఆధ్వర్యంలో శివసేన కార్యకర్తలు కలిసి జోగేశ్వరి పోలీసుస్టేషన్ వరకు మోర్చా నిర్వహించారు. హిందువులకు భద్రత కరవైందని ఫిర్యాదు చేశారు. ఈ మోర్చాలో పాల్గొన్న మరికొందరు దగ్గరలోని చాచానగర్ మసీదును ధ్వంసం చేశారు. ఇంకొందరు దగ్గరలో ఉన్న ముస్లింలపై దాడి చేసి వారిని గాయపర్చారు. మహిమ్ నియోజకవర్గంలోని మగ్దూమ్‌నగర్‌లోగల ముస్లింల గుడిసెలకు హిందువులు నిప్పుపెట్టారు. (వాల్యూమ్ 1 పేజి 13-14).

గోద్రా ఘటనకు దాదాపు రెండున్నరేళ్ల తర్వాత దీని వెనుక వాస్తవాలను జస్టిస్ యూసీ బెనర్జీ కమిషన్ బయటకు తెచ్చింది. ఇది ప్రమాదం మాత్రమేనని, మోడీ, ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు చెప్పినట్లు ప్రణాళికాబద్ధంగా జరిగినది కాదని పేర్కొంది. రైలు కేవలం ఐదు నిమిషాలు ఆగింది. 140 లీటర్ల పెట్రోల్ బయటి నుంచి పోసి నిప్పుపెట్టడం అసాధ్యం. ఫోరెన్సిక్ నివేదిక కూడా బయట నుంచి పెట్రోల్ పోయలేదని నిర్ధారించింది. హైడ్రోకార్బన్‌ల జాడలు లేదని పేర్కొంది. అదే జరిగివుంటే పెద్దఎత్తున మంటలు చెలరేగి అనేక మంది ప్రయాణికులు మరణించేవారని పేర్కొంది. క్షతగాత్రుల శరీరం పైభాగంలోనే ఎక్కువగా గాయాలయ్యాయని, అదే పెట్రోల్ పోసి వుంటే కిందిభాగంలో తీవ్ర గాయాలు ఎక్కువగా ఉండేవని వెల్లడించింది.

గుజరాత్: సిటిజెన్స్ ట్రిబ్యునల్ నివేదిక

స్వాతంత్ర్యానంతరం దేశంలో జరిగిన గోద్రా, గుజరాత్, అక్షరధామ్ అల్లర్లు ప్రజాస్వామ్యంపై చెరగని మచ్చలు. అయితే వీటి వెనుక ఉన్నది ఎవరనే దాని మీద సుమారు పది నెలల పాటు తర్జనభర్జన సాగింది. భిన్న వాదనలు వినిపించాయి. **ఈ క్రమంలోనే జస్టిస్ వీఆర్ కృష్ణ అయ్యర్, జస్టిస్ పీబీ సావంత్, జస్టిస్ హోస్బెట్ సురేష్,** అడ్వకేట్ కేజీ కన్నాభిరాన్, సోషియాలజిస్టులు **ప్రొఫెసర్ ఘన్‌శ్యామ్ షా**, ప్రొఫెసర్ తనికా సర్కార్, సామాజిక కార్యకర్తలు **అరుణ్ రాయ్** సభ్యులుగా సిటిజెన్స్ ట్రిబ్యునల్ ఏర్పాటైంది. నిజాన్ని **బట్టబయలు చేయడం** ఈ ట్రిబ్యునల్‌కు కష్టసాధ్యంగా మారింది. మొత్తం **2094 మంది వాంగ్మూలాలను** (మౌఖిక, రాతపూర్వక)ను ట్రిబ్యునల్ **పరిశీలించింది. బాధితులు** - సంక్షోభం నుంచి బయటపడ్డవారు, మానవ హక్కుల **సంఘాలు, సహాయ**, పునరావాస సిబ్బంది తరపు వాదనలను విన్నది, **సాక్ష్యాధారాలను** నిశితంగా పరిశీలించింది. రెండు వాల్యూములుగా ఉన్న సంబంధిత సమాచారాన్ని సమీక్షించింది. ఇలాంటి ఘటనలు 'క్రైమ్స్ ఎగైనెస్ట్ హ్యుమానిటీ' కోవలోనికి వస్తాయి. వీటి పరిష్కారం ఏ మాత్రం సులువు కాదు. ఇక స్వార్థ రాజకీయాలు, నిజాన్ని వక్రీకరించడం వంటి ప్రయత్నాలు చాలా జరిగాయి. ఓ స్థాయిలో ట్రిబ్యునల్ గమనించిన విషయాలు అనేక ప్రముఖ మానవహక్కుల కార్యకర్తలు, నిపుణుల అనుమానాలకు దగ్గరగా తోచాయి. పారదర్శకంగా విచారణ జరిగిన తర్వాత ఈ నివేదిక రూపొందింది. ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదని చెప్పవచ్చు. ముఖ్యం ఘటనలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యాన్ని ట్రిబ్యునల్ ప్రముఖంగా పేర్కొంది. పారదర్శక విచారణలో భాగంగా రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాలతో పాటు అనేక మంది మంత్రుల వాంగ్మూలాలను తీసుకోవాలని ట్రిబ్యునల్ భావించింది. ఈ క్రమంలో కొందరు ట్రిబ్యునల్ ఎదుట తమ మనస్సులోని భావాలను వ్యక్తంచేయలేదు. ఈ నివేదిక దోషులు, శిక్షలు, సహాయ, పునరావసానికి సంబంధించి పలు సూచనలు చేసింది. అయితే సాక్షుల జాబితాలో గుజరాత్‌కు చెందిన హేమాహేమీలు ఉండడం గమనార్హం.

'గోద్రా'పై బెనర్జీ కమిషన్

గోద్రా ఘటనకు దాదాపు రెండున్నరేళ్ల తర్వాత దీని వెనుక వాస్తవాలను జస్టిస్ యూసీ బెనర్జీ కమిషన్ బయటకు తెచ్చింది. ఇది ప్రమాదం మాత్రమేనని, మోడీ, ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు చెప్పినట్లు ప్రణాళికాబద్ధంగా జరిగినది కాదని పేర్కొంది. రైలు కేవలం ఐదు నిమిషాలు ఆగింది. 140 లీటర్ల పెట్రోల్ బయటి నుంచి పోసి నిప్పుపెట్టడం అసాధ్యం. ఫోరెన్సిక్ నివేదిక కూడా బయట నుంచి పెట్రోల్ పోయలేదని నిర్ధారించింది. హైడ్రోకార్బన్‌ల జాడలు లేదని పేర్కొంది. అదే జరిగివుంటే పెద్దఎత్తున మంటలు చెలరేగి అనేక మంది ప్రయాణికులు మరణించేవారని పేర్కొంది. క్షతగాత్రుల శరీరం పైభాగంలోనే ఎక్కువగా గాయాలయ్యాయని, అదే పెట్రోల్ పోసి వుంటే కిందిభాగంలో తీవ్ర గాయాలు ఎక్కువగా ఉండేవని వెల్లడించింది. కోచ్‌లోని ఐదుగురు కరసేవలు కొందరు విక్రేతలతో గొడవ పెట్టుకోవడమే కాకుండా ఓ అమ్మాయిని లైంగికంగా వేదించేందుకు ప్రయత్నించడంతో బయట నుంచి రాళ్లు రువ్వే అవకాశం ఏర్పడింది.


- రచయిత ఐఐటీ ముంబై విశ్రాంత ప్రొఫెసర్.

శ్రేష్ఠ ప్రపంచం సాధ్యమే! దానికై పోరాడుదాం!

మిఖైల్ ఎం డియాజ్ కానెల్ బెర్ముడెజ్ ✍ క్యూబా అధ్యక్షుడు

2019 నవంబరులో ప్రజాస్వామ్యం కొరకు, నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాద వ్యతిరేక మహాసభ క్యూబా రాజధాని హవానాలో జరిగింది. ఆ సభకు లాటిన్ అమెరికా, కరేబియన్, ఆసియా, ఆఫ్రికాకు చెందిన కమ్యూనిస్టులు, విప్లవకారులు హాజరయ్యారు. సభ ముగింపు సమావేశంలో క్యూబా రిపబ్లిక్ అధ్యక్షుడు డియాజ్ కానెల్ ప్రసంగ పాఠాన్ని సంక్షిప్తంగా పాఠకులకు అందిస్తున్నాం. సం.॥)

అందరకు ధన్యవాదాలు..



కవికంటే ఎవరూ మంచి ఉపన్యాసం ఇవ్వలేరని మనమందరం అంగీకరిస్తామనుకుంటా (నవ్వులు). మంచిది మనం ఈ మహాసభను ముగించుకుందాము.

ప్రియమైన కామ్రేడ్ సైనిక జనరల్ రాల్ కాస్ట్రోరుజ్, క్యూబా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి కామ్రేడ్, సోదరుడు నికోలస్ మదురో మోరాస్, అధ్యక్షుడు బోలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియన్ విప్లవ నాయకులకు అభినందనలు. అడ్డంకులు తొలగించుకొని హవానా చేరిన ప్రతినిధులకు, శాంతి కొరకు, సంఘీభావ ఉద్యమాలు నిర్వహిస్తూన్న ప్రజలకు ప్రత్యేక అభినందనలు. అజర్ బైజాన్‌లో జరిగిన 18వ అలీన ఉద్యమ సభతో పాటు యూరోపియన్ దేశాల గుండా అతి ప్రయాస కోర్చి ఎంతో ఉత్సాహంతో ఇప్పుడే మనం తిరిగి వచ్చాము..

ప్రచ్ఛన్న యుద్ధం చివరలో అలీన ఉద్యమం బలహీనపడింది. అయినా అలీన ఉద్యమ ప్రారంభ సమావేశం సందర్భంగా విడుదలైన ప్రకటన బాండుంగ్ ప్రకటన స్ఫూర్తిని తిరిగి స్వీకరించబడింది. బహుళత్వం సంక్షోభం ఫలితంగా ఐక్యరాజ్య సమితి వ్యవస్థ భయాందోళనలకు గురి చేస్తున్న సంక్షోభాన్ని క్యూబా ఖండిస్తున్నది. ఈ పరిస్థితికి బాధ్యత వహించిన వారిని మనం నిరసిస్తున్నాం. ఈ సందర్భంగా చేసిన ప్రకటనలో "నిర్లక్ష్యంగా గతం కంటే ఎక్కువ అసత్యాలు చెప్పబడుతున్నాయి. విలాసవంతమైన మానసిక భ్రమతో కూడిన మైనారిటీ వర్గాల ప్రయోజనాల కొరకు మెజారిటీ వర్గాలు అత్యధిక మూల్యం చెల్లిస్తున్నారు. సార్వభౌమాధికార ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వివిధ స్థాయిల్లో బెదిరింపులు, దురాక్రమణలతో 21వ శతాబ్దంలోకి వచ్చాము. సైనిక కేంద్రాలకు, సహజ వనరుల దోపిడీకి, ఆదేశాలకు తలొగ్గని దేశాలకు సామ్రాజ్యవాదులు సహాయ నిరాకరణ చేస్తున్నారు" అని చెప్పారు.

అటువంటి నేరస్థులను మనం గుర్తించడం మాత్రమే సరికాదు. అమెరికా ఆధిపత్యంపునరుద్ధరణపై అనేక మంది నాయకులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. తన విధానాలతో ఏకీభవించని ప్రభుత్వాలను బెదిరిస్తున్నారని, వాటికి వ్యతిరేకంగా అనాగరిక దాడులకు పాల్పడుతున్నారని, శత్రువులుగా పరిగణిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సోషలిస్టు వయవస్థ అంగీకరింపరానిదని దానిపై దాడి చేస్తున్నారు.

ప్రపంచ స్థాయిలో శాంతి, స్వయం నిర్ణయాధికారం, జాతీయ సార్వభౌమాధికారానికి, పర్యావరణానికి, మానవ హక్కులు, సామాజిక న్యాయానికి, ఆర్థిక సమానత్వానికి ఎదురు దెబ్బలు తగిలాయి. మన్రోయి సిద్ధాంతం, మెకార్థిజాన్ని పునరుద్ధరించడంతో లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు బాధపడుతున్నాయి. ప్రస్తుత అమెరికా పాలకుల దురాక్రమణ చర్యలకు అంతు లేకుండా ఉన్నది. క్యూబా విప్లవం, బొలివేరియన్ విప్లవం, శాండినిస్టా విప్లవం, సావోపోలోఫోరం, బ్రెజిల్ రాజకీయ నాయకత్వం, అర్జెంటీనా వామపక్షం, సామాజిక, పౌర, ప్రగతిశీల ఉద్యమాలపై అమెరికా అధ్యక్షుడు, అతని యుద్ధోన్మాదులు దాడి చేస్తున్నారు. నయా ఉదారవాద విధానాలను కాపాడుకొనుట, రాజకీయ ఆధిపత్యానికి రాజకీయ ఒత్తిళ్ళను సాధనంగా అమెరికా తన చర్యలను పునరుద్ధరించింది. పరస్పర సహకారం (టిఐఎఆర్), ఓఏఎస్ అనే అమెరికా అంతర్గత వ్యవస్థలను క్రియాత్మకం జేశారు.

ఓఏఎస్ గురించి నేను నవ్వకుండా ఎలా ఉండగలను, అది అంత అసహ్యకరమైనదైతే మీరు మాత్రం నవ్వకుండా ఉండగలరా? అమెరికా డిమాండ్‌లను ఆమోదించనందుకు నిరసనగా కొంత మంది క్యూబాను బహిష్కరించి వెళ్ళారు. ఆనాడు మా తల్లి దండ్రులు పాటలు పాడుకున్నారు. వెనుజులాను, బొలీవియాను పాదాక్రాంతం చేసుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు తలవొంచని ఆదేశాల గురించి ప్రజలు నేడు పాటలు పాడుకుంటున్నారు.

లాటిన్ అమెరికా ఎన్నికల ఫలితాల గురించి సామ్రాజ్యవాదులు పారిపోయారు. శతాబ్దాలుగా పేదరికానికి, వెనుకబాటుకు గురైన దేశాలు గత దశాబ్ధ కాలంలో గొప్ప అభివృద్ధిని సాధించాయి.

ఓఏఎస్ అనేది అసహ్యకరమైనది, నీచమైనది. నయా ఉదారవాదానికి

వ్యతిరేకంగా, పెల్లెట్ గన్స్, తుపాకులను ఎదుర్కొన్న ప్రజల అంత రంగంలో ఉన్న ఆవేశాన్ని, ఆవేదనను వాళ్ళు పట్టించుకోరు.

కామ్రేడ్స్..

ఈ యుద్ధంలో మీడియా ప్రాధాన్యతను గుర్తించాలి. సామ్రాజ్యవాద విధానాలను, ట్యాంక్‌ల సంస్కృతికి, దాడులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి, పెట్టుబడిదారీ విధాన అన్యాయాలకు న్యాయబద్ధతను కల్పిస్తున్నది. వామపక్ష ప్రత్యామ్నాయాలను నిర్లక్ష్యం చేస్తున్నది. మన దేశాల సాంస్కృతిక గుర్తింపును నాశనం చేస్తున్నది. అస్థిర విధానాల పథకాలకు ప్రథమ స్థానం కల్పిస్తున్నది.

ఇటీవల అజర్ బై జాన్‌లో చట్టబద్ధ వెనిజులా ప్రభుత్వంపై అమెరికా సృష్టించిన కట్టు కథలన్నీ అసత్యాలని తేలిపోయింది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో గత అధ్యక్షుడు మాదిరే బొలివేరియన్ విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్నాడు. అజర్ బై జాన్ అలీనోద్యమ సభకు హాజరైన 120 మంది ప్రతినిధులు వెనిజులా సాధించిన విజయాలను కొనియాడారు.

అలనాడు సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన అసంబద్ధ సిద్ధాంతాలతో బొలివేరియన్ విప్లవానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారాన్ని మనం ఆక్షేపించాలి. ఈ సాకు చూపి వాళ్ళు అనుసరిస్తున్న దిగ్బంధన విధానాలను సమర్థించుకుంటున్నారు. వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న వివిధ దేశాలకు క్యూబా అందిస్తున్న సహకారం, సంఘీభావ సంబంధాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేస్తున్నారు. క్యూబాకు చెందిన 4 లక్షల మంది డాక్టర్లు 164 దేశాలలో వైద్య సేవలందిస్తున్నారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న 65 దేశాల ప్రజలకు 29 వేల మంది వైద్య సేవకులు సేవలందిస్తున్నారు. ఇది సామ్రాజ్యవాదులకు వ్యతిరేకం. ఎందుకంటే ఆఫ్రికాలో వలసవాదం, జాతి వివక్షత ఓడింపబడ్డాయి. అంగోలా నమీబియా పోరాట యోధులతో కలిసి క్యూబా ముద్దు బిడ్డలు తమ జీవితాలను త్యాగం చేశారు. ఎక్కడైతే సామ్రాజ్యవాదముంటుందో అక్కడ పోరాడాలని చేగువేరా మాటలను నెరవేర్చాము.

అంతర్జాతీయ సమాజం వెనిజులాను ఎక్కడ తిరస్కరించినట్లు? ఐక్యరాజ్య సమితిలో ఉన్న మెజారిటీ దేశాల నుండి విమర్శలు కాని, ఖండనలు కాని ఎందుకు రాలేదు? అమెరికా చేస్తున్న యుద్ధంలో భాగంగా మదురోకు అంతర్జాతీయ మద్దతు లేదంటూ మీడియా దుష్ప్రచారానికి పూనుకున్నది. అంతర్గతంగా అమెరికాలో మార్పును కోరుకునే రాజకీయ నాయకుల గురించి వాళ్ళు (మీడియా) ఆలోచించడం లేదు. అధ్యక్షునికి చేరువగా లేని వాళ్ళ గురించి జరిగే చర్చలు తీవ్రంగానూ, విస్తృతం గానూ ఉంటున్నాయి.

సోషలిజాన్ని గురించి ఏ మాత్రం పరిజ్ఞానం లేకుండా అతను [illegible] డుతున్నాడు. చారిత్రక పరిణామం తన చేతుల్లో ఉన్నట్లయితే [illegible] అధిగమించే ఏ రాజకీయ క్రమానికైనా చరమ గీతం పాడేవాడు. [illegible] విధంగా ప్రయత్నం చేసిన వారిలో అతను మొదటి చక్రవర్తి కాదు [illegible] చివరి వాడు కాబోడు. చరిత్రను ప్రజలు మాత్రమే మారుస్తారు.

అసత్యమనేది రాజకీయ ఓటమికి ప్రథమ శత్రువని ఫిడెల్ క్యాస్ట్రో అనేక సార్లు చెప్పాడు. నిజం చెప్పడం ప్రతి విప్లవకారుడి కర్తవ్యం [illegible] అన్నాడు. రాజకీయ విప్లవకారుల మౌలిక లక్ష్యాలలో ఇది ఒకటి. ప్రథమ శత్రువు అయిన అసత్యాన్ని అది సామ్రాజ్యవాదుల అబద్ధా[illegible] అడ్డుకోవాలి, నిరోధించాలి. సంవత్సరాలుగా క్యూబాపై అసత్య ప్రచారం [illegible] చేస్తున్నారు. ప్రధాన స్రవంతి నుండి విడగొట్టారు. అబద్ధాలతో అనేక దేశాలను ఆక్రమిస్తున్నారు. ఈ ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి పథం నుండి వెనక్కు మళ్ళిస్తున్నారు.

ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం అంటూ మోసపూరిత వాగ్దానాలు [illegible] ఇరాక్, లిబియాలపై దాడి చేసి ఆదేశాలను అస్థిరతకు [illegible] టెర్రరిస్టు కార్యకలాపాలకు, ఆయుధ పాటవ పరీక్షలకు ప్రయోగశాలలుగా మార్చారు. సామాజిక వినాశనానికి, ఆర్థిక వైఫల్యాలకు కారణమైన [illegible] ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా వస్తున్న ప్రజా ఉద్యమాలను చూడటానికి, వినడానికి, గుర్తించడానికి నిరాకరించిన సామ్రాజ్యవాదులు క్యూబా, వెనిజులా, సావోపోలో (బ్రెజిల్), ప్రజా ఉద్యమాల [illegible] చేస్తూ పెద్ద ఎత్తున అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

వెనిజులా బొలివేరియన్ ప్రభుత్వాన్ని కూలదోయుట ద్వారా క్యూబాను దెబ్బకొట్టుటకు బరి తెగించి చేసిన ఈ చిట్కా బెడిసి కొట్టింది. [illegible] ప్రారంభించినా చావేజ్, ఫైడల్ వాటిని త్రిప్పికొట్టి 'అలా [illegible]' చేశారు. ఇటీవల కాలంలో క్యూబా వెనిజులా సంబంధాలకు వ్యతిరేకంగా అమెరికా తీవ్ర ప్రచారం ప్రారంభించింది.

అలనాడు సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన అసంబద్ధ సిద్ధాంతాలతో బొలివేరియన్ విప్లవానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారాన్ని మనం ఆక్షేపించాలి. ఈ సాకు చూపి వాళ్ళు అనుసరిస్తున్న దిగ్బంధన విధానాలను సమర్థించుకుంటున్నారు. వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న వివిధ దేశాలకు క్యూబా అందిస్తున్న సహకారం, సంఘీభావ సంబంధాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేస్తున్నారు. క్యూబాకు చెందిన 4 లక్షల మంది డాక్టర్లు 164 దేశాలలో వైద్య సేవలందిస్తున్నారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న 65 దేశాల ప్రజలకు 29 వేల మంది వైద్య సేవకులు సేవలందిస్తున్నారు. ఇది సామ్రాజ్యవాదులకు వ్యతిరేకం. ఎందుకంటే ఆఫ్రికాలో వలసవాదం, జాతి వివక్షత ఓడింపబడ్డాయి. అంగోలా నమీబియా పోరాట యోధులతో కలిసి క్యూబా ముద్దు బిడ్డలు తమ జీవితాలను త్యాగం చేశారు. ఎక్కడైతే సామ్రాజ్యవాదముంటుందో అక్కడ పోరాడాలని చేగువేరా మాటలను నెరవేర్చాము.

విద్య, ఆరోగ్యం, శాస్త్ర విజ్ఞానం, రక్షణ కలుగజేయుట క్యూబా సంఘీభావ సూత్రాలు. మేము ఎక్కడ చేయగలమో అక్కడ మానవతా కార్యకలాపాలలో సహకరిస్తాము. సంఘీభావం ద్వారా మానవాళికి మా రుణాన్ని తీర్చుకుంటాము.

గత 30 సంవత్సరాలుగా ఐక్యరాజ్య సమితి ఖండించినప్పటికీ అమెరికా మాపై ఆర్థిక దిగ్బంధనం చేస్తూ మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నది. అంతర్జాతీయ చట్టాలను లక్ష్యపెట్ట లేదనడానికి ఇది సాక్ష్యం.

అమెరికాకు వ్యతిరేకంగా 151 సంవత్సరాలుగా పోరాడుతున్న క్యూబా ప్రజలను ఈ కుట్రలు ఓడించలేకపోయాయి. ఫలితంగా ఆంక్షలు విధించడం, ఆయిల్ ఓడలను దిగ్బంధం చేయుట తదితర ఇతర చట్ట విరుద్ధ మార్గాల ద్వారా వేధిస్తున్నది. క్యూబాలో ప్రతిపక్ష పార్టీ లేదు కాబట్టి ఆర్థిక వ్యవస్థ బలహీనపడటానికి ప్రజలు ఆకలితో మాడటానికి ఆంక్షలు విధించడం తదితర చర్యలను ప్రేరేపించాలని అమెరికాకు అధికార బాధ్యుడు మల్హోరి మెమరాండం ప్రకటించబడింది. క్యూబాతో పాటు ఇతర లాటిన్ అమెరికన్ దేశాలపై ఆధిపత్యం చెలాయించడాన్ని, సహజ వనరులను దోచుకోవడాన్ని సామ్రాజ్యవాదుల పథకాలకు సంబంధించిన అనేక డాక్యుమెంట్లు ఇది వరకే ఉన్నాయి.

అమెరికన్ సామ్రాజ్యవాద విధానాలను 'మార్టి' స్పష్టంగా చూశాడు. 1885 మే 18న వ్రాసిన అసంపూర్తి రచనలో తన పోరాట లక్ష్యం ఈ దీవుల భవిష్యత్తును మార్చుడమేనని ప్రకటించాడు. తనకు ప్రమాదమున్నదని తెలిసినా పోరాడే ధైర్యమున్నదని చెప్పాడు.

క్యూబా విప్లవాన్ని తుద ముట్టించడానికి అమెరికా ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా మమ్ములను వెలివేసినా మా విప్లవ పతాకాన్ని లాటిన్ అమెరికా, కరేబియన్ దీవులపై ఎగురవేస్తూనే ఉన్నాం. క్యూబన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్‌ను ఏర్పాటు చేయడమే నిదర్శనం. ఇది ఫైడల్ ఆలోచన. అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగి ఉండే దేశాలతో స్నేహం చేయడం మా కిష్టం లేదు. మాతో స్నేహంగా ఉండాలనే వారితో స్నేహంగా ఉండటమే మాకిష్టం. ఈరోజు మాకు 160 దేశాలతో దౌత్య సంబంధాలున్నాయి.

లాటిన్ అమెరికా ప్రాంత దేశాలను తిరిగి వలసలుగా చేయడానికి ఉద్దేశించిన ఎఫ్‌టీఏఏ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించగలిగాము. మనలో ఉన్న ద్వితీయ స్థాయి అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి ప్రజలను అప్రమత్తం చేసినందున జరిగిందేమిటి? వారి ప్రయత్నాలను ఓడించగలిగాము.

చారిత్రకంగా క్యూబా విప్లవ రక్షణకు ఎఫ్‌టీఏఏను ఓడించడం మనం చీలిపోతే విజయం సాధించలేమన్న పాఠాన్ని నేర్పింది. అన్నిరకాల అవరోధాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించాలి. అభివృద్ధి కార్యకలాపాలను విడిచిపెట్టకుండానే కలిసికట్టుగా పోరాడాలి. చరిత్ర ముగిసిందని సామ్రాజ్యవాదం అపహాస్యమైన సిద్ధాంతం మనపై రుద్దినా మనం సోషలిజాన్ని ఎంపిక చేసుకున్నాం. ఎందుకంటే సామాజిక న్యాయం, ప్రజలందరికి సమాన హక్కులు దానిలోనే సాధ్యం కాబట్టి.

శతాబ్దాలుగా సైద్ధాంతిక ఐక్యతకు, దానిని ధృడతరం చేయడానికి జరిగిన పోరాటాల ఫలితమే సోషలిస్ట్, సంఘీభావ ఉద్యమానికి, సామ్రాజ్యవాద వ్యతిరేక విముక్తికి ఐక్యత సాధ్యమయింది. అందువలనే దానిని భగ్నం చేయడానికి వాళ్ళు ప్రయత్నిస్తున్నారు. రాజకీయ కుట్రలకు, సాంస్కృతిక వలసాధిపత్య పునరుద్ధరణకు లక్షల డాలర్లను కేటాయిస్తున్నారు.

అందమైన సిల్క్, బంగారు తొడుగులు తొడిగి మనలను అమ్మాలని చూస్తున్నారు. మన సరిహద్దులకు కొన్ని అడుగులకు అవతల ప్రపంచం బద్దలవుతున్నది. నయా ఉదారవాద శకంలో మన ప్రాంత దేశాలలోని సహజ వనరులను బహుళ జాతి గుత్త సంస్థలకు అనైతికంగా అప్పగించారు. ప్రస్తుతం ఆ ఫలితాలను మనం ఎదుర్కొంటున్నాం.

త్వరగా అభివృద్ధి చెందడానికి అదే సరైన మార్గంగా ప్రజలను ఒప్పించే విధంగా సూత్రాలను రూపొందిస్తారు. ఆ ఫలితాలను అందరూ అనుభవించగలరని శక్తివంతమైన మార్కెట్ మాయాజాలాన్ని సృష్టిస్తున్నారు. చివరకు సంపదంతా కొద్దిమంది సంపన్నుల చేతిలోకి చేరుతోంది. ఏ విధంగా అసమానతలు పెరిగిపోతున్నాయో అంతర్జాతీయంగా వస్తున్న గణాంకాలే సాక్ష్యం. ఒక్కశాతం మంది దగ్గర 99 శాతం మంది దగ్గర ఉన్నంత సంపద చేరడమే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం.

వ్యాపార ప్రకటనలు, వినోద-పరిశ్రమ డబ్బు లేదా మత్తు మందు వ్యాపారంతో ఊహల ప్రపంచాన్ని సృష్టిస్తుంది. ఏదో ఒక రోజు అది పీడకలగా బహిర్గతమవుతుంది. ప్రజాగ్రహం ముందు పటా పంచాలవుతుంది. దాంతో రాజకీయ శూన్యత ఏర్పడుతుంది. పరిమిత అధికారం కొరకు రాజకీయ పార్టీలు వ్యాపార తరహా ఎత్తుగడలతో పోటీ పడతారు. స్వాతంత్ర్య నమూనాను రుద్దడంతో ప్రజాస్వామ్యం బయటపడుతుంది. ఆర్థిక, సామాజిక పరివర్తన కార్యక్రమం లేకుండా మెజారిటీ ప్రభుత్వాన్ని చేపడతారు.

యధాతథ స్థితిని మార్చడానికి ఉద్యమాలు ప్రారంభమైనపుడు దుష్ప్రచారం. తేలికపాటి కుట్రలు, రాజకీయ లక్ష్యంతో కోర్టు వేధింపులు ప్రారంభమవుతాయి.

గత దశాబ్ద కాలంలో సామాజిక, అభివృద్ధికర విధానాల ద్వారా నయా ఉదారవాద ప్రభావం నుండి బయటపడటానికి ప్రయత్నించిన లాటిన్ అమెరికా నాయకులందరూ వివాద రహితుడైన బ్రెజిల్ నాయకుడు లూయిజ్ ఇనాసియోడసిల్వా మాదిరి విచారణలను, శిక్షలను ఎదుర్కొన్న వారే. ఈ వేదిక నుండి మనమందరం లూలాను విడిచిపెట్టాలని (ప్రస్తుతం విడుదలై ఉన్నాడు) డిమాండ్ చేద్దాం.

మనం సమాచార యుగంలో ఉన్నాం. వలసవాదులకు వ్యతిరేకంగా విముక్తి ఉద్యమ వేదికను నిర్మిద్దాం. శ్రేష్ఠ ప్రపంచ నిర్మాణం కోసం ప్రయత్నిద్దాం.

గందరగోళ దశ ముగిసింది. మన ప్రజలు ఉన్నత వర్గాల కోసం

ఆర్థిక, రాజకీయ ప్రయోగాలలో తగిన మూల్యం చెల్లించారు. సామ్రాజ్యవాదులు స్టాక్ మార్కెట్‌లో ప్రపంచాన్ని అమ్మవచ్చు, కొనవచ్చు అని నమ్ముతున్నారు. బొలీవియా, అర్జెంటైనాలలో ఇటీవల చోటు చేసుకున్న వామపక్ష శక్తుల విజయం, ఆర్థిక దిగ్బంధనకు వ్యతిరేకంగా వెనిజులా, క్యూబాల వీరోచిత ప్రతిఘటన, వలస వ్యతిరేక ఉద్యమాలు మార్కెట్ సూత్రాన్ని తిప్పికొట్టాయి. మేము విడివిడిగా లేము అని మరోసారి చూపించాం.

ఐక్యత లేకపోవడం, వామపక్ష శక్తుల మధ్య చీలిక మితవాద శక్తుల విజయానికి, మనం సాధించిన విజయాల నాశనానికి దోహదపడుతుందన్న పాఠాలను వామపక్షాలు తెలుసుకోవాలి. నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా వీధుల్లో పోరాడుతున్న యువతరాన్ని, ఈ ఆడిటోరియంలో ఉన్న యువ ప్రతినిధులను నేను గమనించాను. తమ హక్కుల కోసం తమ దేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్న యువతను ప్రోత్సహించాలి. ఉత్తేజాన్నివ్వాలి.

హవానాలో 2014లో స్థాపించిన కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికన్ అండ్ కరేబియన్ స్టేట్స్ (సెలాక్) ప్రకటన సందర్భంగా ప్రకటించిన లాటిన్ అమెరికా, కరేబియన్ శాంతి మండలాన్ని రక్షించుకోవాలి. నేడు అది క్షీణ దశలో ఉన్నది.

ఈ రోజు వామపక్ష రాజకీయ శక్తులు, సామాజిక, పౌర ఉద్యమాల ఐక్యతకు మనం పిలుపునివ్వాలి. పోరాటాలను నిర్మించాలి. చైతన్యాన్ని పెంచాలి. నూతన సైద్ధాంతిక భావనలను ఆవిష్కరించాలి. న్యాయం కోసం ఈ పోరాటాలు ప్రతిబింబించాలి. మన ప్రజలకు వ్యతిరేకంగా జరిగే అన్ని రకాల యుద్ధాలు, అసత్య ప్రచారాలను ఓడించాలి. విద్యార్థులు, కార్మికులు, రైతులు, మేధావులు, కళాకారుల తక్షణ డిమాండ్‌లకు స్పందించాలి. దానికి తగిన కార్యక్రమాలను, ప్రతిపాదనలను సృష్టించాలి.

ప్రగతిశీల శక్తులు తక్షణ ఐక్యత కోసం అప్రమత్తంగా ఉన్నాయని మీరు ఆమోదించిన కార్యాచరణ ప్రణాళిక నిర్ధారిస్తున్నది. మనం నిజంగా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సమీకరించాలని కోరుకున్నట్లైతే సమైక్యతకు నిబద్ధులం కావాలి.

మన ప్రజల హక్కులను డిమాండ్ చేస్తూ ఉద్యమాలు, నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. వాటిని సాధించుకోవాలి. క్యూబా విప్లవ సంఘీభావ ప్రకటనలో మీరు ఈ క్రింది విధంగా రాశారు. "ప్రపంచ ప్రజలకు క్యూబా ఒక ఉదాహరణ" మార్టి ప్రకటనను పునరుద్ఘాటిద్దాము. ఎవరైతే క్యూబాతో అభివృద్ధి మార్గంలో పురోగమిస్తారో వాళ్ళు ఎల్లవేళ ఉన్నత స్థాయిలోనే ఉంటారు. ఇది నేటి సారూప్యతగానే ఉంటుంది.

నేడు అమెరికా దాడికి గురవుతున్న వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, శాండినిస్టా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు, నికరాగువ అధ్యక్షుడు డానియల్ ఒర్టేగాకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను ఖండించాలి. వారికి మద్దతు ప్రకటించాలి. (అమెరికా అనుకూల మితవాద ప్రతిపక్షం బొలీవియా అధ్యక్షుడు మొరేల్స్ ప్రభుత్వాన్ని కూలదోసి, అతనిని ప్రవాసం పంపారు.

మాల్వినాస్ దీవులపై అర్జెంటైనా సార్వభౌమాధికార పోరాటానికి మద్దతివ్వాలి. అర్జెంటైనా అధ్యక్షుడుగా ఎన్నికైన క్రిస్టినా ఫెర్నాండెజ్‌కు మన అభినందనలు ప్రకటిద్దాం.

సిరియాపై సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఖండించాలి. ఆ దేశ ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని గౌరవించాలి. పాలస్తీనా ప్రజలు జరుపుతున్న పోరాటానికి, స్వయం నిర్ణయాధికారానికి సహాయం, ప్రజలు జరుపుతున్న పోరాటాలకు సంఘీభావాన్ని పునరు ద్ఘాటించాలి. కొలంబియాలో శాంతి నెలకొనే ప్రక్రియకు, కొరియాల మధ్య చర్చల ప్రారంభానికి మద్దతివ్వాలి. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా అమెరికా జరుగుతున్న ఆంక్షలను ఖండించాలి.

సోదర సోదరీమణులారా

ఈ రోజు వామపక్ష రాజకీయ శక్తులు, సామాజిక, పౌర ఉద్యమాల ఐక్యతకు మనం పిలుపునివ్వాలి. పోరాటాలను నిర్మించాలి. చైతన్యాన్ని పెంచాలి. నూతన సైద్ధాంతిక భావనలను ఆవిష్కరించాలి. న్యాయం కోసం ఈ పోరాటాలు ప్రతిబింబించాలి. మన ప్రజలకు వ్యతిరేకంగా జరిగే అన్ని రకాల యుద్ధాలు, అసత్య ప్రచారాలను ఓడించాలి. విద్యార్థులు, కార్మికులు, రైతులు, మేధావులు, కళాకారుల తక్షణ డిమాండ్‌లకు స్పందించాలి. దానికి తగిన కార్యక్రమాలను, ప్రతిపాదనలను సృష్టించాలి.

ప్రగతిశీల శక్తులు తక్షణ ఐక్యత కోసం అప్రమత్తంగా ఉన్నాయని మీరు ఆమోదించిన కార్యాచరణ ప్రణాళిక నిర్ధారిస్తున్నది. మనం నిజంగా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సమీకరించాలని కోరుకున్నట్లైతే సమైక్యతకు నిబద్ధులం కావాలి.

క్యూబాకు సంబంధించి ఫైడల్, రాల్‌కాస్ట్రోల నాయకత్వంలో నూతనతరం నాయకులు విప్లవకారులుగా, సోషలిస్టులుగా శిక్షణ పొందారని స్పష్టంగా చెప్పగలం. ఫైడల్‌కు, మార్టికి విశ్వాసపాత్రులుగా ఉంటాం. స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, సామాజిక న్యాయంకు అనుకూలంగా మేమున్న స్థానం నుండి ఒక్క మిల్లీమీటరు కూడా కదలం.

ఫైడల్ 50 సంవత్సరాల క్రితం ఈ విధంగా చెప్పాడు. "క్యూబాకు ప్రపంచం సంఘీభావం చూపించింది. అందువలన మనం ప్రతిరోజు ప్రపంచ ప్రజలకు సంఘీభావాన్ని తెలిపాలి". ఈ మాటలను మేము సదా పాటిస్తాము. అమెరికా గొప్ప పుత్రులు ఫైడల్, ఛావెజ్‌లను మనం గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న సవాళ్ళకు వాళ్ళు మార్గదర్శకులుగా ఉంటారు.

బలోపేతమవుదాం... ఐక్య ప్రజా పోరాటాలు చేపడదాం

ఎస్ఏసీపీ - కొసాటుల ఫ్రీస్టేట్ పీఈసీల నిర్ణయం

దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ (ఎస్ఏసీపీ), దక్షిణాఫ్రికా కార్మిక సంఘాల కాంగ్రెస్ (సిఒఎస్ఎటియు-కొసాటు)లు గత నెల (నవంబరు) 13వ తేదీన ఫ్రీ స్టేట్ రాష్ట్ర రాజధాని బ్లోయెమ్‌ఫోన్‌టెయిన్‌లో రాష్ట్ర కార్యవర్గ కమిటీల (పీఈసీలు) సంయుక్త సమావేశాన్ని నిర్వహించాయి. ఎస్ఏసీపీ తొలి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సోల్లీ మపైలా, కొసాటు తొలి డిప్యూటీ అధ్యక్షుడు కామ్రేడు మైక్ షింగాంగేలు ఈ సమావేశంలో ప్రసంగించారు. ఈ రెండు సంస్థల రాష్ట్ర కార్యదర్శులు సమర్పించిన చర్చా పత్రాలను ఈ సమావేశంలో పరిగణనలోకి తీసుకున్నారు.

రెండు సంస్థల మధ్య స్నేహపూరిత సన్నిహిత సంబంధాలు, దశాబ్దాల ఘన చరిత్రను గౌరవిస్తూ సంబరాలు జరుపుకోవాల్సిన తరుణంలో ఈ సమావేశం జరుగుతోందని పీఈసీలు పేర్కొన్నాయి. పెద్ద స్థాయిలో ఉన్న కార్మిక వర్గాన్ని దోచుకునే, కొద్దిమందికి గరిష్టంగా ప్రైవేటు లాభాలను అందించే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనం కొనసాగిస్తున్న వీరోచిత పోరాటమే...మన సంయుక్త పోరాట చరిత్ర. మనం కలిసికట్టుగా కార్మికుల ఉపాధికి అండగా నిలబడగా నిలబడుతున్నాం, ప్రైవేటీకరణను, ఉద్యోగాల కోతను, తాత్కాలిక (కాంట్రాక్టు) ఉద్యోగాలను, ఔట్ సోర్సింగ్‌ను వ్యతిరేకిస్తున్నాం. ఐక్యంగా లింగ సమానత్వం కోసం సామాజిక పోరాటాలు చేస్తూనే వెనుకబాటుతనానికి వ్యతిరేకంగానూ నిలబడుతున్నాం.

అంతర్జాతీయ పరిస్థితి

అంతర్జాతీయ పరిస్థితుల రీత్యా చూస్తే ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయిలోనున్న నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతోంది. అమెరికాలో ప్రారంభమైన ఆర్థిక సంక్షోభం 2008లో అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభంగా మారడం అది ఇటీవల కాలంలో మరింత తీవ్రతరం కావడం తెలిసిందే. పెట్టుబడిదారీ వ్యవస్థ సహజసిద్ధమైన పంథాలో ఈ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థాగతమైన అసమానతలను సృష్టించింది. దీంతోపాటే పెట్టుబడిదారీ వ్యవస్థలో అంతర్గతంగా వాదవివాదాలూ హెచ్చాయి. ఈ సంక్షోభం అభివృద్ధి చెందుతున్న దేశాలను ముంచేసింది. ఈ దేశాల్లో అన్ని వర్గాల కార్మికుల నుంచి ఉత్పత్తిదారులు, ముడి పదార్థాల ఎగుమతిదార్ల వరకూ అన్నిటా కోత ఏర్పడింది. దోపిడీ పరిస్థితుల్లో...విలువ ఆధారిత ఉత్పత్తులు తీసుకొచ్చేందుకు సామర్థ్యాలను పెంచుకునే అవకాశం లేకుండా పోయింది. తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తులు ఎగుమతుల్లో పోటీ పడిపోయింది.

సామ్రాజ్యవాద దేశాలు ఒక వైపున తమ భద్రతకు ఏ మాత్రం భంగం కలగకుండా విస్తరించుకుంటూనే మరోవైపున ఆర్థిక, వ్యాపార, సాంకేతిక యుద్ధాన్ని పెంచుతున్న వైనం ప్రపంచమంతా చూస్తూనే ఉంది. ఇందులో భాగంగానే లాటిన్ అమెరికా దేశాలన్నింటిలో ప్రభుత్వాల మార్పు అజెండాను సామ్రాజ్యవాద శక్తులు అమలు చేస్తున్నాయి. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి సంబంధాలు...ప్రపంచం రెండు ప్రధాన గ్రూపులుగా విడిపోయే ప్రమాదకరమైన సమస్యను తెచ్చిపెడుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలను తీవ్ర దోపిడీ ద్వారా అభివృద్ధి చెందిన దేశాలు నిరంతరం ప్రయోజనాలు పొందుతూనే ఉన్నాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం నేపథ్యంలో...అది కూడా గత దశాబ్ద కాలంలో అత్యంత వేగంగా దీని తీరు మారిన క్రమంలో...నాలుగవ పారిశ్రామిక విప్లవంగా పిలుస్తున్న డిజిటల్, సాంకేతిక విప్లవం, ఉత్పత్తి, ఉత్పత్తి అభివృద్ధితో సహా ఈ అంశాలన్నింటినీ విడిగా చూడకూడదు. ఇవన్నీ...ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ...పోగువడిన సహజ సిద్ధమైన అడ్డంకులను అధిగమించేందుకు...వ్యవస్థాగత సంక్షోభం పరిష్కారానికి నిరంతరాయంగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే. నాల్గవ పారిశ్రామిక విప్లవంపై నిరంతర అధ్యయనం అవసరమని, అది కూడా అప్రమత్తత, జాగరూకతతో జరగాలని రెండు సంఘాలూ (ఎస్ఏసీపీ-కొసాటు) నిర్ణయానికొచ్చాయి. కార్మికులు, వారి కుటుంబాల జీవనభృతికి మద్దతుగా నిలుస్తూ కార్మికవర్గం సామర్థ్యాలను దెబ్బతీయకుండా ఉండేలా...ఈ కోణంలో...నాలుగో పారిశ్రామిక విప్లవంపై పరిశీలన, అధ్యయనం ఉండాలని పేర్కొన్నాయి.

బొలీవియా, చిలీ, వెనుజులాల్లో సామ్రాజ్యవాద శక్తులు అనుసరిస్తున్న ప్రభుత్వాల మార్పు అజెండాతో పాటు క్యూబాకు వ్యతిరేకంగా సాగిస్తున్న అక్రమ నిర్బంధాన్ని పిఈసీలు (ఎస్ఏసీపీ-కొసాటు ఫ్రీ స్టేట్ రాష్ట్ర కార్యవర్గ కమిటీలు) ఖండించాయి. అంతర్జాతీయ సంఘీభావ శిబిరాల నిర్వహణా ప్రయత్నాలను తీవ్రతరం చేయాల్సిన అవసరముందని పీఈసీలు అంగీకరించాయి.

ఈ సమావేశం జరిగిన ఫ్రీ స్టేట్ రాష్ట్రంలోనూ ఇతర ప్రాంతాల్లో మాదిరిగానే పెట్టుబడిదారీ సంక్షోభం లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వాస్తవానికి ఈ రాష్ట్రంలో...పనిచేయగల సామర్థ్యం ఉన్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ ఎవరికీ ఉద్యోగాలు, ఉపాధి లేవు. ఈ రాష్ట్ర ఆర్థిక పురోగతి బాగా మందగించింది. ఈ దేశ/ఖండం ఆహార బుట్టగా ఈ రాష్ట్రానికున్న పేరు, హోదా కూడా పోయాయి.

వాతావరణ మార్పులకు కాపిటలిజం ఆజ్యం

పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన సంక్షోభాల్లో మానవాళి ఎదుర్కొంటున్న మరో సంక్షోభం వాతావరణ మార్పులు. ఈ కారణంగానే ఇటీవల సంవత్సరాల్లో వినాశకరమైన కరవులను చూస్తున్నాం. దక్షిణాఫ్రికాలోని చాలా ప్రాంతాల్లో వరదలనూ ఎదుర్కొంటున్నాం. లెక్కలేకుండా అపరిమిత స్థాయిలో కర్బన వాయువులను వాతావరణంలోకి వదిలేస్తున్న ఫలితమే ఈ ప్రతికూల ప్రభావాలు. సుదీర్ఘకాలంలో ఈ వాతావరణ మార్పుల విధ్వంసక ప్రభావాలు ఎక్కువగా ఉండేది పేదలు, శ్రామికుల మీదే. చేయడానికి పనిలేక, చేతిలో చిల్లిగవ్వలేక తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటారు. ఏళ్ళకు ఏళ్ళుగా కొనసాగుతున్న కరవులు, కఠినమైన వాతావరణ పరిస్థితులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద పెను ప్రభావాన్ని చూపిస్తున్నాయి. వ్యవసాయ రంగం నుంచి రాష్ట్ర జీడీపీకి రావలసిన మొత్తమూ తగ్గిపోయింది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సమస్యలు, అవకాశాలతో పాటు రాష్ట్రంలో అసమానతలు, దారిద్ర్యం, నిరుద్యోగిత తదితర సంబంధిత సమస్యలపై సమగ్రంగా చర్చించేందుకు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిన ప్రాధాన్యత ఉందని సంయుక్త పీఈసీల సమావేశం ఒక అంగీకారానికి వచ్చింది. పర్యావరణ, జీవావరణ వినాశనానికి వ్యతిరేకంగా ప్రత్యేకించి పర్యావరణ కాలుష్యానికి పెద్ద స్థాయిలో కారణమవుతున్న ఫ్రీ స్టేట్ రాష్ట్రం ఉత్తరాదిన ఉన్న పారిశ్రామిక ప్రాంతానికి వ్యతిరేకంగా సంయుక్త ప్రచారం చేపట్టాలని పీఈసీలు నిర్ణయించాయి.

కూటమి

ప్రస్తుతం ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సీ) నేతృత్వంలోని కూటమి సరైన పద్ధతిలో పనిచేయడం లేదు. సాధారణంగా ఈ కూటమి సమావేశాలు సంక్షోభాన్ని నెట్టుకొచ్చే ప్రయత్నాలకు మాత్రమే పరిమితమయ్యేవి. ఈ రాష్ట్రంలో కూటమి పోరాటాన్ని తప్పనిసరిగా ఉద్ధృతం చేయాల్సిన అవసరం ఉందని పీఈసీల సంయుక్త సమావేశం అంగీకారానికి వచ్చింది.

కూటమి సంబంధాల్లో అనేక లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విధాన నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడం, పర్యవేక్షించడం, అర్థవంతమైన సంప్రదింపులు...వీటిలో వేటిమీదా కూటమి సరైన దృష్టి సారించడం లేదు. అన్నింటి కంటే ముందుగా కూటమి నిర్మాణంలో ఒక విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. మలూతి-ఎ-ఫొఫంగ్ ఉప ఎన్నికల సమయంలో ఏఎన్‌సీ మద్దతు కోల్పోయేలా తీసుకున్న నిర్ణయం లాంటి దీర్ఘకాలంలో చిక్కులు తెచ్చిపెట్టే క్లిష్టమైన నిర్ణయాలపై ఈ కూటమి అర్థవంతమైన చర్చలు చేపట్టాలి. ఎన్నికల ప్రచార సమయంలో పలు సామాజిక వర్గాలు లేవనెత్తిన అసలైన సమస్యలు పరిష్కారం కాకపోవడం, కనీసం వాటిని పట్టించుకోకపోవడంపై పీఈసీల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

సొంత సంస్థలను పటిష్టం చేసుకోవడంతో పాటు [illegible] కొసాటులను పటిష్టపర్చాలి, మెరుగుపడేలా చేయాలి [illegible] పటిష్టపర్చాలి అని ఈ సమావేశంలో నిర్ణయించారు. [illegible] కార్మికవర్గంలో సామాజిక సమైక్యత, నాయకత్వ లక్షణా[illegible] తీసుకురావాల్సిన అవసరం ఉంది. అన్నిరకాలుగా [illegible] పెంచుకోవాలి. ఈ నేపథ్యంలో విభిన్న సంఘాలను ఏర్పరుచ[illegible] ఎస్ఏసీపీ, కొసాటులు వేగంగా చేపట్టాలి.

కూటమి పునరాకృతి అర్థవంతంగా లేకపోయినట్లయితే [illegible] సమైక్యతను పెంచడం క్లిష్టమవుతుందని సమావేశం పునర[illegible] కార్యాచరణలో ఐక్యతను పటిష్టపర్చుకోవాల్సిన ఆవశ్యకత [illegible] ప్రజాస్వామ్య విప్లవం (ఎన్‌డీఆర్) రెండో దశను [illegible] తీసుకెళ్ళేందుకు, తీవ్రతరం చేసేందుకు కార్యాచర[illegible] అత్యవసరం.

స్థానిక ప్రభుత్వాల పరిస్థితి

రాష్ట్ర (ఫ్రీ స్టేట్) వ్యాప్తంగా మున్సిపాలిటీ[illegible] సేవల ప్రక్రియ పూర్తిగా నిర్వీర్యమైపోయిన విషయా[illegible] ఈ రాష్ట్రంపై ఇటీవల వచ్చిన ఆడిటర్ జనరల్ [illegible] మునిసిపాలిటీకి క్లీన్ ఆడిట్ లభించలేదు. మున్సిపాలిటీ[illegible] లోపాలు, కార్మికుల పైన, ప్రత్యేకించి కొసాటు అను[illegible] నాయకులపై కొంతమంది నాయకులు, పాల[illegible] అధికారుల వేధింపులు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే [illegible] అవినీతి పెచ్చరిల్లడమే కాదు...నిర్వహణా సమస్య[illegible]

రాష్ట్రంలో కార్మికుల తొలగింపు, అక్రమ వేధింపు [illegible] కేసుల పరిష్కారం కోసం ఏఎన్‌సీని కలుపుకుపోయే విధం[illegible] సంఘాల ప్రతినిధులతో ఒక సంయుక్త బృందాన్ని ఏర్పా[illegible] కొసాటు, ఎస్ఏసీపీలు నిర్ణయించాయి. ఇటీవల జరిగి[illegible] జిల్లాలోని మున్సిపాలిటీలో కార్మికుల తొలగి[illegible] నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్న అన్ని మున్సిపాలి[illegible] తొలగింపు సమస్యపై ఈ సంయుక్త బృందం పోరాడా[illegible] వచ్చాయి.

"నిర్వహణా లోపాలు, తప్పుడు పాలన కారణం[illegible] కొన్ని మునిసిపాలిటీలు...దేశంలో నీటి, ఎలక్ట్రిసిటీ[illegible] మునిసిపాలిటీల్లో ముందు ఉన్నాయి. సేవలు [illegible] కొనసాగేందుకు అత్యంత కీలకమైన మునిసిపాలిటీ [illegible] ప్రాధాన్యతను మేము అర్థం చేసుకున్నాం. అందుకే [illegible] అందుకుంటున్న సేవలకు తగిన చెల్లింపులు చే[illegible] క్రియాశీలంగా ప్రోత్సహించాలని పీఈసీలు అంగీకారానికి [illegible] ఇదే సమయంలో, మరోవైపున....ప్రజా నిధులు దుర్వినియో[illegible] చూసేందుకు సరైన ఆర్థిక నిర్వహణను తీసుకు[illegible]

హెచ్చరిస్తున్నాం"...అని సమావేశం పేర్కొంది.

అవినీతిపై పోరాటం

ప్రజలకు సేవలు అందించడంలో ఎదురవుతున్న నిర్వహణా లోపాలు, అవినీతి ప్రతికూల ప్రభావాన్ని ఈ సమావేశం గుర్తించింది. అన్ని ప్రభుత్వ సంస్థల్లో పాతుకుపోయిన ఈ అవినీతి అనే దుష్టతంత్రంపై మరింత ఉధృతంగా, వేగంగా చర్యలు చేపట్టాలి. ఈ అవసరం మునుపటికంటే ఇప్పుడు మరింత ఎక్కువగా ఉంది. ఈ అతిపెద్ద బాధ్యతను కొసాటు తన భుజాల మీద వేసుకోవాలని, ఈ అవినీతి వ్యతిరేక ప్రచారానికి ఎస్ఏసీపీ గట్టి మద్దతును అందించాలని ఈ సమావేశంలో ఇవి రెండూ నిర్ణయం తీసుకున్నాయి.

రాష్ట్ర లెజిస్లేచర్‌గా ఉసి షబలలను అనహేతుకంగా నియమించడంపై ఈ సమావేశం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది. ఏఎన్‌సీ ప్రజా ప్రతినిధి ఉసి షబలలను తక్షణమే తొలగించేందుకు పిలుపునివ్వాలని ఈ సంయుక్త పీఈసీల సమావేశం నిర్ణయించింది. మలూతి-ఎ-ఫొఫంగ్‌లోని పలు వర్గాలు సుదీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోవాలని కోరింది.

కార్యాచరణ ప్రణాళిక

రెండు సంస్థల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలని, ఇది కేవలం సమావేశాల్లో మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సంయుక్త కార్యాచరణను, ప్రజా పోరాటాలను చేపట్టాలని పీఈసీల సంయుక్త సమావేశం నిర్ణయించింది. ఉమ్మడి కార్యాచరణ, సంయుక్త ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్ళాలని, ఇందులో భాగంగా...వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడినప్పుడు వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి పట్టుదలతో ముందుకెళ్ళాలని ఈ సంస్థలు ఒక అంగీకారానికి వచ్చాయి. వారి సంయుక్త కార్యక్రమం, ప్రచారం ఈ క్రింది అంశాలపై దృష్టిసారించనుంది.

1. జాతీయ ఆరోగ్య బీమా (ఎన్‌హెచ్ఐ) ప్రచారం. దీనిని నిర్ణయాత్మకంగా అమలు చేయాలి. ఇది ప్రైవేటు పరం కాకుండా, అవినీతిమయం కాకుండా జాగ్రత్తపడాలి. ప్రైవేట్ హెల్త్ కేర్‌పై కాంపిటీషన్ కమిషన్ వివరాలు బయటపడిన నేపథ్యంలో ఎన్‌హెచ్ఐ నీరుగారిపోకుండా చూసుకోవాలి. ఎన్‌హెచ్ఐ...సార్వజనీనంగా ఆరోగ్య సేవలు అందించాలి. అందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలను ప్రత్యేకించి శ్రామికులు, పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకురావాలి.

2. కార్మికులు, పేదలకు సమగ్ర సామాజిక భద్రతను కల్పించాలి. (యుఐఎఫ్, ఇతరత్రా అనేక ప్రజా పెట్టుబడుల నిధులు ఇవ్వాలి).

3. అవినీతి, కార్పొరేట్‌లపై పోరాడాలి. దీనిపై రాష్ట్రస్థాయిలో ఉద్యమించాలి. ఔట్ సోర్సింగ్ నుంచి ఇన్‌సోర్సింగ్ (ఏ పనైనా స్థానికులతో చేయించడం)ను ప్రోత్సహించాలి. కాంట్రాక్టులు బయటకు పోకుండా చూడాలి. ప్రభుత్వ ఆస్తులు, సేవలు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవాలి.

4. పనిచేయని మున్సిపాలిటీలు, విభాగాల్లో పాలన మెరుగుదలకు పోరాడాలి.

5. ప్రజలకు శుభ్రమైన తాగునీరు, విద్యుత్ లాంటి మౌలిక సేవలు అందించేందుకు పోరాడాలి. ఈ సేవల కొరతపై ప్రచారోద్యమాన్ని చేపట్టాలి.

6. వ్యవస్థాగతంగా అసమానతలను తొలగించి, దారిద్ర్యాన్ని నిర్మూలించి, ఉపాధిని సృష్టించేందుకు మన ఆర్థిక వ్యవస్థను మార్చుకోవాలి. ఇందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలి.

7. కార్మికుల హక్కులను, పనిప్రాంతాల్లో పోరాటాల ద్వారా కష్టపడి సాధించిన విజయాలను కాపాడుకోవాలి. కార్మికుల పరిస్థితులను మెరుగుపర్చేందుకు గౌరవనీయమైన పని అజెండానూ కొనసాగించాలి.

8. మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. పెరుగుతున్న పెను ప్రకృతి విపత్తులకు కారణమవుతున్న భూతాపాన్ని తగ్గించేందుకు, ఈ ప్రమాదకర పరిస్థితిని క్రమంగా నిలువరించేందుకు కృషి చేయాలి.

9. సంయుక్త రాజకీయ పాఠశాలలతో సహా సైద్ధాంతికంగా సంయుక్త కార్యక్రమాలనూ నిర్వహించాలి. సోషలిస్టు ఫోరంలను పునరుద్ధరించాలి.

10. ఈ ఏడాది మే నెలలో ఎన్నికలకు ముందు అసంతృప్తి, హింసకు కారణమైన అంశాలపై పరిశీలన చేయాలి. అవసరమైతే ముందుండి పోరాటాలను నడిపించాలి.

11. రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక నిర్వహణ కోసం ఆర్థిక సదస్సును ఏర్పాటు చేయాలి.

12. నికార్సైన సహకార ఉద్యమ నిర్మాణానికి చొరవ చూపించాలి. కోపరేటివ్ బ్యాంకు ఏర్పాటు కోసం ప్రభుత్వ రంగ కార్మికుల పెన్షన్ ఆస్తులను ఉపయోగించుకోవడం లాంటి అవకాశాలను పరిశీలించాలి. తయారీ రంగంలో భాగస్వామ్యమయ్యేందుకు కోపరేటివ్‌లు సానుకూల వాతావరణాన్ని సృష్టించాలి. ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్మికులకు గుర్తించదగిన భాగస్వామ్యం ఉండేలా చేయాలి.

13. మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాటంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. పితృస్వామ్య భావజాలం ఏ రూపంలో ఉన్నా దానిని తొలగించేందుకు సంసిద్ధం కావాలి.

సోషలిజం మార్గంలోకి నేరుగా ప్రవేశించే వీలు కల్పించే మరో విప్లవాత్మక దశ జాతీయ ప్రజాస్వామ్య విప్లవం (ఎన్‌డీఆర్) వైపు మళ్ళేందుకు అనువైన వాతావరణం ఉన్నట్లు ఈ పీఈసీల సంయుక్త సమావేశం గుర్తించింది. ఇందుకు వామపక్ష సంఘాలు, కూటమి మధ్య సంబంధాలు, ఐక్యత మరింత పటిష్టం కావాలి. జాతీయ ప్రజాస్వామ్య విప్లవాన్ని ముందుకు తీసుకెళ్ళాలి.

అనువాదం : ఎస్.వి.జ్యోతి

కులం గురించి అవగాహన ఒక ముసాయిదా

డాక్టర్ ఆరుద్ర ✍

మానవుణ్ణి ఆలోచించగల జంతువు అని కొందరు నిర్వచిస్తారు. జంతువులు కొన్ని కలిసికట్టుగా మందలుగా జీవిస్తాయి. మానవులు కూడా మూకలుగా, గుంపులుగా, తండాలుగా సమిష్టి జీవనం గడుపుతారు. జంతువులకూ, మానవులకూ తేడా ఒక్క ఆలోచించే శక్తిలో మాత్రమేకాదు. జంతువులు తమ ఆహారాన్ని తాము అన్వేషించుకోవాలి! వేటాడాలి. మానవుడు మాత్రం తన జీవనోపాధిని తాను ఉత్పత్తి చేసుకొనడం ప్రారంభించాక జంతువుకన్నా విభిన్నుడయ్యాడు. తమ జీవితాలను తాము ఉత్పత్తి చేసుకొనగలరు. కనుకనే మానవులకు చరిత్ర అంటూ ఒకటి వుందని మార్క్స్ చెప్పాడు.



ఉత్పత్తి సంబంధాలు - ఉత్పత్తి సాధనాలు :

చరిత్ర అన్ని దశలలోనూ ప్రకృతికీ మానవులకూ మధ్యనున్న సంబంధాలతో ఉత్పత్తి ముడిపడి వుంది. తమ అవసరాలకు కావలసినట్టు ముడిసరుకులను వినియోగ వస్తువులుగా మార్చుకొనడానికి మానవులు ఉత్పత్తి పరికరాలను తయారుచేసుకొని వాటితో శ్రమిస్తారు. సామూహికంగా జీవిస్తారు. ఒక సామూహిక జీవితం ఆర్థిక ప్రాతిపదిక, దాని పరికరాలమీదా, పనిముట్లమీదనే ఆధారపడి వుండదు. ఆ పనిముట్లను వాడే మానవుల మీదా, వారు ఏ సాంఘిక ప్రయోగాల కోసం, ఏ ఉమ్మడి సౌకర్యాల కోసం సమిష్టిగా వాటిని వాడుకుంటున్నారన్న విషయం మీద ఆధారపడి వుంటుంది.

ఆదిమ కమ్యూనిస్టు సంఘ జీవితంలో రక్తసంబంధాలు, ఆహార విహారాలలో ఏకీభావం ముఖ్యవిషయాలు. ఒకే భాష, ఒకే రకమైన ఆచార వ్యవహారాలతోబాటు జీవితాన్ని సుఖమయం చేసుకొనడానికి ఒకే పద్ధతిలో కొన్ని ప్రాథమిక కళలను తరతరాలుగా ఏ మార్పులేకుండా ఉపయోగించుకొనడం, కొన్ని కుటుంబాల సామూహిక విధానం కుల ధర్మంగా పరిణామం చెందడానికి కారణమైంది.

కొన్ని కులాలు ఆహార సేకరణలో సంచార జీవితానికి స్వస్తి చెప్పి ఆహారోత్పత్తికి పూనుకొని సేద్యం ప్రారంభించాయి. ఊళ్ళు కట్టుకొని ఒకచోట నిలకడగా వుంటేగాని సేద్యానికి వీలుండదు. కట్టుకున్న ఊరు ఎంత చిన్నదైనా ఎంత ప్రాథమిక దశలోవున్నా అది స్వయం సమృద్ధిగా సాగాలంటే ఎన్నో విద్యలు పట్టుబడాలి.

64 కళలు - వృత్తి విభజనలు :

వివిధ గ్రంథాలలో ప్రాచీనులు అరవైనాలుగు కళలుగా పేర్కొన్న వాటిలో ఏయే జీవనాధార విద్యలున్నాయో చూడండి.

1. పశువుల శరీరమునుండి చర్మములు తీసే నేర్పు.
2. చర్మాన్ని మృదువుగా చేసే నేర్పు.
3. మన్నూ, కర్రా, రాయి, లోహాలు మొదలైన వాటితో వివిధ వస్తువులు చేసే చేసుకొనే విద్య.
4. పాలు పితుకుట మొదలుకొని నెయ్యి కా...
గల వివిధ ప్రక్రియల జ్ఞానం
5. నువ్వులు మొదలగు వాటి నుండి నూ...
6. వస్త్రాలు నేయడం.
7. దున్నడం, విత్తడం మొదలైన సేద్యం ...
8. లోహాలుండే ప్రదేశాలు గుర్తించడం.
9. ఇళ్ళుకట్టే విద్య.
10. గడ్డి, వెదుళ్ళతో, పేముతో ఆసనాలు, ...
కంచాలు అల్లడం.
11. లోహాలతో శస్త్రాస్త్రాలు చేసే నేర్పు.
12. బొమ్మలు చేసే విద్య
13. పశు చికిత్స.
14. చెరువు, బావి, మేడ మొదలైనవి నిర్మించడం.

ఈ విద్యలన్ని గ్రామ సుఖజీవనానికి చాలా ... వ్యవసాయం చేసేవాళ్ళు పశుపాలన చేసే వాళ్ళు గ్రామా... ఆహారాన్ని సమకూర్చుతారు. ఈ అన్నదాతలకు కావలసిన ... పరికరాలనూ, పాత్రసామగ్రినీ, ఇళ్ళనూ, వాకిళ్ళను ... గ్రామశిల్పులను 'పంచాణం' వారని తెలుగునాట పిలు... ఇంగ్లీషులో "ఆర్టిసాన్స్" అంటారు. అకారాదిగా చెప్పా... (కంచుపనులు చేసేవాడు), కమ్మరి (ఇనుప పనులు చేసేవాడు), ... (బంగారపు పనిచేసేవాడు), ముచ్చె (తోలుపనులు చేసేవాడు), ... (కర్రపనులు చేసేవాడు) ఈ అయిదుగురినీ పంచాణం ... వారంటారు. కొన్ని గ్రంథాలలో ముచ్చెకు బదులు ... పనిచేసేవాడు) కనబడతాడు. ఆ గ్రామ శిల్పుల ... అవసరాలన్ని తీరుతూ వుండేవి.

వృత్తి విభజన - కుల విభజనకు ప్రాతిపదిక :

ఒక్కొక్క కళలో ప్రావీణ్యం సంపాదించిన వాళ్ళు ... స్థిరపడడంతో ప్రత్యేక జాతిగా వ్యవహరించడం జరుగు... అర్థబలానికి ప్రాముఖ్యం రాకపూర్వం అంగబలమే ... ంటుంది. కులంలోని సంఘీభావమే కుల సభ్యులందరి... కలిగించే కవచం. ప్రతికులానికి ఒక సంస్కృతి, కొ... ంటాయి. వీటిని నాలుగు రకాలుగా వింగడించవ... రక్తసంబంధ, లైంగిక, కులవృత్తి బోధక విధానా... వస్తూత్పత్తి, సంతానోత్పత్తి అన్నవి జీవితానికి ముఖ్య... ఉత్పత్తులలో వివిధ కులాల పరస్పర సహకారా... ప్రవర్ధమానమైనా సంతానోత్పత్తి విషయంలో ఏ కు... తన కట్టుబాట్లను ఇప్పటికీ సడలించుకోలేదు.

మనుష్యులంతా భూమిమీద ఒకలాగే పుట్ట... అయినా జనులు ఏ జాతిలో పుడితే ఆ జాతివారైపోతా...

నీతి వుంటుంది. కూటి విషయంలో కులాచారాలు పాటించాలి. అందరికీ ఆకలొకటే అయినా, ఆహార పదార్థాలలో విభేదాలుంటాయి. ఆచారాన్ని అతిక్రమించిన వాడికి కులం పోతుంది. కులంపోతే కూడుపుట్టదు.

ఒక్క ఆహార విషయంలోనే కాక ఆహార్యధారణలో కూడా కులాచారాలు ఉంటాయి. కట్టూ బొట్టూ జాతికి తగ్గట్టు పాటించాలి. యుగ ధర్మాలనుబట్టి ఇవి నిర్ణీతమవుతాయి. మహాభారత కాలంలో దాసులు పై వలువలు ధరించకూడదు. అందుకే జూదంలో దాసీగా దఖలుపడ్డ ద్రౌపది పై వలువలను దుర్యోధనుడు ఊడతీయమన్నాడు. పాండవులు అయిదుగురు తమ ఉత్తరీయాలను కింద పెట్టేశారు.

ద్రౌపదీ వస్త్రాపహరణ వెనుక కథ :

యజమానుల ముందు దాసులకు పయిబట్టలు ధరించే హక్కు ద్వాపరయుగంలోనే కాదు. ఈ ఇరవయ్యో శతాబ్దంలో ఇటీవలదాకా లేదు. పైనున్న తుండుగుడ్డను చంకలో పెట్టుకొని చేతులు కట్టుకొని దొరలముందు దాసులు నిలబడ్డం ఇప్పటికీ మనం చూస్తున్నాం. మంచి జూదంలోనో, మాయాజూదంలోనో గెలుచుకున్న దుర్యోధనుడు తన హక్కును అమలుజరపడమే వస్త్రాపహరణ ఘట్టంలో విశదమవుతుంది. తాను అధర్మ విజితనని భావించి పాంచాలి ఎదురుతిరిగింది. ఈ ప్రతిఘటన తరువాత యుగం వాళ్ళకి నచ్చింది గనుక ద్రౌపదీ వస్త్రాపహరణాన్ని మాన సంరక్షణగా మార్చుకొనడం జరిగింది.

యుగధర్మాలు మారినా కులధర్మం మారలేదు :

యుగధర్మాలు మారుతున్నా కులధర్మాలు ఒక పట్టాన మారవు. కుటుంబాచారాలు మార్చుకొనడం కష్టం. మళ్ళా మహాభారతంలోని ఉదాహరణే చూద్దాం. కుంతి పుట్టి పెరిగిన సంఘం వేరు. ఒక్క వనితకు పెక్కు భర్తలను అనుమతించే వ్యవస్థలోంచి ఆమె వచ్చింది. తన కోడలు కూడా తనను అనుసరించాలని ఆదేశించింది. ఈ ప్రాథమిక వాస్తవాన్ని జనామోదకరంగా చేయడానికి ఇతిహాసకర్తలు ఎన్నో సబువులూ, కొన్ని పూర్వ కథలూ సృష్టించవలసి వచ్చింది.

మన జానపదుల 'జాంబవపురాణం', 'గౌతుపురాణం', 'మాతపురాణం' మొదలైన పురాణాలలో తెలుగు కులాల పుట్టుకల గురించి కొన్ని ప్రసక్తులు ఉన్నాయి. జాంబ పురాణంలో పంచమ కులగాథ ఉంది. మన సమాజంలో చతుర్థ పంచమ కులాల వాళ్ళే ఏనాడైనా సమాజంలో అధిక సంఖ్యాకులు. వీరే నిజమైన లోకులు. వీళ్లు సంఖ్యలో ఎంత ఎక్కువగా ఉన్నారో సామాజికంగా అంత హీనంగా ఉన్నారు. ఛండాలుడన్నది ఒక తిట్టుకింద స్థిరపడింది. అయితే ఆదిలో చార్వాక మతానికీ, ఛండాలురకూ సంబంధాలు ఉండేవి. చార్వాక లోకాయతమతాలలోనికి శైవతాంత్రిక చర్యలు ప్రవేశించాయి. ఒక్క శైవంలోనే కాదు శాక్తం ప్రబలంగా జైనంలో, బౌద్ధంలో, వైష్ణవంలో కూడా తంత్రరూపంలో ప్రవేశించింది.

పంచమకులం ఎలా ఏర్పడింది?:

ఇక్కడ ఒకటి మనం గమనించాలి. చార్వాకానికి ఛండాల జాతికీగల సంబంధం. అంత్యజులు వైదిక దాస్యానికి అంగీకరించకపోవడమే వాళ్ళు వర్ణవ్యవస్థకు వెలికావటానికి ముఖ్య కారణం. ఆది నుంచీ ఈ దేశంలోని అనార్య జాతులకు ఒక ప్రత్యేక దర్శనముంది. ఆచార వ్యవహారాలున్నాయి. ఆహార పద్ధతులున్నాయి. లోకాయత మతం నిషాదులలోనూ, ఛండాల జాతులలోనూ ప్రాచుర్యం పొందడానికి ఇదే కారణం. ఆది నుంచీ దశవిధ బ్రాహ్మణులలో ఛండాల బ్రాహ్మణులు కూడా ఉన్నారు. పంచగౌడులు, పంచ - ద్రావిడులు అనే విభజన కాక స్మృతికర్తల లెక్కప్రకారం ఇంకో పదిరకాలవాళ్ళు ఉన్నారు.

దశవిధ బ్రాహ్మణులు :

"దేవ మునిర్ద్విజో రాజా వైశ్య శూద్రబిడాలకః
పశు మ్లేచ్ఛశ్ఛండాలో దశవిప్రా ప్రకీర్తితా"

ఈ అంచనా ప్రకారం దశవిధ బ్రాహ్మణుల విభాగాలు ఇవి :

1. దేవ బ్రాహ్మణులు
2. ముని బ్రాహ్మణులు
3. ద్విజ బ్రాహ్మణులు
4. క్షత్రియ బ్రాహ్మణులు
5. వైశ్య బ్రాహ్మణులు
6. శూద్ర బ్రాహ్మణులు
7. బిడాలక బ్రాహ్మణులు
8. పశు బ్రాహ్మణులు
9. మ్లేచ్ఛ బ్రాహ్మణులు
10. ఛండాల బ్రాహ్మణులు

ఒక్కొక్క జాతివాళ్ళు వాళ్ళ వాళ్ళ కులాచారాలను బట్టి వివిధ జీవిత సంస్కారాలను చేసుకోవాలి. అవి చేయించే కుల పెద్దలనే ఆ జాతి బ్రాహ్మణులుగా అంగీకరించక తప్పలేదు. ఈ దశవిధ బ్రాహ్మణులలో బిడాలక బ్రాహ్మణులు ఉండడం గమనించదగ్గ విషయం. హైతుకులను మనువు బిడాలవృత్తి గల వాళ్ళని పేర్కొన్నాడు. బిడాల బ్రాహ్మణులనే నిషాద బ్రాహ్మణులని గూడా అంటారు. చార్వాకం వీరివల్లనే వ్యాపించింది.

తెలుగు సాహిత్యంలో కొన్ని కులాల వివరాలు తెలియవస్తున్నాయి. వ్యవసాయమే వ ృత్తిగాగల నాల్గవజాతి వారందరినీ కాపులంటారు. తిక్కనగారే మొదటిసారి సేద్యగాళ్ళనే అర్థంలో కాపులు అనే పదాన్ని వాడారు.

అవుబేహారము గృషియు
న్నవరణలును బసుల సొంపునన యట్లగుటన్
భువి బసులు గలుగు కాపుల
నవనీశుడు గన్న ప్రజల యట్ల దయ దగున్ (శాంతి పర్వం - 2-368)

వార్త అనే పదానికి ఎన్ని అర్థాలున్నాయో అన్నీ ఈ పద్యంలో తిక్కనగారు పేర్కొన్నారు. అవన్నీ కాపుల వృత్తి ధర్మాలని విశదపర్చారు. తిక్కనగారే ఇంకో పద్యంలో కాపుల సంగతి కథనం చేశారు...

ప్రారంభములకెల్ల బౌరుషమ్మును దైవ
ముసు సాధనమ్ము వినుము వాని
లోన నొక్కటి చేతగానేర దనఘ త
త్ఫల సిద్దులెట్లన్న దరచు వాన
కారు పొలంబున గల్లనేనియు గొల్చు
గావింప నేర్చునే విధమున
వల నేర్పడగ దున్న బొలములో నైన

వర్షంబు లేకున్న ధాన్యంబులగునె
కాపులావు వెరపుగల కర్మనము సే
యంగ వృష్టి దగినయట్లు గలుగ
ఫలము గల్గునట్లు పౌరుషంబునకు దై
వంబు తోడుపాటు వలయు నెందు.
(సౌప్తికపర్వం-1-31)

రెడ్డి శబ్దం ఎలా వచ్చింది? :

కాకతీయుల కాలం నుంచి పాడిపంటల ఉత్పత్తి కాపుల కర్తవ్యాలని ఈ పద్యాలవల్ల తెలుస్తుంది. ఆ కాపు, రెడ్డి అనే మాటలు పర్యాయపదాలని సామాజిక మానవ శాస్త్రవేత్తలు చెపారు. క్రీస్తుశకం ఏడెనిమిది శతాబ్దాల నాటి నుండి తెలుగు గడ్డమీద 'రట్టగుడి' పేరిట చిన్న గ్రామాధికారులు ఉండేవారు. ఈ రట్టగుడి శబ్దంనుండే రట్టోడి, రట్ట, రడ్డి, రెడ్డి అనే రూపాలు పుట్టాయి. చిన్న చిన్న భూ భాగాలకు అధికారులై వాటిని గుత్తగా అనుభవిస్తూ వున్న వాళ్ళని రట్ట - గుట్టులు, రట్టగుడ్లు అని పిలిచేవారు. వీరి ముఖ్య వృత్తి వ్యవసాయం. రట్లడులకు నిథి, నిక్షేపము, జలము, పాషాణములు, అక్షిణి, ఆగామి, సిద్ధము, సాధ్యము అనే అష్టభోగ స్వామ్యములు తమ భూములపై ఉండేవి. ఆ కాలంలో రట్టడములు ఒక రకమైన ఆర్థిక వ్యవస్థలు. ఆదిలో వృత్తి వాచకమైన 'రడ్డి' పదం తర్వాత జాతి వాచకమైంది. (చూ॥ 'రెడ్డి సంచిక'లో కుందూరి ఈశ్వరదత్తుగారి రెడ్డి పదోత్పత్తి వికాసం' అనే వ్యాసం) వేమనగారి జననకాలందాకా 'రట్టడి' అధికార సూచకమైన బిరుదు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులకు వుంది. ఉత్తరోత్తరా చతుర్థ కులజులకే పరిమితమైంది.

ఒకే కుదిటిలోంచి నాల్గుకులాలు :

వ్యవసాయమే వృత్తిగాగల ఇతర కులాలవారు తెలుగునాట ఉన్నారు. అంట, కమ్మ, తెలగ, వెలమ అనే నాలుగు శాఖలు ప్రధానమైనవి. ఈ నాలుగూ ఒక్క కుదుటిలోంచే వచ్చాయని కట్టుకథలో, గట్టి కథలో గాని జాతి పుట్టుకథలు ప్రచారంలోనికి వచ్చాయి. కాకతి ప్రతాపరుద్రుని భార్య చెవికమ్మ ఒకసారి కొల్లబోయిందట. దానిని గాలించి పట్టుకొని తీసుకురావడానికి నలుగురు కొడుకులో, నలుగురు శూరులో బయలుదేరారు. ఆ నలుగురే ఈ నాలుగు కులాల మూలపురుషులయ్యారట. ప్రసిద్ధ కావ్యకర్తలు ఈ కథల్లో ముఖ్యమైన సారాంశాన్ని తమ కృతిభర్తల వంశవర్ణనలోనికి ఎక్కించారు.

శ్రీనాథుడు తన భీమేశ్వర పురాణంలో ఇలా చెప్పాడు. విష్ణుమూల పాద పంకజం నుండి ఒక పావన వర్ణం ఉదయించింది. ఆ పుణ్యవంశం "నిఖిల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె, అందు బద్మనాయకులన, వెలమలన, గమ్మలన, సరిసర్లన, వంటసర్లన, బహు ప్రకార శాఖోపశాఖ భిన్నంబులైన మార్గంబుల... గోత్రంబు లెన్నియేనియు జగత్పవిత్రంబులై ...పంట దేసటి మహనీయంబు బాకనాటి దేశంబున భద్ర పీఠంబు నధివసించి...." (శ్రీనాథుడు భీమేశ్వర పురాణం, 1-32) ఉండేది. ఈ పంట దేసటి వంశాలనే రెడ్లని పిలుస్తారు.

శ్రీనాథునిలాంటి కవులు ఏమని వర్ణించినా వేమనగారు జనశ్రుతిలోవున్న చారిత్రక విషయాన్ని ఒక పద్యంలో చెప్పారు.

పాకనాటి రెడ్డి పరగ మూటారెడ్డి
యెలగు తోట పెద్ద యెర్రరెడ్డి
మొరకులందరు భువి హరు వొప్ప నిన్నంటి
ప్రతిభకెక్కిరట్టె పరగ వేమ (వేమన సూత్ర రత్నాకరం - 2485)

శ్రీనాథుని వర్ణన వల్లా, వేమనగారి పద్యంవల్లా పాక నాటి రెడ్లు ప్రభువులై పాలించారన్న విషయం రూఢయింది.

సాంఘికంగా పైకి వెళ్ళిన చతుర్థ కులజులు :

చతుర్థ కులజులు సాంఘికంగా పైకి వెళ్ళడమే మన దేశ చరిత్రలో ఎక్కువగా కనబడుతుంది. వర్ణాశ్రమ ధర్మాలను సిద్ధాంత రీత్యా తెలుగు వాళ్ళు దిగుమతి చేసుకొన్నా శిఖరాగ్రంలో బాపనయ్యలు, అట్టడుగున పంచములూ తప్ప మధ్యనున్న కులాలలో సాంఘికంగా ఉన్నత వలయం కొన్ని సందర్భాలలో కనబడుతుంది. వర్ణవ్యవస్థను మార్చలేనపుడు దానిలోనే ఉంటూ అంతస్తును పెంచుకొందుకి అందరూ ప్రయత్నిస్తారు. ఇది అనాదిగా హిందూ సంఘంలో జరుగుతున్నదే. రాచవారితోపాటు వెలమవారు, కమ్మవారు, రెడ్ల శాఖలు మండలాధిపతులు కావడం, మహారాజులు కావడం తెలుగు చరిత్రలో అందరికీ విశదమైన విషయమే. ప్రాచీన కాలంలో ఉత్తర భారతదేశంలోని 'సోషల్ మొబిలిటీ గురించి రొమిలా థాపర్ చేసిన పరిశోధన వంటిది మధ్యయుగాల తెలుగుదేశంలోని సాంఘిక చలనం గురించి ఎవరైనా చెస్తే బాగుండును. (Indian Society Historical Proceedings (In memory of D.D.Kosmbi) Indian council of Historical Research P P 95 - 123).

గ్రామాధికారులుగా, సైనికులుగా, వ్యవసాయదారులుగా జీవనాన్ని గడిపే చతుర్థ కులజుల గురించి సాహిత్యంలో వివరాలు దొరుకుతున్నా సేద్యాన్ని జీవనాధారంగా చేపట్టిన వారి గురించి మరింత ఎక్కువగా లభిస్తాయి. వీళ్ళ ఆచార వ్యవహారాలు, అలవాట్లు, కల కట్టు బొట్లు మొదలైన వాటిని క్రోడీకరించి విశ్లేషణ చేస్తే సంపూర్ణ సామాజిక జీవనం అవగాహన అవుతుంది. మన సాహిత్యంలో స్త్రీ వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. పైటలేని స్త్రీలను, పైటలు వేసుకున్నా వారు కుడి పైట వారని చెప్పే పద్యాలు లభిస్తున్నాయి. దీనివల్ల సాంఘిక చరిత్రలో ఒక ముఖ్యమైన విషయం విస్పష్టమవుతుంది.

కుడి, ఎడమ పైటలు:

పూర్వం కుడి ఎడమ పైటల పట్టింపులు చాలా ఉండేవి. వాలా ఏళ్ళ కిందట కుడి ఎడమ పైటల వారికి పోట్లాట జరిగి మద్రాసు హైకోర్టులో తీర్పు చేయించుకున్న సంగతి సురవరం ప్రతాపరెడ్డిగారు తమ ఆంధ్రుల సాంఘిక చరిత్ర (ద్వితీయ ముద్రణ, పుట 334) లో పేర్కొన్నారు.

ఈ కుడి ఎడమ పైటల పట్టింపుల గురించి బోధపడుటకు వాలంటే ఒకనాటి మన గ్రామీణ వ్యవస్థను తెలుసుకోవాలి. గ్రామంలోనైనా పూర్వం 'పన్నిద రాయగాళ్ళు ఉండేవాళ్ళు గ్రామంలో రైతు దగ్గర మొత్తం సంవత్సరానికి నిర్ణయించుకొన్న ప్రకారం కళ్ళెంలోని ధాన్యం తీసుకొని వివిధ వృత్తుల వాళ్ళను ఆయగాళ్ళంటారు. అకారాదిగా ఆయా వృత్తుల, కులాల వాళ్ళ జాబితాను చూడండి.

1.కంసాలి

2. కమ్మరి

3. కరణం
4. కుమ్మరి
5. చాకలి
6. తలారి
7. నేరడి
8. పురోహితుడు
9. మంగలి
10. మాదిగ
11. రెడ్డి
12. వడ్ల

ఈ పన్నెండుమంది గ్రామాధికారులు, గ్రామ సేవకుల కోసమే కాక రైతు ఇనాం ఆయగాళ్ళకోసం కూడా పంటను పండిస్తారు. దేవమాన్యం. రెడ్డి మాన్యం విడిగా ఉంటాయి. మరపతి జంగాలు, తమ్మిళవారూ, మేతిగొల్లలు, బోయవాళ్ళు, నేసేగమళ్ళు మొదలైనవారు గ్రామం మీద బతకవలసిన వారే.

ఎడమ చేతి కులాలు - కుడిచేతి కులాలు:

గ్రామాధికారులలో రెడ్డి, కరణం అధికులు. శాతవాహనుల కాలం నుంచి మన గడ్డపై గ్రామణులు' పెద్దలుగా ఉండేవారు. వస్తూత్పత్తి చేసేవాళ్ళూ, వ్యాపారాలు చేసేవాళ్ళు, వాటికి సంబంధించిన వ్యాపకాలవాళ్ళు స్వలాభాలను సంరక్షించుకోవాలంటే కలసికట్టుగా ఉండాలి. ఆర్థిక కారణాలవల్ల గ్రామాలలోని వివిధ వృత్తులవాళ్ళు ఎడమ చేతి కులాలుగా, కుడిచేతి కులాలుగా చీలారు. నేను ఇప్పటిదాకా సేకరించిన ఆకారాలను. బట్టి ఆ కులాల విభజన ఇలా ఉంటుంది. (C.S.Srinivasachari - The origin of the Right and Left Hand castes Divisions, Journal of Andhra Historica Research Society, Vol. IVPP77-85).

ఎడమ చేతి కులాలు:

1. కంచరి	6. బేడర్లు
2. కంసాలి	7. బేరి సెట్లు
3. కమ్మరి	8. వడ్రంగులు
4. కాసే	9. మాదిగలు
5. దేవాంగులు	

వీళ్ళుకాక ఇంకో 89 కులాలవాళ్ళు ఈ వర్గంలో ఉన్నారు. మొత్తం 98 జాతులవారు ఈ ఎడమచేతి వర్గంగా ఉండడానికి ఒప్పందం చేసుకొన్నారు.

కుడి చేతి కులాలు :

1. అద్దకం	9. జైనులు
2. ఓడుసు	10. పట్టుసాలెలు
3. ఓడ వడ్రంగులు	11. పద్మసాలెలు
4. కుమ్మరులు	12. పల్లకీ బోయీలు
5. కోమట్లు	13. మంగళ్ళు
6. గొల్లలు	14. మాలలు
7. చాకళ్ళు	15. యానాదులు
8. జాంద్రవాళ్ళు	16. రెడ్లు

ఈ వృత్తుల వాళ్ళే కాక భోగంవారు కూడా కుడిచేతి భోగంవారూ, ఎడమచేతి భాగంవారు అని రెండు తెగలుగా ఏర్పడ్డారు. బ్రాహ్మణులూ, సాతానులు మొదలైనవారు ఆటస్థులు. అయితే అధికార వర్గాన్నే బలపరుస్తారని భావించటం తప్పులేదు.

శాస్త్రీయ సామ్యవాదం నిరూపించిన వర్గకలహం అన్న సత్యం వర్గాలున్న ప్రతి సమాజంలోనూ ఏదో ఒక రూపంలో ఉంటుంది. కులాలలో ఉన్నతంగా సాంఘిక చలనం

సాధ్యమై వర్గాలు ఏర్పడతాయి. మానవులు పరిస్థితులవల్ల, బాల్యం నుండి పెరిగిన కుల వాతావరణం వల్ల కొన్ని స్వభావాలు సంతరించుకొంటారు. పరివర్తన చెందిన మానవులు నూతన పరిస్థితుల వల్లా వినూత్నమైన పెంపకం వల్లా ఏర్పడ తారన్నది సిద్ధాంతీకరించే టప్పుడు ఒక విషయం మరిచిపోకూడదు. మానవులే, పరిస్థితులను మరుస్తారు. దానికి ఆర్థిక విధానాలలో అంకురించే నూతన పరిణామాలే కారణం.

అధికారం చేజిక్కించుకొనడానికి "కులం" :


అధికారం చేతికి చిక్కించుకోవడానికి కులభేదాలను నిచ్చెనలా ఉపయోగించుకొనే వర్గాలు మాటల్లో సమానతను వల్లెవేస్తున్నా చేతల్లో అసమానతలనే శాశ్వతంగా ఉంచాలని ప్రయత్నిస్తాయి. 'కులం తక్కువ తనం' ఒక అర్హతగా ప్రకటించే వ్యవస్థలో దళితులు, పీడితులు, బడుగు పేదలు దానివల్ల లాభం పొందాలని చూడడంలో వింత ఏమీ లేదు. అయితే ఇది కంటి తుడుపేగాని, కడుపులోని చిచ్చును ఆర్పేసాధకం కాదని గుర్తించిన కష్టజీవులు కులాలకు అతీతమైన శ్రామిక వర్గంగా సంఘటితమవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. నూతన సాంఘిక వర్గాలలో నూతన ఉత్పత్తి శక్తులు తలెత్తుతాయి. ఆ నూతన సాంఘిక వర్గాలలోని సంఘర్షణే చరిత్ర పురోగమనానికి ప్రోద్బలం. స్వార్థపరశక్తుల వికృత యత్నమే కులతత్వం :

అయితే పురోభివృద్ధికి ఆటంకంగా ఈనాడు దేశంలో కులమత ద్వేషాలు అవరోధాలుగా ఎందుకున్నాయి? మానవుణ్ణి ఆలోచించగల జంతువు అని పూర్వం కొందరు నిర్వచించినా తమ స్వలాభాలను పరిరక్షించుకొనే స్వార్థపర రాజకీయవాదులు కులతత్వాలను రెచ్చగొట్టి మానవులను ఆలోచించలేని జంతువులుగా చేస్తున్న వికృత ప్రయత్నాలే కారణం. వీటిని వామపక్ష లౌకికవాదశక్తులు ఎదుర్కోవడం ప్రథమ కర్తవ్యం.

"భారతీయ సంస్కృతిపై ముద్ర వేసిన సంస్కృత రచన ఏదీ లేదా...... భగవద్గీత, పరస్పర విరుద్ధ విషయాల మధ్య సామరస్యం కుదిరించ జూసే భారతీయ సాంప్రదాయానికి అనుగుణంగా, గీత తీవ్ర వైరుధ్యాలను హాయిగా కలిపేస్తుంది. భక్తి అనే కొత్త సిద్ధాంతాన్ని బలంగా ప్రతిపాదించడం ద్వారానే 'గీత' విశేషంగా ఆదరణ పొందగలిగింది. దేవుడి గుణగణాలు ఎలాంటివైనా వాటిని ప్రశ్నించకుండా, నిర్నిబంధంగా విధేయత చూపడమే "గీత"లోని భక్తి సారాంశం, భూస్వామ్య భావజాలానికి ఇది సరిగ్గా అమరిపోయింది. మేస్త్రీకి అర్ధ భానిస, భూస్వామికి మేస్త్రీ, సామంతునికి భూస్వామి, రాజుకు సామంతుడు షరతులు లేని విధేయత చూపడం మీదే భూస్వామ్య సమాజం ఆధారపడింది."

మార్క్సిజం అధ్యయనం, శిక్షణ కమ్యూనిస్టు ఉద్యమానికి ఊపిరి

జె.వి.సత్యనారాయణమూర్తి (సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి)



ప్రపంచ రాజకీయాలతో పాటు, ఆయా దేశాల వర్తమాన రాజకీయాలను, మార్క్సిజం, లెనినిజాన్ని నిరంతరం అధ్యయనం చేయుట ద్వారా మాత్రమే కమ్యూనిస్టు ఉద్యమాన్ని సజీవంగా ఉంచగలుగుతాము. కార్మిక, కర్షక ఉద్యమాలకు మార్క్సిస్టు సిద్ధాంతం ఆయుధంగా ఉపయోగపడుతుంది. సోషలిస్టు విప్లవోద్యమాలకు చోదక శక్తిగా ఉంటుంది.

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతున్న 19వ శతాబ్ధంలో మార్క్స్, ఏంగెల్స్‌లు మార్క్సిజాన్ని ఆవిర్భవింపజేశారు. మొదటి, రెండవ ఇంటర్నేషనల్ స్థాపన ద్వారా ఆనాటి కార్మికోద్యమాలకు సైద్ధాంతిక ఆయుధాన్ని అందించారు. కమ్యూనిస్టు ప్రణాళిక (1848) రచన ద్వారా సోషలిస్టు విప్లవ సిద్ధాంతానికి నాంది పలికారు. పెట్టుబడిదారీ విధానం అత్యున్నత దశ, అంటే సామ్రాజ్యవాద దశలో (20వ శతాబ్దం) లెనిన్ నాయకత్వాన జరిగిన రష్యన్ అక్టోబరు సోషలిస్టు విప్లవం (1917) ప్రపంచంలో మొట్టమొదటగా రష్యాలో సోషలిజాన్ని స్థాపించి చరిత్ర సృష్టించారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వలస వ్యవస్థ కుప్పకూలింది. మావో నాయకత్వాన చైనాలో, హోచ్‌మన్ నాయకత్వాన వియత్నాంలో, ఫైడల్ కాస్ట్రో నాయకత్వాన క్యూబాలో సోషలిస్టు విప్లవాలు జయప్రదమయ్యాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియట్ రష్యా హిట్లర్ నాజిజాన్ని ఓడించిన తరువాత తూర్పు యూరప్ దేశాలలో సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. 1960 నాటికి ప్రపంచంలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థకు భిన్నంగా సోషలిస్టు వ్యవస్థ ఆవిర్భవించింది.

స్థూలంగా ఈ పరిణామ క్రమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో అవగాహన చేసుకోవలసిన అవసరం ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ రూపు రేఖలు మారిపోయాయి. వలస వ్యవస్థ సంకెళ్ళ నుండి విముక్తి పొందిన తరుణం స్వతంత్ర దేశాలు బూర్జువా ప్రజాస్వామిక రిపబ్లిక్‌లుగ అవతరించాయి. సోషలిస్టు దేశాలిచ్చిన సహాయంతో అనేక దేశాలు ప్రత్యేకించి భారతదేశం సామ్రాజ్యవాద వ్యతిరేక స్వతంత్ర ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకున్నాయి. ప్రతి కమ్యూనిస్టు పార్టీ ఆ దేశ స్థానిక పరిస్థితులు, విప్లవ దశ, వర్గశక్తుల పొందికను దృష్టిలో పెట్టుకొని సోషలిస్టు విప్లవ విజయానికి నూతన ఎత్తుగడలు, వ్యూహం రచించుకోవలసిన ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయి. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన కొమింటర్న్ (మూడవ ఇంటర్నేషనల్) రద్దయిన **తరువాత సోవియట్ యూనియన్** నాయకత్వంలో **1957, 1960, 1969 సంవత్సరాలలో** ప్రపంచ **దేశాల కమ్యూనిస్టు పార్టీల అంతర్జాతీయ** సమావేశాలు **జరిగాయి. కానీ 1964లో ప్రపంచ** వ్యాప్తంగా **సైద్ధాంతిక విభేదాలతో అనేక దేశాలలో** కమ్యూనిస్టు **పార్టీలు చీలిపోయాయి. ప్రత్యేకించి** ఆసియాలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టం జరిగింది.

అధికారంలో భాగస్వామిగ ఉన్న ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ సైనిక కుట్రకు బలికాగా, భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిట్టనిలువునా చీలిపోయింది వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమానికి తీవ్ర నష్టం జరిగింది. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య ఏర్పడిన విభేదాలతో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి కోలుకోలేని దెబ్బతగిలింది. చివరకు 70 సంవత్సరాలు అధికారంలో ఉన్న సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కుప్పకూలిపోగా సోవియట్ యూనియన్‌తో పాటు, తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలు పెట్టుబడిదారీ దేశాలుగా మారిపోయాయి ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు మితవాద, ఫాసిస్టు శక్తులు విజృంభించాయి. కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమాలు బలహీనపడ్డాయి.

అనేక దేశాలలో సామ్రాజ్యవాద అనుకూల, కార్పొరేట్ సంస్థలు, మీడియా వెన్నుదన్నుగా నిలిచిన మితవాద, ఫాసిస్టు శక్తుల రాజకీయంగా ఆధిపత్యం సాధించిన దశలో ప్రత్యేకంచి భారతదేశంలో మార్క్సిజాన్ని సృజనాత్మకంగా అన్వయించి కార్మిక, కర్షక ఉద్యమాలను పునరుజ్జీవింప జేయవలసిన అవసరం ఏర్పడింది. మారిన నూతన పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం, లెనినిజం సైద్ధాంతిక దృక్పథంతో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలి. కానీ ఇటీవల కాలంలో అధ్యయనం, శిక్షణ సైద్ధాంతిక చర్చలు కొరవడటంతో పార్టీ కార్యకర్తల్లో సైద్ధాంతిక అవగాహన తగ్గిపోయింది. మరోపక్క బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందుత్వ శక్తుల దాడులు పెరిగాయి. ప్రజల్లో ఉన్న దైవభక్తి, మత విశ్వాసాలను ఆధారం చేసుకొని హిందుత్వ భావజాలాన్ని విస్తరింపచేస్తున్నారు. ముస్లిం వ్యతిరేకతను ప్రాతిపదికగా చేసుకొని హిందూ మత రాజ్య స్థాపన కోసం సంఘ పరివార శక్తులు బరి తెగించి భౌతికంగా, రాజ్యాంగపరంగా, సైద్ధాంతికంగా లౌకిక, ప్రజాస్వామిక, వామపక్ష శక్తులపై దాడి చేస్తున్నారు.

ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగాలని స్పష్టం అవుతుంది. లౌకిక, ప్రజాస్వామిక సూత్రాలకు తూట్లు పొడిచి రాజ్యాంగ వ్యవస్థ

స్వభావాన్ని మార్చటానికి ఆర్ఎస్ఎస్ హిందుత్వవాదులు, మోడి, అమిత్‌షాల నాయకత్వంలోని బీజేపీ బరితెగించి పనిచేస్తున్నాయి. జాతీయవాదం పేరుతో ఎన్‌డీఏ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన వారికి ముస్లింలు, పాకిస్తాన్ అనుకూలురని ముద్ర వేస్తూ, ప్రాంతీయ పార్టీలను అదిరించి, బెదిరించి 370 ఆర్టికల్ రద్దు, ఎన్ఆర్‌సీ, పౌరచట్టం సవరణ తదితర అప్రజాస్వామిక హిందూ మతతత్వ అనుకూల చట్టాలను పార్లమెంట్‌లో నెగ్గించుకుంది. ముస్లింలకు పాకిస్తాన్‌తో పాటు అనేక దేశాలున్నాయని, హిందువులకు ఒక్క దేశం కూడా లేదని కేంద్ర మంత్రి గడ్కరి, ఎన్ఆర్‌సీకి, పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలను ఆపకపోతే, మరో గోద్రా ఘటనలు (2002లో గుజరాత్‌లో ముస్లిం ఊచకోత) జరుగుతాయని కర్ణాటకకు చెందిన మరో మంత్రి

ముస్లింలకు పాకిస్తాన్‌తో పాటు అనేక దేశాలున్నాయని, హిందువులకు ఒక్క దేశం కూడా లేదని కేంద్ర మంత్రి గడ్కరి, ఎన్ఆర్‌సీకి, పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలను ఆపకపోతే, మరో గోద్రా ఘటనలు (2002లో గుజరాత్‌లో ముస్లిం ఊచకోత) జరుగుతాయని కర్ణాటకకు చెందిన మరో మంత్రి హెచ్చరించారంటే హిందూమతతత్వ ఉన్మాదులు ఎంతకైనా తెగించగలరన్న విషయం స్పష్టం. రాజ్య యంత్రాంగాన్ని ఉపయోగించుకొని స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి భిన్నంగా, రాజ్యాంగ మౌలిక సూత్రాలను కాలరాసి ముస్లిం వ్యతిరేక, మెజారిటీ ప్రజలకు అనుకూలంగా హిందు రాజ్య స్థాపన కోసం సంఘ పరివార్ శక్తుల దుష్ట యత్నాలను అడ్డుకోవలసిన సమయమొచ్చింది. కమ్యూనిస్టు పార్టీ సభ్యులను, కార్యకర్తలను సైద్ధాంతికంగా నిర్మాణయుతంగా బలోపేతం చేసుకుంటే తప్ప ఈ లక్ష్యం నెరవేరదు.

హెచ్చరించారంటే హిందూమతతత్వ ఉన్మాదులు ఎంతకైనా తెగించగలరన్న విషయం స్పష్టం. రాజ్య యంత్రాంగాన్ని ఉపయోగించుకొని స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి భిన్నంగా, రాజ్యాంగ మౌలిక సూత్రాలను కాలరాసి ముస్లిం వ్యతిరేక, మెజారిటీ ప్రజలకు అనుకూలంగా హిందు రాజ్య స్థాపన కోసం సంఘ పరివార్ శక్తుల దుష్ట యత్నాలను అడ్డుకోవలసిన సమయమొచ్చింది. కమ్యూనిస్టు పార్టీ సభ్యులను, కార్యకర్తలను సైద్ధాంతికంగా నిర్మాణయుతంగా బలోపేతం చేసుకుంటే తప్ప ఈ లక్ష్యం నెరవేరదు.

ఈ ప్రమాదాన్ని గుర్తించిన కమ్యూనిస్టు పార్టీ 23 రాష్ట్ర మహాసభ (కడప) "పార్టీ సభ్యులలో సైద్ధాంతిక రాజకీయ స్థాయి తీవ్రంగా కొరవడింది. మనం జరుగుతున్న శిక్షణా తరగతులు అవసరానికి తగినంతగా చాలడం లేదు. పార్టీ సభ్యులకు శిక్షణ జరిపే అంశంలో రాష్ట్ర నాయకత్వం ఎంతో దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. సైద్ధాంతిక కృషి నిరంతర కృషిగా ఉండాలి" అని హెచ్చరించింది.

ఈ కర్తవ్య నిర్వహణలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పార్టీ శ్రేణుల్లో సైద్ధాంతిక స్థాయిని పెంచడానికి కృషి చేస్తున్నది. ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణా విడివడిన తరువాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి రాష్ట్ర ఎడ్యుకేషన్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి రాజకీయ శిక్షణకవసరమైన ప్రాతిపదికను ఏర్పరుచుకున్నది. మూడు రోజులు, ఐదు రోజులుకు అవసరమైన పాఠ్యాంశాలను రూపొందించుకొని రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించుట జరుగుచున్నది. ప్రధానంగా 1. మార్క్సిజం అంటే ఏమిటి, 2. సమాజ పరిణామ క్రమం 3. రాజకీయ అర్థశాస్త్రం, దోపిడీ, 4. మార్క్సిస్టు తత్వశాస్త్రం, 5. ప్రపంచీకరణ – దాని పర్యవసానాలు, 6. కులం – వర్గం, సామాజిక న్యాయం, వర్గ పోరాటం, 7. భారతదేశంలో మతతత్వ ధోరణులు, 8. సోషలిజం అంటే ఏమిటి, 9. భారతదేశ సంస్కృతి–చరిత్ర, 10. భారతదేశ స్వాతంత్ర ఉద్యమం – వివిధ స్రవంతులు – కమ్యూనిస్టు పార్టీ పాత్ర, 11. కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకత, 12. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, 13. ప్రజా సంఘాల నిర్మాణం- వాటి పని విధానం, 14. కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం తదితర అంశాలపై సిలబస్‌ను రూపొందించుకొని బోధించడం జరుగుతున్నది.

2018లో వివిధ జిల్లాల్లో ప్రాథమిక స్థాయిలో 3 రోజుల పాఠశాలలు జరిగాయి. కారణం ఏదైనా దీర్ఘకాలంగా సైద్ధాంతిక శిక్షణా తరగతులు లేనందువల్ల కొత్తగా వచ్చిన పార్టీ సభ్యులకు ప్రాథమిక స్థాయిలో శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది. జిల్లా పార్టీలలో నిర్లిప్తత చోటు చేసుకున్నందున కొన్ని జిల్లాల్లో స్పందన ఎక్కువగా కొన్ని జిల్లాలలో తక్కువగా ఉన్నది.

2019లో రాష్ట్ర పార్టీ చొరవ ఫలితంగా వేసవి శిక్షణా శిబిరాలు ఎక్కువగానే జరిగాయి. ఒకటి, రెండు జిల్లాలలో నామమాత్రంగా జరుగగా ఎక్కువ జిల్లాలతో బాగానే జరిగాయి. ఐదు రోజుల రాజకీయ శిక్షణా శిబిరాలకు జిల్లా నాయకత్వాలు విముఖత చూపినప్పటికీ విద్యావిభాగం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ప్రయత్నం వలన ఐదు రోజుల శిక్షణా శిబిరాలకు అన్ని జిల్లాలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ విషయంలో చిత్తూరు జిల్లా ఆదర్శాన్ని నెలకొల్పింది. ఎంపిక చేసిన జిల్లా పార్టీ సభ్యులు, యువజన, విద్యార్థి జిల్లా బాధ్యులతో 10 రోజుల పాటు రాజకీయ పాఠశాలను నడిపారు. ఒకరో ఇద్దరో తప్ప ప్రతి ఒక్కరు 10 రోజుల పాటు పాఠశాలలో పాల్గొనడం అభినందనీయం. అదే విధంగా గుంటూరు జిల్లాది మరో

అనుభవం. జిల్లా కమిటి రెండు లేదా మూడు నియోజకవర్గాల పార్టీ సభ్యులు, మండల బాధ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. మొత్తం మీద 2019లో రెండు, మూడు జిల్లాలను మినహాయించి మిగిలిన జిల్లాలలో పార్టీ సభ్యులకు, బాధ్యులకు మూడు రోజుల పాటు రాజకీయ, సైద్ధాంతిక, పార్టీ నిర్మాణంపై బోధించడం జరిగింది. వాటితో పాటు మహిళా, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, ట్రేడ్ యూనియన్ సంఘాల పాఠశాలలు ఉత్తేజకరంగా జరిగాయి. ప్రత్యేకించి తిరుపతిలో జరిగిన మహిళా సమాఖ్య పాఠశాల క్రమశిక్షణతో పాటు ఉత్సాహపూరితంగా జరిగింది.

గత రెండు సంవత్సరాలుగా వచ్చిన అనుభవం రీత్యా, ప్రస్తుత దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితుల దృష్ట్యా వివిధ స్థాయిల్లో విస్తృతంగా

> **కాని పెట్టుబడిదారీ విధానాలకు ప్రత్యామ్నాయం సోషలిజమనే దాంట్లో సందేహం లేదు. నేడు నయా ఉదారవాద విధానాల ఫలితంగా నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు తాండవిస్తున్నాయి. వీటికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో యువకులు, విద్యార్థులు, శ్రమజీవులు సమరశీల ఉద్యమాలలో వస్తున్నారు. చిలీ, ఇండోనేషియా లాంటి చోట్ల పోలీసుల కాల్పుల్లో అనేక మంది మరణించారు. ప్రస్తుతం ఎన్ఆర్సీకి, పౌరసత్వ సవరణ బిల్లు, జేఎన్‌యుల్లో ఫీజులు పెంపకం తదితర సమస్యలపై దేశ వ్యాప్తంగా విద్యార్థులు వీధుల్లోకి వచ్చి పోరాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల నుండి పక్కదారి పట్టించడానికి ముస్లిం వ్యతిరేకతను పెంచి సామాజికంగా ముస్లిం, హిందువులుగా విభజించడానికి బీజేపీ చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమం వచ్చింది. ఈ అనుభవాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని మార్క్సిజం - లెనినిజంపై సైద్ధాంతిక అభ్యసనను కొనసాగిస్తూ నూతన తరానికి సైద్ధాంతిక రాజకీయ చైతన్యాన్ని పెంపొందించవలసిన బాధ్యత పార్టీపై ఉన్నది.**

రాజకీయ పాఠశాలలు నిర్వహించాలని పార్టీ సభ్యులు, నాయకులు, ప్రజా సంఘాల బాధ్యుల్లో సైద్ధాంతిక చైతన్యాన్ని పెంచాలని 2019 డిసెంబరు 21, 22 తేదీల్లో గుంటూరులో జరిగిన పార్టీ రాష్ట్ర సమితి సమావేశంలో నిర్ణయించింది. వీటితో పాటు ఎంపిక చేసిన పార్టీ సభ్యులకు 10 రోజుల పాటు రాజకీయ తరగతులు నిర్వహించడానికి పూనుకోవాలని రాష్ట్ర సమితి తెలిపింది.

కాని మౌలిక సమస్య ఉపాధ్యాయుల కొరత. పాత [illegible] స్థానంలోనూ తన తరం రాకపోవడం, సైద్ధాంతిక పరంగా [illegible] ఈ సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. అయినప్పటికీ ఈ [illegible] అధిగమించడానికి గత సంవత్సరం అక్టోబరులో చీరాలలో ఉపాధ్యాయ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. కాని [illegible] సక్రమంగా స్పందించకపోవడంతో పరిమిత సంఖ్యలో [illegible] జరిగింది. తిరిగి ఫిబ్రవరి 2020లో మరోసారి ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని నిర్వహించుటకు ప్రయత్నాలు జరుగుచున్నాయి.

వాస్తవానికి నేడు జాతీయ, రాష్ట్ర స్థాయిలో కమ్యూనిస్టు [illegible] ప్రభావం బలహీనంగా ఉన్న విషయాన్ని కాదనలేము. కాని పెట్టుబడిదారీ విధానాలకు ప్రత్యామ్నాయం సోషలిజమనే దాంట్లో సందేహం లేదు. నేడు నయా ఉదారవాద విధానాల ఫలితంగా నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు తాండవిస్తున్నాయి. వీటికి వ్యతిరేకంగా [illegible] వ్యాప్తంగా అనేక దేశాల్లో యువకులు, విద్యార్థులు, శ్రమజీవులు సమరశీల ఉద్యమాలలో వస్తున్నారు. చిలీ, ఇండోనేషియా లాంటి చోట్ల [illegible] కాల్పుల్లో అనేక మంది మరణించారు. ప్రస్తుతం ఎన్ఆర్సీకి [illegible] సవరణ బిల్లు, జేఎన్‌యుల్లో ఫీజులు పెంపకం తదితర [illegible] దేశ వ్యాప్తంగా విద్యార్థులు వీధుల్లోకి వచ్చి పోరాడారు. [illegible] ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల నుండి పక్కదారి పట్టించడానికి ముస్లిం వ్యతిరేకతను పెంచి సామాజికంగా ముస్లిం, హిందువులుగా విభజించడానికి బీజేపీ చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా విద్యార్థి [illegible] వచ్చింది. ఈ అనుభవాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని మార్క్సిజం లెనినిజంపై సైద్ధాంతిక అభ్యసనను కొనసాగిస్తూ నూతన తరానికి సైద్ధాంతిక రాజకీయ చైతన్యాన్ని పెంపొందించవలసిన బాధ్యత [illegible] ఉన్నది. దీనిని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకుపోవటంలో [illegible] జిల్లా పార్టీలు స్పందించాలి.

అదే విధంగా మనదేశంలో ప్రజాతంత్ర విప్లవాన్ని [illegible] సోషలిస్టు విప్లవాన్ని సాధించాలని పార్టీ కార్యక్రమం [illegible] లక్ష్య సాధనలో ఫ్యూడల్ వ్యతిరేక, సామ్రాజ్యవాద [illegible] గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేక ఉద్యమాలను ముందుకు తీసుకుపోవాలి. [illegible] రైతాంగ, ప్రగతిశీల ప్రజాతంత్ర లౌకిక మేధావి వర్గం [illegible] తసాధించాలి. దీనికి నేడు దేశంలోనూ, ప్రపంచంలో [illegible] రాజకీయ పరిణామాలకు అనుకూలంగా రాజకీయ, సైద్ధాంతిక [illegible] పెంచుకోవాలి. నూతన మార్పులకు అనుగుణంగా [illegible] అన్వయింపజేసుకోవాలి.

సంస్థాగతంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలి. [illegible] ఆర్ఎస్ఎస్, హిందూత్వ పరివార విసురుతున్న సవాళ్ళను [illegible] మతతత్వవాదుల ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే కమ్యూనిస్టు పార్టీ సన్నద్ధంగా ఉండాలి.

యుద్ధోన్మాదులతో మోడీ చెలిమి

స్వేతా చౌదరి





పక్షులు గుంపుగా కలిసి ఎగిరిపోతాయి. భారతదేశ ప్రధాని మోడీ , ప్రపంచంలో పేరు గడించిన యుద్ధోన్మాదుల మధ్య వర్ధిల్లుతున్న స్నేహంబంధాన్ని గురించి వర్ణించుటకు ఇంతకంటే మరోమార్గంలేదు.

వేలాది మంది పాలస్తీనీయుల హత్యకు, వాళ్ళ స్వంతదేశం నుండి వాళ్ళను వెళ్ళగొట్టుటకు కారకుడైన యుద్ధోన్మాది ఇజ్రాయిల్ జాత్యహంకార ప్రధాని బెంజ్‌మెన్ నెతన్యాహూకు గత సంవత్సరం ఘనమైన స్వాగత సత్కారాలు జేశాడు. ఎమెన్‌లో దీర్ఘకాలంగా యుద్ధంచేస్తూ ఆదేశ ప్రజలను ఊచకోత కోస్తున్న, ఆధునిక చరిత్రలో మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తున్న కరుడుగట్టిన నియంత సౌదీ అరేబియా రాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌కు ఈ సంవత్సరం ప్రారంభంలో ఆలింగనంతో స్వాగతం పలికాడు. అదేవిధంగా ఇరాన్‌తో యుద్ధానికి కాలుదువ్వుతున్న ట్రంప్ యుద్ధోన్మాద శ్రేణుల్లో కీలకవ్యక్తి మైక్ పాంపియోకు ఎలాంటి సంకోచం లేకుండా అతిథి మర్యాదలు జేశాడు.

ఇటీవల ఇరాక్ విధ్వంసకర యుద్ధానికి మూలకారకుడు బ్రిటీష్ మాజీ ప్రధాని టోనీ బ్లెయర్‌కు క్షమార్హంకాని విధంగా రెడ్ కార్పెట్ పరిచాడు. మోడీతోపాటు యుద్ధం, ధనదాహం కలిగిన రాజకీయ నాయకులు ఇంటర్‌నేషనల్ కౌన్సిల్ మీటింగ్‌లో జెపి మోర్గాన్‌తో కలిసి పాల్గొన్నారు. శాంతి కాముకుడుగా పెట్టుబడిపెట్టే బ్యాంక్ అధిపతిగా మోర్గాన్ ఆధునిక యుద్ధోన్మాదులను ఒకచోటికి చేర్చడం జుగుప్సకలిగించింది.

గత శతాబ్దకాలంగా యుద్ధ ప్రాతిపదిక ఆర్థిక వ్యవస్థలో మనం నివసిస్తున్నాము. మిలిటరీ పారిశ్రామిక సంస్థలకు పెట్టుబడులు పెట్టి జె.పి. మోర్గాన్ బ్యాంక్ లాభాలను మూటగట్టుకుంటున్నది. టెర్రరిజంపై యుద్ధం పేరుతో దురాక్రమణ పూరితులైన బ్లైర్, బుష్‌లు వారి విదేశాంగ, జాతీయ విధానాల ద్వారా నయా ఉదారవాద అజెండాను ముందుకు తీసుకొచ్చారు.

అణ్వాయుధాలు సైనిక సామాగ్రి తయారుచేసే వారి నుండి డబ్బు చెలామణి కావడానికి, వారికి పెట్టుబడి సౌకర్యాలు కలిగించుటలో బ్యాంకులు కీలక పాత్రవహిస్తున్నాయి. బ్యాంకులు ఇచ్చే పెట్టుబడిని ఉపయోగించుకొని మిలటరీ పారిశ్రామిక సముదాయం తుపాకులు, యుద్ధవిమానాలు, ట్యాంకులు, బాంబులు తదితర యుద్ధసామాగ్రి తయారు చేస్తున్నారు.

జనవరి 2014 నుండి అక్టోబరు 2017 వరకు అణు ఉత్పత్తిచేసే అగ్రస్థానంలో ఉన్న 20 సంంస్థలు బిఎఇ, లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్, సెరకోలాంటి సంస్థలకు 329 ద్రవ్య సంస్థలు పెట్టుబడులు పెట్టినట్లు నోబుల్ శాంతి బహుమతిని సాధించుకున్న ,అణ్వాయుధాలను నిషేదించాలని ప్రచారం చేస్తున్న అంతర్జాతీయసంస్థ (ఐసిఎఎన్) నివేదికను విడుదలచేసింది. మిలటరీ పారిశ్రామిక సముదాయంపై క్షేత్రస్థాయిలో ద్రవ్యసంస్థల యొక్కపట్టు ఏ మేరకు ఉన్నదో ఈ నివేదిక స్పష్టంచేస్తున్నది. ఏ విధంగా, ఎందుకు సైనిక వాదాన్ని ముందుకు తీసుకవెళుతున్నారో దీనిని బట్టి అర్థమవుతున్నది.

భారతదేశంలో జరిగిన ఈ సమావేశంలో బ్లైర్‌తోపాటు ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అనేక యుద్ధాలను ప్రేరేపించిన యుద్ధోన్మాది, 1969లో కాంబోడియాలో కార్పెట్ బాంబులను కురిపించిన యుద్ధ పిపాసి, బంగ్లాదేశ్‌లో 1971లో జాత్యహంకార దాడులకు పాకిస్తాన్‌ను ప్రేరేపించిన వ్యక్తి (ఆ దాడుల్లో 3,00,000 మంది హిందువులు హత్యగావింపబడ్డారు), 1976-83 మధ్య శాంతియుత ప్రదర్శనలను క్రూరాతి క్రూరంగా అణచి వేసిన అర్జెంటైనా నియంతలకు సహాయం చేసిన కీసింజర్ కూడా హాజరయాడు.

అతనితోపాటు జార్జి డబ్ల్యు బుష్ యొక్క జాతీయ భద్రతా సలహాదారు, ఇరాక్‌ను ఆక్రమించడానికి ఇరాక్‌తో రెండవ యుద్ధానికి అమెరికాను ప్రేరేపించిన కండోలెజ్ రైస్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ యుద్ధాలకు పర్యవేక్షకుడు, బుష్ పాలక వర్గసభ్యుడు, మాజీ రక్షణ కార్యదర్శి రాబర్ట్‌గేట్స్ కూడా హాజరయ్యారు.

జాతీయ ప్రయోజనాలు, జాతీయ భద్రత పేరుతో బ్లైర్‌తో సహా ఆముగ్గురు అమెరికాను, బ్రిటన్‌ను యుద్ధ రంగంలోకి దించారు. వారి యుద్ధనేరాల భాగస్వామ్యాన్ని మోడీ పూర్తిగా ఉపేక్షించడంలో ఆశ్చర్యం లేదు. ఇటీవల కాశ్మీరీలను విభజించడంతో సహా భారతదేశంలోనూ, భారతదేశ ఉపఖండంలోను మతవిభజనలను సృష్టించడం,హింసాత్మక చర్యలను ప్రోత్సహించడంలాంటి చరిత్ర మోడీకున్నది.

యుద్ధాల తీవ్రత ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెడుతున్నది. నిరాయుధుడైన సామాన్యమానవుని భద్రత, రక్షణ మానవ విధ్వంస ఆయుధాలున్న యుద్ధోన్మాదుల చేతిలోపడనీయరాదు. యుద్ధ ఉపకరణాల పునర్నిర్మాణం, ప్రపంచంలో శాంతి స్థాపన శాశ్వతంగా జరగాలంటే కార్మికవర్గ విప్లవం రావలసిన అవసరంఉంది. ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితులు పోయినా సామ్రాజ్యవాద దేశాలు, నాటో సభ్యదేశాలు విదేశాలలో సైనిక కేంద్రాల ఏర్పాటును, నాటోవిస్తరణను కొనసాగిస్తున్నాయి. వెనుకబడిన, అభివృద్ధి చెందుచున్న దేశాల సహజవనరులను దోచుకోవ డానికి స్థానిక యుద్ధాలను రెచ్చగొడుతున్నాయి. దీనికి ఇరాక్, ఎమెన్, ఆఫ్ఘనిస్థాన్ అంతర్యుద్ధాలె సాక్ష్యం. వాటితో పాటు ప్రపంచాధిపత్యానికి చైనాపై అమెరికా వాణిజ్య యుద్ధం ప్రకటించి ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని సృష్టిస్తున్నది. రష్యా చుట్టూ నాటో స్థావరాలను ఏప్పాటు చేసి ఉద్రిక్తతలను పెంచుతున్నది. లాటిన్ అమెరికాలో అమెరికా అనుకూల శక్తులను రెచ్చగొట్టి చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చే కుట్రలను పన్నుతున్నది.

ప్రపంచంలోని ఉన్నత నాయకులతో జరిగిన సమావేశాల గురించి "ట్వీట్" లను పెట్టే విధంగానే టోనీబ్లైయిర్ తో ఉన్నత స్థాయిలో చర్చలు జరిగాయి. అతను దేశానికి గొప్ప సేవలందించాడు. ప్రపంచ సమస్యలపై దూరదృష్టి కలిగిన వ్యక్తి అని చెప్పాడు. చిల్‌కాట్ రిపోర్ట్ కాపీని, ఇటీవల విడుదలైన అధికారిక రహస్య డాక్యుమెంట్‌లను తప్పనిసరిగా మోడీ కార్యాలయం చదవాలి. అబద్ధాలతో చట్టవిరుద్ధంగా బ్రిటన్‌ను యుద్ధంలోకి దించిన ఘనచరిత్ర టోనీబ్లైయిర్ కున్నది. మధ్యాసియాలో సర్వనాశనాన్ని సృష్టించాడు. లక్షలాది మంది ఇరాకీల ఊచకోతకు కారకుడు బ్లైర్. సామాజిక న్యాయాన్ని, శాంతి, మానవ హక్కులను కాలరాసిన యుద్ధపిపాసి. టెర్రరిజం పేరుతో 18 సంవత్సరాలుగా సాగుతున్న విఫలయత్నంలో అమాయకులు, సైనికులు వేలమంది మరణాలను, లక్షలమంది బాధితులను మరచి యుద్ధోన్మాదులకు ఆడంబరంగా, వైభవంగా స్వాగత సత్కారాలు చేయడం మోడీ నైజాన్ని తెలియజేస్తున్నది. దౌత్యం, అంతర్జాతీయ వ్యాపారం, ఆర్థిక సంక్షోభం కార్యక్రమాల పేరుతో జరిగే ఇటువంటి వేదికలు యుద్ధనేరస్థులు, బ్యాంకింగ్ ఉన్నతాధికారులు ఆయుధ ఒప్పందాలు, భవిష్యత్ యుద్ధాల రూపకల్పనకు, యుద్ధసామాగ్రిని అమ్ముకోవడానికి ఉపయోగపడతాయి.

ప్రపంచంలో ఆయుధ దిగుమతుల్లో భారతదేశం రెండవది. అమెరికా, ఇజ్రాయిల్, సౌదీఅరేబియాల నుండి పెద్ద మొత్తాలలో ఆయుధాలు దిగుమతి చేసుకుంటుంది. భారతదేశ విదేశాంగ విధానం పశ్చిమ దేశాలవైపు చూపుతున్నది. మధ్యాసియా భౌగోళిక రాజకీయాలలో భారతదేశం పాత్ర ఇంధన భద్రతకు అతీతంగా ఉన్నది

బహుళస్థాయిలో చైనా భారతదేశానికి వ్యూహాత్మక సవాలును విసురుతున్నది. ప్రధానంగా పశ్చిమదేశాల అనుకూల విధానాల చైనా పాకిస్థాన్‌కు అనుకూలమని, సైనిక బెదిరింపులు వస్తాయని ఆరోపణలు ఎదురవుతున్నాయి. చైనా నుండి ఎదురవుతున్న సైనిక బెదిరింపులు ఆర్థికవిధానాలను ఎదుర్కోవడానికి అమెరికా, బ్రిటన్‌లతో ప్రత్యేక సంబంధాలు ఏర్పరచుకోవడమే మార్గమన్న భావన ఏర్పడింది ఇజ్రాయిల్, సౌదీఅరేబియాలతో ప్రాంతీయ భాగస్వామ్యం మంచిమార్గంగా కనపిస్తున్నది.. చైనా ఆర్థికాభివృద్ధి ప్రభావాన్ని అదుపులో ఉంచడానికి సైన్యాన్ని ఉపయోగించడం మాత్రమే ఆచరణీయమైన మార్గంగా. ఈసైనిక వాంఛలు నెరవేర్చుకోవడానికి పెట్టుబడి పెట్టే బాంకింగ్ ఉన్నతవర్గాలు నిజమైన స్నేహితులు.

యుద్ధాల తీవ్రత ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెడుతున్నది. నిరాయుధుడైన సామాన్యమానవుని భద్రత, రక్షణ మానవ విధ్వంస ఆయుధాలున్న యుద్ధోన్మాదుల చేతిలోపడనీయరాదు. యుద్ధ ఉపకరణాల పునర్నిర్మాణం,ప్రపంచంలో శాంతి స్థాపన శాశ్వతంగా జరగాలంటే కార్మికవర్గ విప్లవం రావలసిన అవసరంఉంది. ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితులు పోయినా సామ్రాజ్యవాద దేశాలు, నాటో సభ్యదేశాలు విదేశాలలో సైనిక కేంద్రాల ఏర్పాటును, నాటోవిస్తరణను కొనసాగిస్తున్నాయి. వెనుకబడిన అభివృద్ధిచెందుచున్న దేశాల సహజవనరులను దోచుకోవడానికి స్థానిక యుద్ధాలను రెచ్చగొడుతున్నాయి. దీనికి ఇరాక్,ఎమెన్,ఆఫ్ఘనిస్థాన్ అంతర్యుద్ధాలె సాక్ష్యం.వాటితోపాటు ప్రపంచాధిపత్యానికి చైనాపై అమెరికా వాణిజ్య యుద్ధం ప్రకటించి ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని సృష్టిస్తున్నది. రష్యాచుట్టూ నాటో స్థావరాలను ఏప్పాటు చేసి ఉద్రిక్తతలను పెంచుతున్నది. లాటిన్ అమెరికాలో అమెరికా అనుకూల శక్తులను రెచ్చగొట్టి చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చే కుట్రలను పన్నుతున్నది. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో రష్యా, చైనా, భారత్ ఆసియాలో అమెరికా ఆధిపత్యానికి గండి కొట్టడానికి, ఉద్రిక్తతలను రూపుమాపడానికి మధ్యప్రాచ్యంలో అంతర్యుద్ధాలను అంతంచేయడానికి ప్రపంచ శాంతి కాపాడటానికి ఏకం కావలసిన అవసరం ఉంది. కానీ వెంట యుద్ధోన్మాదులతో చేతులు కలపడం తీవ్రపరిణామాలకు దారితీస్తుంది

ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ ఆత్మపరిశీలన

డాక్టర్ దేవరాజు మహారాజు

2004లో ఆర్.ఎస్.ఎస్ సంస్థలో ముఖ్య శిక్షక్‌గా చేరిన పోరెడ్డి విజయ శంకర్‌రెడ్డి మండల శారీరక్‌గా, మండల ప్రచారక్‌గా, నగర ప్రచారక్‌గా నిర్విరామంగా కృషి చేసి 2007లో మూడు మండలాలకు ప్రచారక్ అయ్యారు. పరకాల, భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నిజామాబాద్‌లలో ప్రచారక్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోవడం వల్ల 2014లో ఈయన కాశ్మీర్ పరిరక్షణా సమితి తెలంగాణ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఆర్టికల్ 370 తొలగించాలని ఏర్పాటు చేసిన సమితి ఇది. అదే సంవత్సరం వరంగల్ జిల్లా ఎన్నికల కో ఆర్డినేటర్ అయ్యారు. 2016లో బీజేపీ అనుబంధంగా కళాశాల విద్యార్థుల ప్రముఖ్ అయ్యారు. దేశభక్తి పేరుతో సంస్థ చేస్తున్న దురాగతాల్ని చూడలేక, తను కూడా అందులో నిస్సహాయంగా ఓ భాగమైపోయానని, గ్రహించుకోవడం వల్ల, ఆయనలో అంతర్మధనం, ఆత్మపరిశీలన ప్రారంభమైంది. ఒక దశాబ్దానికి పైగా తను ప్రత్యక్షంగా చూసిన సంస్థ కార్యకలాపాల్లోని అనైతికత, దుర్మార్గం ఇంకా భరించలేక విజయశంకర్ రెడ్డి 2018లో సంస్థతో విభేదించి బయటకు వచ్చారు. సంస్థ విధానాలు నచ్చకపోవడమన్నది అంతకు ముందు నుండే ఉంటూ ఉండడం, తనలో ప్రశ్నించే తత్వం పెరిగిపోవడం, సంస్థలోని వ్యక్తులు దేనికీ సమాధానం చెప్పే పరిస్థితి లేకపోవడం వల్ల ఆయనకు ఇక బయటపడక తప్పలేదు. వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, దేశభక్తి లాంటి మాటలతో జనాన్ని నమ్మించి, బుట్టలో వేసుకుని, వారితో అందుకు వ్యతిరేకమైన పనులు చేయిస్తున్నారని ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకున్న పోరెడ్డి, సంస్థ నుండి బయటికి రావడమే కాదు, అందులో తను చూసిన అఘాయిత్యాలను జనానికి తెలియజెప్పడం తన బాధ్యత అని కూడా అనుకున్నారు.

ఆర్.ఎస్.ఎస్ ప్రచారక్‌గా పన్నెండేళ్ళు పనిచేసి, ఆత్మావలోకనం చేసుకుని బయటికి రావడంతో పాటు, ఆ సంస్థతో ధర్మ యుద్ధానికి దిగిన వ్యక్తి పోరెడ్డి విజయశంకర్ రెడ్డి "దేశభక్తి ముసుగులో" అనే శీర్షికతో ఒక పుస్తకం ప్రకటించారు. దాన్ని సంఘ మిత్ర ప్రచురణలు – కడప జిల్లా వారు నవంబరు 2018లో ప్రచురించారు. ఆర్.ఎస్.ఎస్ ట్రాప్‌లో పడి ఎవరూ మోసపోకూడదని, అందులో పని చేస్తున్న వారు కూడా తనలాగా కళ్ళు తెరచి, అందులోంచి బయటికి రావాలన్న ఉద్దేశంతో ఆయన ఆ పిలుపునిచ్చారు. తను రాసిన పుస్తకంలో ఏ విషయం మీదైనా ఎవరికైనా అభ్యంతరాలుంటే తనకు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని, తను అన్నింటికీ ఆధారాలు చూపగలనని ఎంతో ఆత్మ విశ్వాసం ప్రకటించారు. ప్రతిభ పట్టుదల గల విద్యార్థుల్ని, యువకుల్ని వారు ఆకర్షిస్తారని, వ్యక్తిత్వ వికాసం పేరుతో మతోన్మాదం బోధించి ఉన్మాదులుగా తీర్చిదిద్దుతారని – అందువల్ల యువకులు అప్రమత్తంగా ఉండాలనీ ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశ సమగ్రతకు భంగం కలిగించే వారని, వారిని అంతం చేయడం ఒక పవిత్ర దైవ కార్యమని శిక్షణా కార్యక్రమాల్లో నూరిపోస్తారని, ఆయన తన అనుభవాలు పంచుకున్నారు. భారతీయ తత్త్వమేమిటో కనీసమైన అవగాహన పెంచుకోకుండా మత ద్వేషం రెచ్చగొట్టడమే వారు తమ ధ్యేయంగా చేసుకున్నారని శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్.ఎస్.ఎస్ – దేశ భక్తి సంస్థ ఏ మాత్రం కాదని, అదొక దేశ ద్రోహం సంస్థ అని ఆయన ప్రకటించారు.

శిక్షణా కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ వారి రోజు వారీ దినచర్య ఎలా ఉంటుందన్నది గంటలు నిముషాలతో సహా శంకర్‌రెడ్డి వివరంగా నమోదు చేశారు. ఉదయం 4.45కు మేల్కొలుపు ఉంటే, కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత 'ఏకాత్మతాసూత్రం' శ్లోక పఠనం ఉంటుంది. ధృతు వ్యాయామం, సూర్య నమస్కారం వగైరా ఉంటాయి. కొన్ని కార్యక్రమాలకు గీత్, సుభాషితం, అమృత వచనం.. వంటి అందమైన శీర్షికలుంటాయి. అయితే అందులో "గజ్జల మలారే, గజ్జెల మలారే – బాంబు పెట్టి లేపుతాం కొడుకో – బాబ్రీ మసీదు" వంటి పాటలు పాడేవారు. అందరూ అందులో తప్పనిసరిగా గొంతు కలపాల్సిందే! ఆ తర్వాత ఉదయం 5.50 నుండి 7.50 మధ్య రెండు గంటల సేపు కరాటే, కర్రసాము వగైరా చేయిస్తారు. ఇందులో ముస్లిం ముక్కుమీద కొడుతున్నట్టు ఊహించుకోమంటారు. లేదా క్రైస్తవుల్ని కర్రతో తలమీద కొడుతున్నట్టు అనుకోమంటారు. ముస్లిం గుండె పగిలి రక్తం బయటికి రావాలని, క్రైస్తవుడి తల పగలాలని విద్వేష – విషం ఎక్కిస్తారు. శిక్షణ పొందే వారంతా యువరక్తంతో ఉడికిపోయే వారు గనుక, అలాంటి ఆదేశాలకు వారు సులభంగా ఆకర్షితులవుతారు. అలాగే పాటిస్తారు కూడా! "మిమ్మల్ని మీరు శివాజీ అనుకోండి. శివాజీ ముస్లింలపై యుద్ధం చేస్తున్నాడని అనుకోండి. లేదా మీరు చర్చిలపై దాడి చేస్తున్నట్లు భావించుకోండి. అదే దేశభక్తి. దాని ద్వారానే మీరు భగవంతుణ్ణి చేరుకుంటారు" అని బోధిస్తారు. పగలు 12.15 నుండి 2.30 మధ్య భోజనం ముగుస్తుంది. కొంత విశ్రాంతినిస్తారు. మళ్ళీ పగలు 3.30 నుండి 4.30 మధ్య 'బౌద్ధిక్' కార్యక్రమం ఉంటుంది. ఇందులో చరిత్ర బోధిస్తారు. అదేమి చరిత్రా? ముస్లిం రాజులు హిందూ రాజుల్ని చంపిన చరిత్ర. 4.45కు ఉపాహారం (స్నాక్) ఉంటుంది. ఆ తర్వాత 5.15 నుండి 7.00 మధ్య కాలంలో శారీరక కార్యక్రమం, ఇందులో వ్యాయామం, యోగ వగైరా చేయాల్సి ఉంటుంది. అరగంట విరామం తర్వాత రాత్రి 8 నుండి 9 గంటల మధ్య శివాజీ, రాణా ప్రతాప్ సింగ్, గురుగోవింద్ సింగ్ మొదలైన

వారంతా ముస్లింలపై చేసిన యుద్ధాల గురించి బోధన ఉంటుంది. రాత్రి 9-10 మధ్య భోజనం చేసి, రాత్రి 10.15 కు నిద్రపోవాల్సి ఉంటుంది. ఒక్కోసారి విచిత్రమైన బొమ్మలాట లాడిస్తారు.

శిక్షణ కోసం శాఖకు వచ్చే వారిని రెండు గ్రూపులుగా విభజిస్తారు. కొందరిని హిందువులుగా, మరికొందరిని ముస్లింలుగా ఎదురెదురుగా నిలబెడతారు. హిందూ పాత్రదారులు కత్తులు పట్టుకుని నిలబడతారు. ముస్లిం పాత్రదారులు ప్లాస్టిక్ సంచుల్లో ఎర్ర రంగు నింపుకుని ఒంటికి కట్టుకుంటారు. ఉత్తుత్తి కొట్లాట జరుగుతుంది. హిందూ పాత్రదారులు కత్తులతో ఎదురుగా ఉన్న ముస్లిం పాత్రధారులతో తలపడతారు. వారి ఒంటి మీద ఉన్న రంగు నింపిన సంచులు పగలగొడతారు. అంటే హిందువులు ముస్లింలపై దాడి చేసినట్లు, ముస్లింలు రక్తం కార్చుకుని గాయపడ్డట్టు, మరణించినట్టూ అక్కడ ఒక కృత్రిమ అసహజ దృశ్యాన్ని ఆవిష్కరిస్తారు. ఇతర మతాల వారిని ఎంతగా ద్వేషించాలో అలా ప్రాయోగికంగా నేర్పిస్తారన్నమాట! దీనికే 'సాహసకేళి' అని ఒక ముద్దు పేరు పెట్టుకున్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గాంధీజీ పటానికి ఎరుపు రంగు నింపిన సంచి కట్టి, అధికార పార్టీ వారు పిస్టల్ పేల్చి ఎరుపు రంగు సంచి పగులగొట్టడం చూస్తూనే ఉన్నాం. అంటే గాంధీజీని హత్య చేయడం ఒక మహోన్నతమైన దేశభక్తి చర్యగా చిత్రీకరించుకోవడం బహిరంగంగా దేశ ప్రజలకు కనిపిస్తూనే

ముస్లిం రాజులు పరిపాలిస్తున్న కాలంలో హిందూ స్త్రీలపై విరివిగా అఘాయిత్యాలు జరుగుతుండేవని, అప్పుడు హిందూ స్త్రీలు, హిందూ పురుషులకు "అన్నయ్యా! నువ్వు నన్ను కాపాడాలి" అనే ఉద్దేశంతో రాఖీ కట్టే వారని, అదే 'రక్షా బంధన్' పర్వదినమైందని చెప్పేవారు. దాన్ని ఒక దేశభక్తి కార్యక్రమంగా ప్రచారం చేసే వారు. అగ్రవర్ణాల వారు ఆర్ఎస్ఎస్‌ని ఉపయోగించుకుని ఎలా బాగుపడ్డారో, దళిత బహుజనులు నక్సలైట్లతో తలపడి ఎలా ప్రాణత్యాగం చేశారో ఆధారాలతో సహా వివరించారు. బ్రాహ్మణ ఆర్.ఎస్.ఎస్ ప్రముఖులు నిమ్న జాతి మహిళల్ని లైంగికంగా వాడుకుని వదిలేసినా, తానేమీ చేయలేని స్థితిలో ఉన్నామని కుమిలిపోయే వారట పోరెడ్డి. స్వదేశీ వస్తువుల్నే వాడండని జనానికి ఉపన్యాసాలు చెప్పే ధనిక ఆర్.ఎస్.ఎస్. పెద్దలు తాము మాత్రం విదేశీ వస్తువుల్నే వాడేవారట. ఆదివాసీ యువకుల్ని బలవంతంగా తీసుకొచ్చి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలుగా మలుచుకునే వారని, వారికి విద్యనందించడం కన్నా, వారిలో మత ద్వేషం పెంచడమే ముఖ్యమనుకునే వారని శంకర్‌రెడ్డి రాశారు.

ఉంది కదా? ఇక వారి శిక్షణా కార్యక్రమాల్లో యువకులకు ఇలాంటి నేర్పించడంలో ఆశ్చర్యమేముందీ? ఆర్.ఎస్.ఎస్‌లో అందరూ సమానులే అని చెప్పేవారు. కానీ అలా నడుచుకునే వారు కాదు. అగ్ర వర్ణాల వారు నిమ్న జాతుల వారిని మానసికంగా, శారీరకంగా హింసించే వారు. భోజనం కూడా సరిగా పెట్టేవారు కాదు. మధ్య మధ్యలో 1947 నాటి దేశ విభజన సినిమా చూపించే వారు. గాడ్సే గాంధీజీని చంపిన విధానం వివరించి, గాడ్సే నిజమైన దేశభక్తుడు అని మళ్ళీ మళ్ళీ చెప్పే వారు.

ముస్లిం రాజులు పరిపాలిస్తున్న కాలంలో హిందూ స్త్రీలపై విరివిగా అఘాయిత్యాలు జరుగుతుండేవని, అప్పుడు హిందూ స్త్రీలు, హిందూ పురుషులకు "అన్నయ్యా! నువ్వు నన్ను కాపాడాలి" అనే ఉద్దేశంతో రాఖీ కట్టే వారని, అదే 'రక్షా బంధన్' పర్వదినమైందని చెప్పేవారు. దాన్ని ఒక దేశభక్తి కార్యక్రమంగా ప్రచారం చేసే వారు. అగ్రవర్ణాల వారు ఆర్ఎస్ఎస్‌ని ఉపయోగించుకుని ఎలా బాగుపడ్డారో, దళిత బహుజనులు నక్సలైట్లతో తలపడి ఎలా ప్రాణత్యాగం చేశారో ఆధారాలతో సహా వివరించారు. బ్రాహ్మణ ఆర్.ఎస్.ఎస్ ప్రముఖులు నిమ్న జాతి మహిళల్ని లైంగికంగా వాడుకుని వదిలేసినా, తానేమీ చేయలేని స్థితిలో ఉన్నామని కుమిలిపోయే వారట పోరెడ్డి. స్వదేశీ వస్తువుల్నే వాడండని జనానికి ఉపన్యాసాలు చెప్పే ధనిక ఆర్.ఎస్.ఎస్. పెద్దలు తాము మాత్రం విదేశీ వస్తువుల్నే వాడేవారట. ఆదివాసీ యువకుల్ని బలవంతంగా తీసుకొచ్చి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలుగా మలుచుకునే వారని, వారికి విద్యనందించడం కన్నా, వారిలో మత ద్వేషం పెంచడమే ముఖ్యమనుకునే వారని శంకర్‌రెడ్డి రాశారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు కాలేజీ యాజమాన్యాలను బెదిరించి, అక్రమంగా కోట్ల డబ్బు కొల్లగొట్టడం ఆయన ప్రత్యక్షంగా చూశారు. ఆ డబ్బుతో కొందరు తెలంగాణలో అధికార పక్షంతో దోస్తీ చేసి, రాజకీయంగా ఎదిగిన వివరాలు తన దగ్గర ఉన్నాయని ఈ మాజీ ప్రచారక్ చెబుతున్నారు. అంతే కాదు ఆయన ఒక 40 నిమిషాల వీడియో చిత్రించి విడుదల చేశారు కూడా! అందులో ఆర్ఎస్ఎస్ మోసాలు కొన్ని నమోదయి ఉన్నాయి. ఇవి కాక ఆర్ఎస్ఎస్ విధానాల్ని వ్యతిరేకించిన తన లాంటి కార్యకర్తలు వరుసగా ఎందుకు చనిపోతున్నారు అనే ప్రశ్న లేవనెత్తారు. ఒకరు కడప జిల్లాలో, మరొకరు అనంతపురం రైలు కింద, ఇంకొకరు వరంగల్ కార్యాలయంలో నిప్పంటించుకుని ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారూ? బేధాభిప్రాయాలుంటే ఏదో ఒకలా చంపించడమే పరిష్కారమా? అని ఆయన ఆవేదన చెందారు. దేశాన్ని ప్రేమించమంటారు కానీ, ఇది దేశ భక్తి సంస్థ కాదు. దేవుణ్ణి నమ్మమంటారు. కానీ ఇది ధార్మిక సంస్థ కాదు. రాజకీయం చేస్తారు కానీ ఇది రాజకీయ సంస్థ కాదు. తామే సైన్యమని చెప్పుకుంటారు, కానీ ఆర్ఎస్ఎస్ చీఫ్ జెడ్ కేటగిరి భద్రతా వలయంలో ఉంటారు. అంటే వీరు చెప్పే నిజం ఒకటైనా ఉందా? ఇదేనా దేశభక్తి? ఇదేనా భారతీయ సంస్కృతీ? ఇవి ఏ కొందరి ప్రశ్నలో కాదు ఇప్పుడు దేశంలో అత్యధికులు సంధిస్తున్న ప్రశ్నలు!

పెరుగుతున్న హిందూత్వవాదంతో

ప్రమాదంలో లౌకికతత్వం, బహుళత్వం, మైనారిటీలు

బద్రే ఆలం ఖాన్ (ఢిల్లీ యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్)

అధికార బలంతో భారత్‌ను హిందూ దేశంగా మార్చాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ ఏకైక లక్ష్యమని ప్రముఖ ఫ్రెంచ్ మేధావి క్రిస్టోఫ్ జాఫర్లాట్ అన్నారు. పేట్రేగిపోతున్న హిందూ జాతీయవాదంపై తన అధ్యయనంలో ఈయన ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. 2014 ఎన్నికల తర్వాత ముఖ్యంగా 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత పరిణామాలను చూస్తే జాఫర్లాట్ చెప్పిందే నిజమవుతోందనిపిస్తోంది. ప్రజాస్వామ్య పాలన మునుగులో హిందూత్వ రాజకీయాలు సాగుతున్నాయని, ఇందుకోసం హిందూ జాతీయవాదులు తమ అస్త్రాలకు మరింత పదును పెడుతున్నారని ప్రముఖ శాస్త్రవేత్త హన్సన్ బాలన్ అభిప్రాయపడ్డారు. హిందూత్వమే అజెండాగా మైనారిటీ వర్గాల గళాన్ని అణచివేస్తున్నారని అన్నారు. (సాఫ్రాన్ వేవ్, 1999ను రిఫరెన్స్‌గా పేర్కొన్నారు). ప్రజాస్వామ్య విప్లవానికి విరుద్ధంగా వినాసకర అజెండాతో ముందుకు వెళుతున్న కాషాయ పార్టీ.. అగ్రవర్ణ బ్రాహ్మణుల విలువలను కీర్తిస్తూ వాటిని సమాజంపై ఆపాదించాలని చూస్తోంది.

బాబ్రీ మసీదును పడగొట్టడం ద్వారా, కుల ఆధారిత హింసను మత హింసగా మార్చడానికిగాను బాహ్య శత్రువును హిందూ జాతీయవాదులు సృష్టించారని కులం, మతతత్వంపై చర్చ సందర్భంగా ప్రఖ్యాత చరిత్రకారుడు ప్రొఫెసర్ దిలీప్ సిమియన్ అన్నారు. ఈ సందర్భంగా 'దిలీప్ మెనన్ : వై కమ్యూనలిజం, నాట్ క్యాస్ట్, 2009'ను ఆయన ప్రస్తావించారు. కులంపై ఆధారపడే హిందూ సమాజంలో అంతర్గత హింస స్థానంలో మతతత్వ రాజకీయాలు వచ్చి చేరాయని మెనన్ అభిప్రాయపడినట్లు వెల్లడించారు. మందిర్, మండల్ రాజకీయాలను ఉదహరించారు.

ప్రముఖ మార్క్సిస్టు మేధావి ప్రభాత్ పట్నాయక్ తన తాజా వ్యాసంలో హిందూత్వ ప్రస్తుత పరిపాలనను ప్రముఖంగా పేర్కొన్నారు. ప్రస్తుత పాలనలో 'హైపర్ నేషనలిజం' (అతి జాతీయవాదం) ఓ పదునైన అస్త్రంగా మారిందని, 'ఇన్‌క్లూజివ్ నేషనలిజం'తో పాటు లౌకిక ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని అన్నారు. వలసవాద వ్యతిరేక పోరాటంలో నుంచి ఇన్‌క్లూజివ్ నేషనలిజం పుట్టిందని చెప్పారు. ఈ క్రమంలో మరో బాహ్య శత్రువును (ఉదాహరణకు పాకిస్థాన్, ఉగ్రవాద ముప్పు) సృష్టిస్తున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. హిందూ జాతీయవాద అజెండాను కార్పొరేట్, భారతీయ మీడియాకు అనుకూలంగా మల్చుకుంటున్నారంటూ (నేషనలిజం అండ్ అదర్, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్, అక్టోబరు 5వతేదీ శీర్షిక)ను పట్నాయక్ ఉదహరించారు.

అధికార పార్టీ పోకడలు పేట్రేగిపోయాయి. ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తే దేశద్రోహం ముద్ర వేస్తున్నారు. అతిజాతీయవాదానికి తెరతీస్తూ లౌకికవాదాన్ని, అసమ్మతి గళాన్ని అణచివేస్తున్నారు. సామాజిక కార్యకర్తలు, మేధావులపై ప్రతాపం చూపుతున్నారు.

ఇప్పటివరకు భారత రాజకీయాల్లో హిందూ జాతీయవాదం గురించి మాట్లాడుకున్నాం. ఇక ఈ పుస్తకం ప్రధాన ఇతివృత్తాన్ని చర్చిద్దాం. దేశభక్తి పేరిట హిందూత్వ విధానాలు అమలవుతున్న తీరును మేధావివర్గం తీవ్రంగా ఖండిస్తోంది. నిజమైన జాతీయవాది, ప్రజాస్వామ్యవాదిగా హిందూత్వ జాతీయవాదం పేట్రేగిపోతుండటంతో లౌకికవాదం, ప్రజాస్వామ్యం తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని వారన్నారు.

హిందూత్వ వాదులు కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక రాష్ట్రాల్లో లౌకికవాదాన్ని ప్రజలు అపార్థం చేసుకుంటున్నారు. హిందూ మతవాదం కోసం లౌకికవాదమన్నది రాజకీయ కుట్రగా మారింది. ముఖ్యంగా భారతీయ ముస్లింలను ప్రసన్నం చేసుకునేందుకు దీనిని వాడుకుంటున్నారు. తమను తాము రుజువు చేసుకునేందుకుగాను మతపరమైన శక్తులు తరచూ 1980వ దశకం నాటి షాబానో కేసును ఉదహరిస్తూ ఉంటాయి. విడాకులు తర్వాత కూడా కుటుంబ పోషణకు కొంత మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. అయితే ముస్లిం మతపెద్దలు, మతగురువులు తమ సనాతన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వ్యతిరేకించారు. 'ఇస్లామిక్ షరియా' పరిరక్షణ కోసమంటూ ముస్లింలను సంఘటితపర్చడాన్ని ప్రారంభించారు. దీని పర్యవసానంగా హిందువులను చైతన్యపర్చడాన్ని హిందూత్వ శక్తులు ప్రారంభించాయి. తత్ఫలితంగా అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ హిందూ మతశక్తుల ఒత్తిడికి తలొగ్గి బాబ్రీ మసీదు తలుపులు తెరిపించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా భారతీయ రాజకీయాల్లో 'పోటీ మతతత్వం' వేర్లు పాతుకుపోయినట్లు అయింది. పర్యవసానంగా రెచ్చిపోయిన హిందూ మూక బాబ్రీ మసీదును కూల్చివేసింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా మతఘర్షణలు చెలరేగి లౌకికవాదం ప్రమాదంలో పడింది. హిందూ మతవాదులతో పాటు ఆశీష్ నందీ, టీఎన్ మదన్ వంటి ప్రఖ్యాత విద్యావేత్తలు సైతం భిన్నమతాలతో కూడిన భారతదేశంలో పాశ్చాత్య లౌకికవాదం అమలు సాధ్యాసాధ్యాలను ప్రశ్నించారు. పాశ్చాత్య/ఆధునిక లౌకికవాద భావనను అమలు చేయడానికి బదులుగా మతశక్తుల వ్యతిరేక పోరాటానికి నెహ్రూ ఆధునిక సిద్ధాంతాలు కాకుండా గాంధీ సిద్ధాంతాలను అనుసరించడం సబబుగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. అయితే, అచిన్ వినాయక్, రాజీవ్ భార్గవ, అకీల్ బిల్‌గ్రామీలతో పాటు ఈ పుస్తక రచయిత ప్రొఫెసర్ నీరా చంద్రోఖె వంటి ప్రముఖ విద్యావేత్తలు ఎవ్వరూ కూడా లౌకికవాద భావజాలాన్ని త్యజించడాన్ని సమర్థించలేదు. అయితే వారంతా భారతీయ లౌకికవాద ప్రత్యామ్నాయ భావనను ముందుకు తెచ్చారు. ఇది మన ఉ

ద్యమ చరిత్రలో పాతుకుపోయి ఉండటమే కాకుండా మన లౌకిక రాజ్యాంగంలో సముచితంగా పొందుపర్చబడి ఉంది. భారతీయ లౌకికవాదం 'ప్రిన్సిపల్ డిస్టెన్స్'పై ఆధారపడి ఉందని చెబుతున్నారు. ఈ విషయాన్ని ప్రసిద్ధ రాజకీయ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ రాజీవ్ భార్గవ ప్రముఖంగా పేర్కొన్నారు. ఇది అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంది. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి ఉదారవాద, సమతుల్య విలువలను ప్రోత్సహించడం కోసం మైనారిటీల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంది. ఏదేమైనా, భారతీయ లౌకికవాద ప్రత్యామ్నాయ భావన అంతర్-మతం, అంతర్-మత ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తుందని భార్గవ తెలిపారు.

లౌకికవాదంపై లోతైన చర్చల జోలికి నేను వెళ్లడం లేదు. ఇదిప్పుడు సందర్భోచితం అవునా? కాదా? అన్నది చర్చించను. అయితే, రాజ్యాంగ విలువ, లౌకికవాదం, బహుళత్వం, సహనం, మైనారిటీ హక్కుల సంబంధిత అంశాలనే కీలకంగా ప్రస్తావిస్తాను. ఈ అంశాలను తన రచన 'రీథింకింగ్ ప్లూరలిజం, సెక్యూలరిజం అండ్ టాలరెన్స్ : యాంగ్జైటీ ఆఫ్ కో ఎగ్జిస్టెన్స్, 2019'లో ప్రొఫెసర్ నీరా చంద్రోఖె ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రొఫెసర్ నీరా ఇంతకుముందు రచనలు, వాటి ఇతివృత్తాల గురించి పాఠకులకు తెలుసు. అవన్నీ లౌకికవాదం, ప్రజాస్వామ్యం, మైనారిటీల హక్కులు, పౌర సమాజం, సహనం, బహుళత్వం నేపథ్య రచనలే.

ప్రొఫెసర్ నీరా చంద్రోఖె ఢిల్లీ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగానికి హెడ్‌గా ఉన్నారు. ఆమె న్యూఢిల్లీలోని తీన్ మూర్తీ భవన్‌లోగల నెహ్రూ మెమోరియల్, మ్యూజియం, లైబ్రరీ, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో స్టడీ ఆఫ్ లా అండ్ గవర్నెన్స్ సెంటర్‌లో విజిటింగ్ ఫెలోగా వ్యవహరించారు. ఆమె చేసిన రచనల్లో ' డెమొక్రసీ అండ్ రివల్యూషనరీ పాలిటిక్స్ , 2015', కాన్సీట్ ఆఫ్ సివిల్ సొసైటీ, 2003', 'కన్టెస్టెడ్ సెషన్స్ : సెల్ఫ్ డిటర్మినేషన్, డెమొక్రసీ అండ్ కాశ్మీర్, 2011', బియాండ్ సెక్యూలరిజం : ది రైట్స్ ఆఫ్ రిలీజియస్ మైనారిటీ, 1999' వంటివి ప్రఖ్యాతిగాంచాయి. అంతేకాకుండా ఆమె అకాడమీ జర్నల్స్‌లో ది హిందూ వంటి జాతీయ దినపత్రికలకు తన వంతు తోడ్పాటును అందిస్తూవుంటారు. మతవాదాన్ని వ్యతిరేకించడం, మతశక్తులకు వ్యతిరేకంగా రాజీపడని వైఖరికిగాను ఆమె ప్రసిద్ధిచెందారు. లౌకిక రాజ్యాంగాలు, మైనారిటీ హక్కులు, బహుళత్వం వంటివాటిని నిరంతరం సమర్థించే తక్కువ మంది మేధావుల్లో ఆమె ఒకరు. ఇవన్నీ నెహ్రూ, గాంధీ, అంబేద్కర్, మౌలానా ఆజాద్ వంటివారు సారథ్యం వహించిన స్వాతంత్ర్య సమరంలో కీలకమైన ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, హక్కుల్లో అంతర్లీనమై ఉంటాయన్నది ఆమె భావన.

హిందూత్వ శక్తుల ఐక్యతతో పాటు భారతీయ మీడియా (ప్రస్తుతం అగ్రవర్ణాల ఆధిపత్యంలో ఉన్న) ఈ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా తప్పుడు ప్రచారం చేయడంలో నిమగ్నమై ఉండటం ఆందోళనకలిగించే విషయం. ప్రస్తుతం దేశంలో లౌకికవాదం, మైనారిటీ హక్కులపై విస్తృత దాడులతో అవి సమాజంలో నుంచి దాదాపుగా కనుమరుగు అవుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇదిలావుండగా, లౌకికతత్వం, మైనారిటీ హక్కుల తోడు లేకుండా భారతీయ ప్రజాస్వామ్యం అసంపూర్ణమని ప్రొఫెసర్ చంద్రోఖె తన తాజా రచనలో నొక్కిచెప్పారు.

ఆర్ఎస్ఎస్-బీజేపీ ఐక్యంగా రాజకీయాలు మొదలుపెట్టిన ప్రక్రియ నుంచి 'మెజారిటేరియన్ డెమొక్రసీ', 'ఇన్‌క్లూజివ్ డెమొక్రసీ' మరింత విస్తృతమవుతున్నాయి. పర్యవసానంగా అణగారిన వర్గాలైన దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు సామాజిక-ఆర్థిక, రాజకీయపరంగా సమస్యలు తప్పడం లేదు. మోడీ-షా ద్వయం ఆధ్వర్యంలో 2 0 ప్రథమంగా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హిందూత్వ ఆగడాలకు హద్దు, అదుపు లేకుండా పోయింది. అహ్మదాబాద్‌లో (ప్రధాని నరేంద్ర మోడీ స్వరాష్ట్రం) కేసును ఉదహరిస్తూ, ముస్లింలు మత అల్లర్లకు బాధితులైన వైనాన్ని, సామాజిక అణచివేతకు గురైన విధానాన్ని ఈ పుస్తకం స్పష్టంచేస్తోంది.

ఈ పుస్తకం ముఖ్యంగా రెండు కేసులను ప్రస్తావిస్తుంది. మొదట క్షేత్రస్థాయి పని జరిగిన కేసు అహ్మదాబాద్‌కు చెందిన 'కాన్‌ఫ్లిక్ట్ అండ్ ఇనిస్టిట్యూషనల్ ఛేంజ్'. ఇందులో లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమీ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ) పుట్జల్ జేమ్స్ సహకారం అందించారు. రెండవది, మాలేకోట్ల (పంజాబ్‌లో ఉంది). ఇది 'డయలాగ్ ఆన్ డెమొక్రసీ అండ్ ప్లూరలిజం ఇన్ సౌతేషియా'లో భాగం కాగా ఇందుకోసం జేఎన్‌యూ స్టడీ ఆఫ్ లా అండ్ గవర్నెన్స్ విభాగపు ప్రొఫెసర్ నీరజా గోపాల్ జయాల్ సహాయ సహకారాలు అందించారు.

ఈ పుస్తకం ముందుమాటను మాజీ రాష్ట్రపతి ఎం. హమీద్ అన్సారీ రాశారు. చంద్రోఖె రచనలు, ఆమె నిబద్ధతను అభినందిస్తూ ఆయన ఈ విధంగా రాశారు. 'ఆమె పౌర సమాజం పథకాలను సమర్థిస్తూ తన వాదనను బలంగా వినిపించగలరు. అన్నింటినిమించి, ఆమె పూర్తి నిబద్ధతతో క్షేత్రస్థాయిలో పనిచేస్తారు'

ప్రొఫెసర్ చంద్రోఖె... భారత ప్రజాస్వామ్యం లౌకికవాదం. మైనారిటీ హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ భావాలలో అంతర్భాగమని గట్టిగా వాదించారు. చర్చను లౌకికవాదం నుంచి పూర్వపక్ష నైతిక సూత్రాలకు మార్చాలని ఆమె వాదించినట్లు అన్సారీ తెలిపారు. సమానత్వం, ప్రజాస్వామ్యం, హక్కులు, స్వేచ్ఛవాదాన్ని వినిపించారని చెప్పారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమాజంలో అసహనం పెరిగింది. అసమ్మతి స్వరాలు అణచివేయబడుతున్నాయి. ప్రొఫెసర్ చంద్రోఖె తన ముందు మాటలో ఈ విధం-పేర్కొన్నారు. 'ప్రజలలో అసహనం పెరుగుతోంది. మూకహింస హత్యలు జరుగుతున్నాయి. ఒకే మతం, ఒకే భాష, ఒకే రుచి, ఒకే ప్రజా ప్రజల వంటి రాజకీయ దృశ్యం నేపథ్యంలో భిన్నత్వంలో ఏకత కనుమరుగవుతోంది. ప్రస్తుతం సంఘ్ పరివార్ మతరాజకీయాల తెరతీస్తూ ప్రజలను రెచ్చగొడుతోంది. లౌకికతత్వం, మైనారిటీల హక్కుల కాలరాస్తోంది. వీటిని పాశ్చాత్య పదాలుగా అభివర్ణిస్తోంది లించి-(మూకహత్య)ను విదేశీ పదంగా పేర్కొంటూ దీనిని భారతీయ సంప్రదాయాలు, సంస్కృతితో సంబంధంలేనిదిగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఈ పదాన్ని భారత్‌తో ముడిపెట్టడం సరికాదని ఇది మన దేశ సంస్కృతిని కించపర్చేలా ఉందని, దీనికి వాడకూడదని ఆయననడం విడ్డూరంగా ఉంది. హిందూత్వ శక్తులు లౌకికవాదాన్ని హిందువులకు వ్యతిరేకమైనదిగా ముస్లింలకు అనుకూలమైనదిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇటీవల ట్రిపుల్ తలాక్ చట్టం తీసుకొచ్చిన తర్వాత దానిని చారిత్రక చట్టంగా కేంద్ర ప్రభుత్వం

అమిత్‌షా అభివర్ణించారు. కాంగ్రెస్ వంటి లౌకికపార్టీలకు ఓటుబ్యాంకు రాజకీయాలకు బాధితులుగా మారిన ముస్లిం మహిళలకు ఈ బిల్లు ద్వారా సాధికారత లభిస్తుందని ఆయనన్నారు. ఆయన ప్రకారం ఇది నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయం కాదు. వారిని ప్రసన్నం చేసేందుకు చేసిన పని కాదట! కాంగ్రెస్ పార్టీ చేసినట్లు ఓటు బ్యాంకుల రాజకీయాలకు నకిలీ లౌకికవాదం ఆధారంగా సంతృప్తిపరిచే రాజకీయాలు చేయకుండా 'నిజమైన లౌకికవాదానికి' తాము కట్టుబడి ఉన్నట్లు మతవాదులు తరచూ చెబుతుంటారు. తమ వాదనను నిరూపించేందుకు షాబానో కేసును ప్రస్తావిస్తూ ఉంటారు. అయితే మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను ప్రగతిశీల వాదులు తీవ్రంగా విమర్శించారు. ఇది ముస్లిం మహిళల సాధికారత కోసం కాదు ముస్లిం సమాజంలో నిజమైన సామాజిక సంస్కరణను తుంగలో తొక్కేందుకే అంటూ దుయ్యబట్టారు. లింగ న్యాయం పేరిట యావత్తు ముస్లిం వర్గాన్ని నేరస్తులుగా చేయడం ఎక్కడి న్యాయమంటూ ప్రగతిశీల, లౌకిక వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

ఈ వ్యవహారంలో ప్రొఫెసర్ చంద్రోఖె ఇలా అంటారు 'భారతీయ రాజకీయాల నుంచి లౌకికవాదం ఆచరణాత్మకంగా అదృశ్యమైంది. ఏదో కొంచెం మిగిలివున్న లౌకికవాదం దూషణలకు గురవుతోంది. అభ్యంతరకర వ్యాఖ్యలను ఎదుర్కొంటోంది. అసభ్యకరమైన పదజాలంతో దీనిని ఉద్దేశిస్తుండటాన్ని బట్టి ఇది నకిలీ లౌకికవాదం కాదు 'సిక్యులరిజం'.

లౌకికవాదం అనే పదాన్ని 1851లో జార్జ్ జాకబ్ హోలీయోక్ కనిపెట్టారు. ఆయన ప్రకారం లౌకికవాదం అంటే కారణం, హేతుబద్ధత, శాస్త్రీయ నిగ్రహం. మూఢనమ్మకాలకు వ్యతిరేకం. సెక్యులరిజం అన్నది యూరప్ నుంచి ఆవిర్భవించినదని తెలిసిందే. అయితే, భారత్‌లో దీనికి కొత్త కోణాలు చేరాయి. దీనికి సంబంధించి ప్రొఫెసర్ చంద్రోఖె ఇలా అంటారు.. ' సెక్యులరిజం (లౌకికవాదం) యూరప్‌లో పుట్టినప్పటికీ భారతదేశంలో కొత్త కోణాలను సంతరించుకొన్నది. ప్రత్యేకించి మతరాజకీయాల నేపథ్యంలో లౌకికవాదం అర్థమే మారిపోయింది. జాతీయవాదం, పోటీ జాతీయవాదం వంటివి తెరమీదకు వచ్చాయి. 1947లో దేశ విభజన జరిగింది". ఈ పుస్తకంలో సెక్యులర్ సెక్టేరియనిజం గురించి ప్రస్తావన లేకపోవడాన్ని డాక్టర్ అజయ్ గుడవర్తి తన రచన 'సెక్యులర్ సెక్టేరియనిజం; లిమిట్స్ ఆఫ్ సుబాల్టెర్న్ పాలిటిక్స్, 2019'లో పేర్కొన్నారు. వెనుకబడిన తరగతులు, కులాలలో పెరుగుతున్న సెక్యులర్ సెక్టేరియనిజం గురించి చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదాహరణకు కుల ఘర్షణలు (ఓబీసీలకు దళితులకు మధ్య లేదా దళితుల్లో అంతర్గతంగా జరిగేవి), సెక్యులర్ సెక్టోరియనిజం ధోరణులను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో భారతీయ ముస్లింలు సెక్యులర్ సెక్టోరియనిజం దృక్పథాన్ని పెంపొందించుకోరాదు.. కేవలం ముస్లింల గురించే ఆందోళన చెందకూడదు. ఇతర అణగారిన వర్గాలు, ఆదివాసీలు, దళితుల సమస్యలపైనా గళమెత్తాల్సిన అవసరం భారతీయ ముస్లింలకు ఎంతైనా ఉంది. హిందూ మతవాదాన్ని ఎదుర్కోవడానికి వెనుకబడిన తరగతులను ప్రజాస్వామ్యబద్ధమైనవిగా చేయడం కీలకం. ఎన్నికల కన్నా సామాజిక, సాంస్కృతిక సంఘీభావంపై దృష్టి సారించడం అత్యవసరం.

ఈ పుస్తకంలో ముస్లింలలో అంతర్గత క్లిష్టపరిస్థితులను ప్రస్తావించలేదు. ఉదాహరణకు, భారతీయ ముస్లిం పండితుల సమస్యలను చర్చిస్తున్నప్పుడు ముస్లింలను సజాతీయతమైనవారిగా అర్థం చేసుకున్నారు. పసమండా ముస్లింల సాహిత్యాన్ని చూసినట్లయితే ఇతర సామాజిక వర్గాల తరహాలోనే భారతీయ ముస్లింలలో కులం, లింగం, తరగతి, వర్గం, ప్రాంతం నేపథ్యంలో విభజనలు ఉన్నాయని తెలుస్తోంది. మైనారిటీల సమస్యలపై చర్చించినప్పుడు అంతర్గత వర్గపోరును పరిగణనలోకి తీసుకోవాలి. సమాజంలో, రాజకీయాల్లో హిందూత్వ శక్తులు పేట్రేగిపోవడంతో ముస్లిం వర్గీయుల మతపరమైన గుర్తింపుపై రాజకీయం ఎక్కువైంది. కులం/తరగతి వంటివాటి ఆధారమైన గుర్తింపులు మరుగునపడ్డాయి. మతానికి పెద్దపీట వేస్తూ హింసను ప్రేరేపిస్తున్నాయి హిందూత్వశక్తులు. ఈ క్రమంలోనే ఇటీవల మూకహత్యల ఘటనలు అమాంతం పెరిగిపోయాయి. మతం పేరిట హత్యలు సర్వసాధారణంగా మారాయి. మూకహింసకు గురైన వారిలో అత్యధికులు ముస్లింలే ఉన్నారు. లౌకికవాదం, మైనారిటీల హక్కులు, బహుళత్వం వంటి అంశాల ను ఈ పుస్తకంలో చక్కగా వివరించారు. ప్రస్తుత రాజకీయ దృశ్యాన్ని కళ్లకుకట్టారు. అహ్మదాబాద్, మలేర్‌కోట్ల కేసులు, ఇతరత్రా అధ్యయనాల గురించి పేర్కొన్నారు. మత ఘర్షణలు, సామాజిక వర్గాలు, ముస్లింల అణచివేత వంటి అంశాలను ప్రస్తావించారు. సామరస్యాన్ని చాటారు. అధికార వ్యవస్థలో ముస్లింలు తమ వాటాను కోరుతుండగా ఆ వర్గంపై మెజారిటీ వర్గీయుల వైఖరి గురించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చాలా కాలం కిందట చెప్పిన మాటలు ఇక్కడ ప్రస్తావనార్హం. మైనారిటీలు అధికారంలో ఉంటే మతతత్వమని, మెజారిటీ వర్గీయుల చేతిలో అధికారం ఉంటే దానిని జాతీయవాదమంటూ వివక్ష చూపుతున్నారు. 'రాజకీయంగా అధికారాన్ని మైనారిటీలతో పంచుకోవడానికి మెజారిటీ వర్గీయులు అంగీకరించబోరు. ఇదే విషయాన్ని (క్రిస్టోఫ్ జాఫర్లాట్, నరేంద్ర కుమార్, "డాక్టర్ అంబేద్కర్ అండ్ డెమొక్రసీ", ఓయూపీ, న్యూఢిల్లీ, 2018- పేజి 172)లో ఈ విధంగా చెప్పబడింది.

"దురదృష్టవశాత్తు భారతదేశంలోని మైనారిటీల కోసం, భారతీయ జాతీయవాదం ఒక కొత్త సిద్ధాంతాన్ని తెచ్చింది. మైనారిటీలపై మెజారిటీ వర్గీయులు పైచేయి కలిగివుంటే 'దైవిక హక్కు'గా పిలుస్తారు. మైనారిటీలతో వారు ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరించడాన్ని తమ హక్కుగా భావిస్తారు. మైనారిటీలతో కలిసి అధికారాన్ని పంచుకోవడాన్ని ఏ మాత్రం ఇష్టపడరు. వారిది మతతత్వమని తమది జాతీయవాదమని నమ్ముతారు. ఈ క్రమంలో మైనారిటీలను అధికారంలోకి రానివ్వరు"

నా దృష్టిలో లౌకికవాదం, మైనారిటీ హక్కులు, సహనం, బహుళత్వం అంశాలను అర్థంచేసుకోవాలని అనుకునే వారు ఈ పుస్తకాన్ని తప్పక చదవాలి. ఈ పుస్తకం సమీక్షలో ప్రధానంగా రెండు కేసుల విశ్లేషణ ఉంది. క్షేత్రస్థాయిలో జరిగిన పని గురించి వివరించబడింది. సృజనాత్మకంగా ప్రామాణికమైన అనుభావిక విధానాన్ని సూచిస్తుంది. కాబట్టి చరిత్ర, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ నేపథ్య నిపుణులు/ మేధావులు, సాధారణ పాఠకులు నేటి రాజకీయ దృశ్యాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని నేను నొక్కిచెబుతున్నాను.

అనువాదం : షాయిస్తా ఖానూమ్ పఠాన్

ఉరుముతున్న ఫాసిజం

అత్తులూరి గోపాలకృష్ణ

ఫాసిజానికి వ్యక్తీకరణ అన్నట్లు 1920లో జర్మనీ దేశంలో హిట్లర్ నాయకత్వాన నాజీ పార్టీ (నేషనల్ సోషలిస్టు వర్కర్స్ పార్టీ) ఏర్పడింది. అంటే ఇది 100వ సంవత్సరం. ఆ మరుసటి సంవత్సరమే ఇటలీలో ముస్సోలినీ నాయకత్వాన నేషనల్ పార్టీ పుట్టింది. ఆ రెండు పార్టీలు తమ తమ దేశాల్ని అతలాకుతలం చేసి, తదుపరి ఒక ముప్పై దేశాల్ని రెండవ ప్రపంచ యుద్ధంలోకి ఈడ్చుకెళ్ళాయి. ఈ యుద్ధంలో ఇమ పక్షాలకు చెందిన 2,40,00,000 సైనికులు హతులయ్యారు. మిత్ర దేశాలలో సామాన్య ప్రజలు 4,50,00,000 మంది. అగ్ర రాజ్యాల ప్రజలు 40,00,000 హతమయ్యారు. అగ్రరాజ్యాలైన జర్మనీ, ఇటలీ, జపాన్ సైన్యాలు యుద్ధం సందర్భంగా కాకుండా శత్రు దేశాలలోని సామాన్య పౌరులను సామూహికంగా హత్యలు చెయ్యటం వల్ల అంకెల్లో కొట్టొచ్చినట్లు తేడా కనిపిస్తుంది. కొన్ని కోట్ల మంది క్షతగాత్రులయ్యారు. కోట్ల మంది నిరాశ్రయులయ్యారు. యుద్ధానంతరం సంభవించిన కరువు, జబ్బుల వల్ల లక్షల మంది హతమయ్యారు. మానవ చరిత్రలోనే ఈ యుద్ధం అత్యంత వినాశనకారి.

ఫాసిజం, జాత్యహంకారం కారణాల వల్ల జరిగిన ఈ వినాశనం గురించి తెలిసిన వారు ఇప్పుడు శతాధిక వృద్ధులైయుంటారు. ఇప్పటి ప్రపంచ పౌరులకు ఆ యుద్ధ ఫలితాలు మరిచిపోయిన చరిత్ర. ఇప్పుడు తిరిగి ప్రపంచ మంతటా తీవ్రమితవాదం ముసురుకుంటున్నది. ఫాసిజం పట్ల అభిమానం బహిరంగంగా చూపటానికి సంకోచపడటం లేదు. అప్పటి ప్రపంచ జనాభాలో 3శాతం మంది ప్రజల మరణానికి కారణమైన హిట్లర్, ముస్సోలినీలను కీర్తించటానికి ఫాసిస్టు అభిమానులు ఇప్పుడు ఉత్సాహం చూపుతున్నారు. భారతదేశపు జాతిపితగా పేరొందిన గాంధీ హంతకుడైన గాడ్సే వంటి వారు దేశభక్తులుగా పొగడ్తలందుకుంటున్నారు. గత శతాబ్దపు ప్రారంభ సంవత్సరాలకు, ఈ శతాబ్దపు ప్రారంభ సంవత్సరాలకు వ్యత్యాసం ఉన్నట్లే ఫాసిజం కూడా ఇప్పుడు రూపు మార్చుకుంది. అప్పటి ఫాసిజం గురించి తెలియకుండా ఇప్పటి ఫాసిజాన్ని గుర్తు పట్టలేం.

ఉనికి కోసం పోరాటం అనేది డార్విన్ ప్రసిద్ధి సూత్రం. ఈ పోరాటంలో బలవంతులదే సాగుబాటు. వృక్ష రాజ్యంలో కన్నా జంతు రాజ్యంలో ఈ సూత్రం ప్రస్ఫుటంగా కనపడుతోంది. మానవుడితో సహా సకల జంతువులకు ఇతర జీవులు ఆహారం కాబట్టి బలవంతులదే బతుకు తెరవు అనేది ప్రకృతి బద్ధం, అతి సహజం. మానవ సమాజం అత్యంతగా అభివృద్ధి చెందింది. ఈ భూగోళంపై వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే ఇప్పటి వారే కాక భవిష్యత్తు తరాలు కూడా సుఖంగా బ్రతకవచ్చు. అయినా కూడా జంతు లక్షణమైన బలవంతులదే సాగుబాటు సూత్రాన్ని మానవ సమాజానికి యధాతదంగా అమలు చేయవచ్చు అనే భావజాలం సోషల్ డార్వినిజం పేరు మీద చెలామణిలో ఉంది. ఫాసిజానికి ఈ భావజాలమే పునాది. ఫాసిజం అంటే మానవుడు విడనాడజాలని జంతుతత్వం.

ఇటలీ నియంత ముస్సోలిని కారణంగా ఫాసిజం అనే పేరు ఏర్పడి జర్మనీ నియంత హిట్లర్ కారణంగా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. అయితే ఫాసిజం వారిద్దరి వల్లనే పుట్టి వారిద్దరితోనే అంతం కాలేదు. రూపం మార్పుతో మానవ సమాజంలో మొదటి నుంచీ ఉంది. అలాగే ఫాసిజం అంటే ముగిసిన చరిత్ర కాదు. భవిష్యత్తు కూడా ఉంది. మానవులు అనేక తెగలుగా అభివృద్ధి చెంది భూగోళమంతటా వ్యాపించారు. ఉన్న చోట బతకటానికి వనరులు చాలని బలమైన తెగలు ఎక్కడ దొరికితే ఇతర చోట్లకు పోయి అక్కడి వారిని తరిమి లేదా హతమార్చి అక్కడి వనరుల వినియోగించుకుని బ్రతికే వారు. ఇది ఆక్రమణ వాదం. ప్రపంచంలో జరిగిన యుద్ధాలన్నీ ఇటువంటివే. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు ఈ క్రమాన్ని అధిగమించి వలస విధానం కింద పెట్టుబడులు, తమ దేశాల నుండి తగు మందిని ఇతర దేశాలకు పంపి అక్కడి వారిని జయించి, అణిచి, పరిపాలన చేజిక్కించుకుని ఆయా దేశాల ప్రజలను స్వాధీనంలో ఉంచుకుని తాము బాగు పడటం. ఇది వలస వాదం. వలసవాద దేశాల ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి. వాటి కోసం ఆ దేశాలు కీచు లాడుకుంటాయి. యుద్ధాలకు దిగుతాయి. ఒప్పందాలు చేసుకుంటాయి. ఈ క్రమంలోనే మిత్ర శక్తులు, కేంద్రీయ శక్తులు అనే రెండు వలసవాద కూటాలు మొదటి ప్రపంచ యుద్ధానికి దిగాయి. గెలిచినా, ఓడినా అన్ని దేశాలలోనూ యుద్ధ ఫలితంగా ఆర్థిక స్థితులు దిగజారాయి. ప్రజలు అసంతృప్తితో రగులుతున్నారు. పరాజిత జర్మనీని విజేతలు దిగ్బంధనంలో ఉంచారు. దేశంలో పరిస్థితి మహా దారుణం. గెలిచిన కూటమిలో ఉన్న ఇటలీ యుద్ధం వల్ల తమకు ప్రతిఫలం లభించలేదని అసంతృప్తితో ఉంది. జపాన్ దినదిన ప్రవర్ధమానం అవుతూ బలపడి కొత్త వలసల కోసం అర్రులు చాస్తుంది. దేశంలోని అసంతృప్త వర్గాలను ఐక్యపరచటానికి ఈ దేశాలకు తీవ్ర జాతీయభావాలు అవసరమయ్యాయి. తమ జాతి ఆదిక్యత, పూర్వవైభవం, జాతి ద్రోహులపై యుద్ధం వంటి నినాదాలతో రెండవ ప్రపంచ యుద్ధానికి తెరలేపారు. వలస వాదానికి తీవ్ర జాతీయ భావం తోడయితే అదే ఫాసిజం. ఫాసిజం అంటే జాత్యహంకార వలసవాదం.

అనిర్వచనీయం : నిజానికి ఫాసిజానికి అందరూ ఆమోదించే నిర్వచనం లేదు. కొన్ని లక్షణాలు చెప్పవచ్చు. కానీ అన్ని లక్షణాలు ఒక చోట ఉండకపోవచ్చు. పరిస్థితిని బట్టి ప్రదేశాన్ని బట్టి మారవచ్చు. ఫాసిజం అటు సోషలిజాన్ని ఇటు ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తుంది. దేశం లోపల నియంతృత్వం, అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదం దాని విధానాలు. సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రం అధికారాలు కుచింపజేస్తూ అధికార కేంద్రీకరణ వైపు మొగ్గు చూపుతుంది. సామాన్యంగా ఫాసిజం అతివాద నినాదాలు వెలువరిస్తూ మితవాద విధానాలు అమలు చేస్తుంది. వారికి అవసరమైనప్పుడు ఫాసిస్టులు మితవాదులకు భిన్నంగా సంస్కరణలు చేపడతారు. వామపక్షాలకు భిన్నంగా కార్పొరేట్ రంగానికి అనుకూలంగా ఉంటారు. దేశ పురోభివృద్ధికి మార్గం పారిశ్రామికీకరణ వనరుల సద్వినియోగం కాకుండా దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలను అణగగొట్టి వారి అవకాశాలను గుంజుకోవటం, ఆక్రమణల ద్వారా పొరుగుదేశాల సంపదలు కొల్లగొట్టటం. దాష్టీకాలు, అణచివేతలు, జైళ్ళు నింపటం వంటివి అన్ని చోట్ల, అన్ని వర్గాలు పాల్పడినవే. కానీ ఫాసిస్టులకే ప్రత్యేకమైన దురాగతం ఒకటి ఉన్నది. సమాజంలోని అధిక సంఖ్యాక వర్గాన్ని అల్పసంఖ్యాక వర్గానికి వ్యతిరేకంగా మోహరింపజేసి అణచివేసి దేశాన్ని సంక్షోభంలోకి నెడతారు. అల్ప సంఖ్యాకులు ఒక జాతికి చెందిన వారు, లేదా ఒక మతానికి చెందిన వారు లేదా ఒక రంగానికి చెందిన వారు కావచ్చు. ఈ ఎజెండా అమలుకు వారికి స్వంత సాయుధ దళాలు ఉంటాయి. హిట్లర్ స్టార్మ్ ట్రూపర్స్ (గోధుమరంగు చొక్కాలు), ముస్సోలిని నల్ల రంగు చొక్కాల వారూ, షాంగై షేక్ నీలి చొక్కాల వారూ, ఆర్ఎస్ఎస్ విభాగం భజరంగ్ దళ్ ఇటువంటి దళాలే. వీరిది కాషాయ రంగు.

సోషలిజం X ఫాసిజం : మానవ సమాజ పరిణామంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక దశ. ఈ వ్యవస్థ సంపదలను అనేక లక్షల రెట్లు పెంచింది. సంపదల సృష్టికి గానూ విద్య, శాస్త్ర, సాంకేతికలను గొప్పగా అభివృద్ధి చేసింది. ఏమి చేసినా పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యక్తి ఆస్థి పెంపుదల కోసం చేస్తుంది కానీ సర్వ మానవ సమగ్రాభివృద్ధి దాని లక్ష్యం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క పంపిణీ రంగం లోపభూయిష్టం. సంపదలు కొంత మంది చేతుల్లోనే పోగవుతుంటాయి. రాను రాను ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతంటాయి. పేదరికం, నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం ఈ వ్యవస్థను పట్టి కుదుపుతూ ఉంటాయి. ప్రజల అసమ్మతి పెరుగుతూ ఉంటుంది. ఈ అసంతృప్తి ప్రజానీకానికి నాయకత్వం వహించటానికి కార్మిక వర్గం అనే సంఘటిత శక్తి పుట్టుకొచ్చింది. కార్మిక ఉద్యమాలకు సైద్ధాంతిక బలాన్ని సమకూరుస్తూ సర్వమానవ సమగ్రాభివృద్ధిని కలుగజేసే సోషలిస్టు వ్యవస్థను ప్రతిపాదిస్తూ మార్క్సిజం వ్యాప్తి చెందింది. మార్క్సిస్టు సిద్ధాంతాలు అమలులోకి తేవటానికి సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలు పుట్టుకొచ్చాయి. ఇదంతా సహజ పరిణామం కాబట్టి ప్రపంచ మంతటా అన్ని దేశాలలోనూ సోషలిస్టు పార్టీలు ఆవిర్భవించాయి. 1917లో విప్లవం విజయం పొంది రష్యాలో ప్రథమ సోషలిస్టు ప్రభుత్వం సోవియట్ యూనియన్‌గా ఏర్పడి ప్రపంచ సోషలిస్టు ఉద్యమానికి వెలుగుదారిగా గొప్ప అండగా నిలిచింది.

రాను రాను ప్రబలమవుతున్న సోషలిజం, మార్క్సిజాలను ప్రతిఘటించి పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడుకోవలసిన కొత్త అవసరమొకటి బూర్జువా వర్గానికి ఏర్పడింది. అయితే ఎక్కడా బూర్జువా వర్గం ఏక ఖండంగా ఉండదు. ఆ వర్గంలో అంతరాలు ఉంటాయి. దొంతరలుంటాయి. వారి వారి ప్రయోజనాలలో వైరుధ్యాలు ఉంటాయి. ఎవరి ప్రణాళికలు వారికి ఉంటాయి. కొంచెం కొంచెంగా జీతాలు పెంచి, సాంఘిక సంక్షేమ చర్యలు చేపట్టి ప్రజల జీవితాలను కొంత మెరుగుపరచి, వారిని సోషలిజం వైపునకు మరలకుండా చెయ్యటం ఒక పద్ధతి. ఇటువంటి సామరస్యపూరిత చర్యలు నచ్చని మితవాద బూర్జువా వర్గం అన్నిదేశాలలోనూ ఉంటుంది. ప్రజల ఉద్యమాలను, కార్మిక సంఘాలను, సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలను మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాలను అణచిపెట్టాలి. ఇందుకు గానూ పెట్టుబడిదారీ విధానాన్ని ఉక్కు చట్రంగా మార్చాలి. ప్రజలను సోషలిస్టు భావజాలం నుండి పక్కకు మరల్చటానికి వారిలో జాతీయ భావాలు వ్యాప్తి చెయ్యాలి. ఏ దేశంలోనైనా సమస్యలను పక్కదారి పట్టించటానికి అనువైన మార్గం అల్పసంఖ్యాక వర్గాలపైద ఆడులు, విదేశాలపై దండయాత్ర. అయితే ఇదంతా ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధ్యం కాదు. కాబట్టి మితవాద వర్గాలు ముందుగా ప్రజాస్వామ్యాన్ని నిర్మూలనం చేసే పనిలో పడతాయి. ఆ శక్తి వారికి సమకూరినప్పుడు మితవాదం అతిమితవాదంగా మారుతుంది. అతి మితవాదానికి తీవ్ర జాతీయవాదం తోడయినప్పుడు అదే ఫాసిజం అవుతుంది. చరిత్రలో జరిగింది అదే.

ఉపేక్షకు ఫలితం ఫాసిజం : పెట్టుబడిదారీ వ్యవస్థకు సరిగ్గా సరిపోయే రాజ్యాంగం ప్రజాస్వామ్యం. వ్యాపారాభివృద్ధికి, సంపదల స్థిరీకరణకు శాంతి భద్రతలు ముఖ్యం. ఈ విషయాలు గుర్తెరిగిన బూర్జువా వర్గాన్ని ప్రజాతంత్ర బూర్జువా వర్గం అంటారు. పెట్టుబడిదారీ వ్యవస్థను కూలద్రోసి సోషలిజం స్థాపించాలని ఒక పక్క సోషలిస్టులు, ప్రజాస్వామ్యాన్ని కూలద్రోసి నియంతృత్వాన్ని స్థాపించాలని ఫాసిస్టులు ఉద్యమిస్తున్న సందర్భంలో ఈ ప్రజాతంత్ర బూర్జువవర్గ ధోరణి ఎలా ఉంటుంది ? నిజానికి పెట్టుబడిదారీ సమాజంలో బలమైన వర్గం ఇదే. ఈ వర్గం ఎప్పుడూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తుంది. ఊగిసలాట ప్రదర్శిస్తుంది. మంచి చెడు, యుద్ధమూ శాంతి, విషయం ఏదైనా ఈ వర్గానికిది ద్వంద్వ వైఖరి ఊగిసలాట. లాభాపేక్ష ఈ వర్గాన్ని నడిపిస్తుంది. తమకు ఏది లాభమో తేలిన తరువాత మాత్రమే ఈ వర్గం ముందడుగు వేస్తుంది. గత శతాబ్దంలో సోషలిస్టు ఉద్యమాలను, స్వాతంత్ర్య పోరాటాలనూ అణచటంలో బూర్జువా వర్గాలు తలమునకలుగా ఉన్నప్పుడు ఫాసిజం ఒక కొత్త శక్తిగా పుట్టుకొచ్చింది. సోషలిజానికే కాక ప్రజాస్వామ్యానికి కూడా ముప్పు తేగల ఈ శక్తిని అదుపు చేయగల స్థితిలోనే ఆయా దేశాల ప్రజాతంత్ర బూర్జువా వర్గాలు ఉన్నాయి. అయితే

ఈ ఫాసిజం సోషలిజాన్ని అణచగల మహాశక్తిగా భావించారు. తమ జోలికి రాకుండా సోషలిజాన్ని అణచటానికి గానూ ఫాసిజానికి అనేక రాయితీలిచ్చారు. జాతీయం గానూ, అంతర్జాతీయంగానూ తమకు ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు మాత్రమే ఫాసిజంతో తలపడ్డారు. అదే రెండవ ప్రపంచ యుద్ధం.

హిట్లర్ తన ఫాసిస్టు భావాలను ఎప్పుడూ దాచుకోలేదు. తాను రచించిన మెయిన్‌క్యాంప్ గ్రంథంలో తమ అధికారంలోకి వచ్చిన తదుపరి ఎటువంటి జర్మనీని నిర్మించేది, ఎటువంటి ప్రపంచాన్ని నిర్మించేదీ ముందుగానే విడమరిచి చెప్పారు. హిట్లర్ చాలా యుక్తిపరుడు అనటంలో సందేహం లేదు గానీ, అతను జర్మనీలో అధికారం చేజిక్కించుకోవటానికి అతని శక్తియుక్తుల కంటే తక్కిన జర్మన్ రాజకీయ పార్టీల అసమర్థత, అనైక్యత ముఖ్యంగా ఉపేక్షకు కారణమయ్యాయి. అతని నాజీపార్టీకి ఎప్పుడూ జర్మన్ పార్లమెంట్‌లో పూర్తి మెజారిటీ చిక్కలేదు. జులై 1932లో జరిగిన ఎన్నికల్లో 230 సీట్లు, నవంబరు 1932లో జరిగిన రీ ఎలక్షన్లో 192 సీట్లు (-38 సీట్లు) వచ్చి అతి పెద్ద పార్టీగా వచ్చినా నాజీ పార్టీకి పూర్తి మెజారిటీ దక్కనేలేదు. జనవరి 1933లో జర్మనీ ప్రెసిడెంట్ హిడన్ బర్గ్ హిట్లర్‌ను చాన్సలర్‌గా నియమించాడు. కమ్యూనిస్టులపై జర్మన్ పార్లమెంటు భవనం దహనం కేసును అక్రమంగా బనాయించి, వారిని అణచటానికి గానూ పార్లమెంట్‌లో ఎనేబిలింగు యాక్టు ప్రవేశపెట్టాడు. 441 అనుకూలం, 84 వ్యతిరేకం ఓట్లతో పార్లమెంట్ హిట్లర్‌కు విశేష అధికారాలిచ్చింది. కమ్యూనిస్టు సభ్యులను ఇదివరకే బహిష్కరించి ఉన్నారు. సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ సభ్యులు 84 మంది తప్ప మిగిలిన అన్ని ప్రజాస్వామ్యపార్టీలు ఆ బిల్లును మహదానందంగా బలపరిచాయి. ఈ విశేషాధికారాన్ని ఉపయోగించుకుని, ప్రభుత్వప్రాపకంతో ప్రచారం దౌర్జన్య కాండ నిర్వహించి కూడా 1933 నవంబర్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాజీ పార్టీకి 644లో 299 సీట్లు మాత్రమే వచ్చాయి. ఇక ఇవే ఆఖరి ప్రజాస్వామ్య ఎన్నికలు. ఎనేబిలింగు యాక్టుని ఉపయోగించి ముందుగా కమ్యూనిస్టు, తదుపరి సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీని రద్దు చేశాడు. అతని దురాగతాలకు భయపడిపోయిన మధ్యేవాద బూర్జువా పార్టీలు తమకు తామే రద్దు చేసుకున్నాయి. చివరకు హిట్లర్‌ను నెత్తిన పెట్టుకున్న మితవాద నేషలిస్టు పార్టీ కూడా హిడన్‌బర్గ్ మరణానంతరం తనకు తానుగా రద్దయిపోయింది. అపరిమిత అధికారాలు పొందిన నియంత హిట్లర్ జర్మనీని రెండవ ప్రపంచ యుద్ధం వైపు నడిపాడు.

ఇటలీ దేశంలో ఫాసిజానికి పిత అయిన ముస్సోలినీ అధికారంలోకి రావటానికి ఇన్ని తిప్పలు పడలేదు. ప్రధానమంత్రి పదవిని ఆయనకు పళ్లెంలో పెట్టి అప్పగించారు. పార్టీ విధానానికి వ్యతిరేకంగా మొదటి ప్రపంచ యుద్ధాన్ని సమర్థించినందుకు ఈయన్ని ఇటలీ సోషలిస్టు పార్టీ నుంచి బహిష్కరించారు. 1921లో జాతీయ ఫాసిస్టు పార్టీని స్థాపించారు. మార్చ్ ఆన్ రోమ్ పేరు మీద అక్టోబర్ 28, 1922న రోమ్ నగర ఆక్రమణకు సాయుధ మూకల్ని సిద్ధపరచాడు. సత్వరం స్పందించి ఈ సాయుధ సమీకరణను ఆపటానికి అప్పటి ప్రధాని లూయిగో ఫాక్టా అలసత్వం చూపాడు. ఆయన సిద్ధమయ్యేసరికి ఇటలీ రాజు విక్టర్ ఇమ్మాన్యుయేల్ -3 సమ్మతించక సాయుధ ఘర్షణలు ఆపే నెపంతో ముస్సోలినీకి ప్రధానమంత్రి పదవి కట్టబెట్టారు. ముస్సోలినీ వెంటనే ఇటలీని ఏక పార్టీ నియంతృత్వం దేశంగా మార్చి ఇటలీని రెండవ ప్రపంచ యుద్ధంలోకి దింపాడు.

అప్పటి ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశాలైన ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లు అంతర్జాతీయ విషయాలలో ప్రతీఘాత పాత్ర పోషించాయి. ఆపగల శక్తి ఉండి కూడా ఇటలీ, జర్మనీ విదేశీ ఆక్రమణలను ఉపేక్షించాయి. తమతో రక్షణ ఒప్పందాలున్న దేశాలను కూడా ఫాసిస్టుల దయకు వదిలి వేశాయి. ఫాసిస్టు ప్రమాదం గురించి అమెరికా చెస్తున్న హెచ్చరికలు ఫెడచెవిని పెట్టాయి. సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన ఫాసిస్టు వ్యతిరేక సంఘటనకు విముఖత చూపాయి. జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాలు కొమెంటరన్ (కమ్యూనిస్టు) వ్యతిరేక కూటమి కట్టినప్పుడు కూడా తమకి నష్టం లేదని భావించి ఉదాసీనంగా ఉన్నాయి. శాంతియుత పరిష్కారం అనే నెపంతో హిట్లర్ గొంతెమ్మ కోర్కెలు తీరుస్తూ పదే పదే అతనికి మోకరిల్లాయి. హిట్లర్ దయపొందటానికి తమ జాతీయ ప్రయోజనాలను కూడా ఫణంగా పెట్టారు. ఇంగ్లాండ్, ఫ్రాన్సుల అసమర్థత అర్థం చేసుకున్న తరువాత మాత్రమే హిట్లర్, ముస్సోలినీలు తమ విదేశీ ఆక్రమణలు మొదలుపెట్టారు. 1935 సంవత్సరంలో ఇటలీ అబిసీనియాపై దండెత్తటం మొదలు 1939లో జర్మనీ పోలెండ్‌ను ఆక్రమించే వరకు ఈ ఆక్రమణల పర్వం సాగింది. 19.6లో ఒప్పందం ప్రకారం నిస్సైనిక మండలంగా ఉంచవలసిన గ్రీన్‌లాండ్‌లోకి హిట్లర్ సైన్యాన్ని పంపినప్పుడు పరిస్థితులు అతనికి ఏ మాత్రం అనుకూలంగా లేవు. జర్మన్ ప్రజలు యుద్ధానికి వ్యతిరేకంగా ఉన్నారు. సైన్యంలో ఎక్కువ భాగం యుద్ధానికి విముఖం.

స్నేహదేశమైన ఇటలీ యుద్ధానికి సిద్ధంగా లేక ముస్సోలినీ మూడు నాలుగు సంవత్సరాలు గడువు అడుగుతున్నాడు. అన్నిటికనా ముఖ్యంగా యుద్ధానికి అవసరమైన ఆయుధ సంపత్తి వనరులు లేవు. ఒకవేళ సరిహద్దు దేశమైన ఫ్రాన్సు ఆ ప్రాంతంలోకి సైన్యాన్ని పంపి ప్రతిఘటిస్తే జర్మన్ సైన్యం ఖచ్చితంగా వెనుతిరిగి పారిపోవలసిన పరిస్థితి. అదే గనక జరిగి ఉన్నట్లయితే హిట్లర్ పతనం మొదలయ్యేది. ఎప్పుడు జర్మనీ దేశంలో భాగంగా ఉండని ఆస్ట్రియాను ఐక్య జర్మన్ జాతి అనే నెపంతో హిట్లర్ జర్మనీలో కలిపి వేశాడు. ముస్సోలినీ ప్రోద్బలంతో ఆస్ట్రియాలోని సోషలిస్టులను అణచివేసిన ఛాన్సలర్ డోల్‌ఫస్ ప్రభుత్వం ఈ ఆక్రమణను ప్రతిఘటించలేదు. ఈ డోల్‌ఫస్‌ను నాజీమూకలు హత్య చేశాయి) జెకొస్లోవియాలో భాగమైన సడటన్‌లాండ్‌లో జర్మన్ బాష మాట్లాడే ప్రజలు ఉన్నారు. ఈ ప్రాంతం జర్మన్‌లో ఎప్పుడూ లేదు ప్రజలు జర్మన్‌లో కలవాలని ఎప్పుడూ కోరలేదు. జెకోస్లోవేకియా ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మన్, ఇటలీ నాయకులు మ్యూనిచ్ ఒప్పందం పేరుతో 1938లో ఈ ప్రాంతాన్ని జర్మనీకి దత్త పరచారు. 11 వేల చదరపు కిలోమీటర్లు గల ఈ ప్రాం

నుంచి జర్మనేతర ప్రజలు వారి సర్వస్వం అక్కడ వదిలి పెట్టి బయటకు నడవవలసి వచ్చింది. హిట్లర్ జెకోస్లోవేకియా ప్రాంతాలను విడదీసి తరువాత ఆ రెండు ప్రాంతాలను ఆక్రమించాడు. అటుపక్క స్పెయిన్ దేశంలో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన పాప్యులారీ ఫ్రంట్ ప్రభుత్వంపై జనరల్ ఫ్రాంకో 1936లో తిరుగుబాటు చేసి కూలదోచిన సందర్భంగా అతనికి హిట్లర్, ముస్సోలిన్‌లు పూర్తి సైనిక సహాయం అందించగా, ప్రజాస్వామ్య పరిరక్షకులమని చెప్పుకునే ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు స్పెయిన్ ప్రజా ప్రభుత్వానికి ఎటువంటి సహాయం చెయ్యకుండా కూర్చున్నాయి. యూరప్ ఖండంలో స్పెయిన్ మూడవ ఫాసిస్టు దేశంగా ఆవిర్భవించింది. చివరకు హిట్లర్ పోలెండ్‌పై యుద్ధానికి దిగినప్పుడు తప్పనిసరై అతిబద్ధకంగా జర్మన్, ఇటలీలపై యుద్ధం ప్రకటించటంతో రెండవ ప్రపంచ యుద్ధం మొదలయ్యింది. పోలెండ్‌లో మిత్రదేశాలు దేశంలో చేసింది ఉత్తుత్తి యుద్ధమే. అందుకే దాన్ని కూర్చుని చేసిన యుద్ధం అన్నారు. 1935 నుండి 1939 మధ్య కాలంలో ఇటలీ, జర్మన్

పరిస్థితులన్నీ మితవాద రాజకీయం బలపడటానికి అనుకూలంగా ఉన్నాయి. వామపక్షాలు బలహీన పడటంతో ఆ మేరకు తక్కెడ మితవాదం వైపు మొగ్గు చూపింది. ఇప్పుడు జరుగుతుంది అదే. 28 దేశాలకు చెందిన 751 సభ్యులు గల యూరోపియన్ పార్లమెంటు 2019 ఎన్నికల్లో తీవ్ర మితవాద పార్టీల బలం ఊహించి నంత కాకపోయినా గణనీయంగా పెరిగింది. ఆ మేరకు మధ్యవాద వామపక్ష కూటముల సీట్లు తగ్గాయి. కొన్ని సభ్యదేశాలలో కూడా ఈ ధోరణి కనపడుతుంది. 2016 డిసెంబరు, 2019 డిసెంబరులో ఇంగ్లండ్‌లో జరిగిన రెఫరెండం బ్రెగ్జిట్ వైపు మొగ్గటం మితవాదం, ప్రాంతీయ వాదాల పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని చూపు తుంది. యూరపులోనే కాక ప్రపంచం నలుమూలలా ఇటువంటి పార్టీలు అంతో ఇంతో బలం పెంచుకోగలి గాయి. ఉన్నవి చాలక కొత్త పార్టీలు పుట్టుకొస్తున్నాయి. స్పెయిన్‌లో 2013లో అవతరించిన వోక్స్ పార్టీ 2019లో జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా 10 శాతం ఓట్లతో 24 మంది డెప్యూటీలను గెలిపించుకుంది.

దేశాలను సైనికీకరించారు. సైనికుల సంఖ్యను పెంచారు. ఆయుధ సంపత్తి పెంచారు. తాము ఆక్రమించిన దేశాలలోని భౌతిక వనరులను దోచుకుని యుద్ధావసరాలకు వినియోగించి అమితంగా బలపడి రెండవ ప్రపంచ యుద్ధానికి సిద్ధమయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధం జరిగిన క్రమాన్ని పక్కన పెట్టి యుద్ధానంతర ఫలితాలను విశ్లేషిస్తే ఫాసిజంపై విజయం సాధించింది మాత్రం సోషలిజమే. తదుపరి కాలంలో సోషలిజం అద్భుత విజయాలను నమోదు చేసింది. 1978 నాటికి 15 దేశాలలో సోషలిస్టు రాజ్యాలు ఏర్పడ్డాయి. ప్రపంచ విస్తీర్ణంలో 25 శాతం భూభాగంలో ప్రపంచ జనాభాలో 33శాతం ప్రజలు సోషలిస్టు పరిపాలనలో ఉన్నారు. అది పోరాటాల యుగం, వలస వాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటాలు కూడా సఫలీకృతమయ్యాయి. ప్రస్తుతం 61 వలసలు మాత్రమే ఉన్నాయి. అవి కూడా ఎక్కువ భాగం ద్వీపాలు, వలసలుగా కాక యుద్ధ స్థావరాలుగా ఉపయోగపడుతున్నాయి.

వర్తమానం : వలసవాద యుగం ముగిసింది. ఇది సామ్రాజ్యవాద యుగం. వలసదేశంలో విదేశీ పాలకులు ప్రత్యక్షంగా పాలనలో ఉంటారు. పరిపాలన క్రూరంగా ఉంటుంది. దోపిడీ దారుణంగా ఉంటుంది. వలసవాదానికి వ్యతిరేకంగా ప్రజలు కుల, మత, భాష, ప్రాంతీయ విభేదాలు మరచి ఐక్యంగా ఉద్యమించారు. సామ్రాజ్యవాదుల దోపిడీ ప్రత్యక్షంగా ఉండదు. బహుళజాతి కంపెనీలు, ఎగుమతులు, దిగుమతులపై పన్నులు, కరెన్సీ విలువల మార్పులు వంటి వివిధ రూపాలలో దోపిడీ పరోక్షంగా ఉంటుంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడం కష్టం. కార్మికుల స్థితిగతులు అప్పుడంత దుర్భరంగా లేవు. వేతనాలు పెరిగాయి. తెల్లకార్డు కార్మికులు పెరిగారు. కార్మికోద్యమంలోకి బూర్జువా పార్టీలకు కూడా సంఘాలున్నాయి. సోషలిస్టు పార్టీల గుత్తాధిపత్యం ఇప్పుడు లేదు. కార్మికోద్యమ ఉధృతి సన్నగిల్లింది. ప్రపంచమంతటా సోషలిస్టు ఉద్యమం బలహీనపడింది. చైనా, క్యూబా, ఉత్తర కొరియా, వియత్నాం, లావోస్‌లతో తప్ప తక్కిన సోషలిస్టు వ్యవస్థలు కుప్పకూలాయి. వామపక్ష పార్టీలు ప్రజాదరణ కోల్పోతున్నాయి. అనేక దేశాలలో ప్రజలను ఐక్యపరచగల స్వాతంత్ర్య, సోషలిస్టు, కార్మిక పోరాటాలు లేకపోవడం వల్ల ప్రాంతాలు, మతాలు, జాతుల మధ్య వైషమ్యాలు పెరగటానికి ఆస్కారం ఏర్పడింది.

పరిస్థితులన్నీ మితవాద రాజకీయం బలపడటానికి అనుకూలంగా ఉన్నాయి. వామపక్షాలు బలహీన పడటంతో ఆ మేరకు తక్కెడ మితవాదం వైపు మొగ్గు చూపింది. ఇప్పుడు జరుగుతుంది అదే. 28 దేశాలకు చెందిన 751 సభ్యులు గల యూరోపియన్ పార్లమెంటు 2019 ఎన్నికల్లో తీవ్ర మితవాద పార్టీల బలం ఊహించినంత కాకపోయినా గణనీయంగా పెరిగింది. ఆ మేరకు మధ్యవాద వామపక్ష కూటముల సీట్లు తగ్గాయి. కొన్ని సభ్యదేశాలలో కూడా ఈ ధోరణి కనపడుతుంది. 2016 డిసెంబరు, 2019 డిసెంబరులో ఇంగ్లండ్‌లో జరిగిన రెఫరెండం బ్రెగ్జిట్ వైపు మొగ్గటం మితవాదం, ప్రాంతీయవాదాల పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని చూపుతుంది. యూరపులోనే కాక ప్రపంచం నలుమూలలా ఇటువంటి పార్టీలు అంతో ఇంతో బలం పెంచుకోగలిగాయి. ఉన్నవి చాలక కొత్త పార్టీలు పుట్టుకొస్తున్నాయి. స్పెయిన్‌లో 2013లో అవతరించిన వోక్స్ పార్టీ 2019లో జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా 10 శాతం ఓట్లతో 24 మంది డెప్యూటీలను గెలిపించుకుంది. తీవ్ర మితవాద, జాతీయవాద పార్టీలు ఇలాగే అనేక పార్లమెంటులలో స్థానం సంపాదించుకున్నాయి. కొన్ని దేశాలలో సంకీర్ణ

ప్రభుత్వాలలో భాగస్వాములుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా, కెనడా, జెక్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, రుమేనియా, స్వీడన్, జపాన్, కొలంబియా, ఇండియా, టర్కీ హంగరీ, పోలెండ్ మొదలైన దేశాలలో అధికారంలో ఉన్నాయి. 2005లో లాటిన్ అమెరికా 3/4 వంతు ప్రజానీకం వామపక్ష ప్రభుత్వాల పాలనలో ఉన్నారని బీబీసీ నివేదిక. ఈ వామపక్ష వెల్లువ గులాబీ తరంగం అన్నారు. ఇప్పుడు నీలి తరంగం దానిని వెనుకకు నెట్టింది. మితవాదం పై చేయి మీద ఉంది. ఇప్పుడు మెక్సికో, అర్జంటీనా, ఉరుగ్వే, నికరాగ్వే, వెనుజులా, దేశాలలో మాత్రమే వామపక్ష ప్రభుత్వాలు ఉన్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కూడా ఈ వెల్లువలో భాగమే. ఎన్నికల ఫలితాలు, ప్రభుత్వాల ఏర్పాట్లు దాటి ఈ పరిణామాలను విశ్లేషించవలసి ఉంది. మితవాదానికి జాతీయవాదం తోడయితే అది ప్రమాదకరంగా మారుతుంది. సమాజాన్ని సంక్షోభంలో నెడుతుంది. ఇప్పుడు మితవాదం జనరంజక (పాపులిస్ట్) నినాదాలతో కొత్త రూపు తీసుకున్నది. దాన్ని నయా జాతీయవాదం అంటున్నారు.

నయా జాతీయవాదం : ఇది ఖచ్చితంగా ఫాసిజానికి తొలి రూపం. అసలు వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటాలకు ఊపిరూదిన జాతీయవాదాన్ని మినహాయిస్తే జాతీయవాదం ఎప్పుడూ రెండు అంచుల కత్తి, ప్రాంతాలను ప్రజలను కలిపేదీ అదే. చీల్చేదీ అదే. జన్యుపరమైన జాతి, మతం, భాష ఏదైనా జాతీయవాదానికి ప్రాతిపదిక కావచ్చు. ఇంగ్లీష్, జర్మన్, ఫ్రెంచి మూడు జాతులు కాలక్రమంలో దేశాలుగా ఏర్పడటానికి కారణం జాతీయవాదం. భారతదేశం నుండి పాకిస్తాన్ మతప్రాతిపదికపై విడిపోయింది. ఉర్దూని రాజభాషగా చేసి బెంగాల్‌ని నిర్లక్ష్యం చేసిన కారణంగా బంగ్లాదేశ్ పాకిస్థాన్ నుండి విడిపోవలసి వచ్చింది. జెకోస్లోవేకియా దేశం జెక్ రిపబ్లిక్, స్లోవేకియాలుగా విడిపోయింది. జాతీయ విభేదాలే. ఈ కలవటాలు, విడిపోవటాలు అంత సాఫీగా జరగవని ఎంతో కొంత ఘర్షణలు, రక్తపాతం తప్పనిసరని చరిత్ర చెబుతుంది. అందుకే జాతీయవాదం ప్రపంచం పాలిట మసూచి అని ఐన్‌స్టీన్ అన్నాడు. ఈ నయా జాతీయవాదం తీవ్రమితవాదం. జాతీయవాదాల కలయిక. ఎక్కడైనా జాతీయవాదులు అధిక సంఖ్యాక వర్గమయితే అల్పసంఖ్యాక వర్గాన్ని అణచివేస్తారు. వారు కనక అల్పసంఖ్యాకులు అయితే ఉగ్రవాదం చేపడతారు. అనేక దేశాల్లో బహుళ సంస్కృతులు గల ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారు. నయా జాతీయవాదం బహుళ సంస్కృతికి వ్యతిరేకం. ఒక దేశం ఒకే సంస్కృతి వారి నినాదం. అల్ప సంఖ్యాక వర్గాలను అణచివేసి లేదా దేశం నుండి తరిమివేసి తమ సంస్కృతిని కాపాడుకోవటం వారి కార్యాచరణ. ఇప్పుడు కొన్ని దేశాల్లో ముస్లింలకు వ్యతిరేకంగా కొన్ని దేశాల్లో వలస వచ్చిన చైనా వారికి, యూదులకు, స్లావు జాతికి, నల్లజాతి వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడుస్తున్నాయి. దేశ సమస్యలు పరిష్కారానికి ఈ అల్ప సంఖ్యాకులను అణచటమే మార్గమని ఈ నయా జాతీయవాదం ప్రజలను కూడగడుతుంది.

నయా జాతీయవాదం ప్రాంతీయ తత్వాన్ని నెత్తిన పెట్టుకుంటుంది. ఇతర దేశాలతో ఇచ్చిపుచ్చుకునే వైఖరి ఉండదు. [illegible] బలవంతమే మార్గమని నమ్ముతుంది. సరిహద్దులు స[illegible] కొత్తగా పుట్టిన పార్టీలు నినదిస్తున్నాయి. అంటే ఇతర దేశాల ఆధీనంలో ఉన్న భూభాగాలు ఆక్రమించుకోవటం. ఇది యుద్ధానికి దారి. ఫ్రాన్స్‌లో ఫ్రంట్ నేషనల్, గ్రీసులో గోల్డెన్ డాన్ పార్టీలు ఇందుకు ఉదాహరణ. యూరోపియన్ యూనియన్ నుండి బయటకు రావాలని అనేక యూరోపియన్ దేశాల జాతీయవాద పార్టీలు డిమాండ్ చేస్తున్నాయంటే పెరుగుతున్న ప్రాంతీయతత్వమే కారణం.

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మితవాద పార్టీలకు ఈ నయా జాతీయవాదం అక్కరకు వస్తుంది. పురాణ పురుషుల గాథ సాంప్రదాయాల పునరుద్ధరణ, జాతి ప్రత్యేకత, ఇటువంటి కార్యక్రమాలు ప్రజల మనోభావాలను ఉద్రిక్తపరుస్తాయి. అలాగే ఉగ్రవాదం, ఉ[illegible] కొరత వంటి సమస్యలకు కారణంగా మొత్తం మైనారిటీ వర్గాలను చూపటం, పొరుగుదేశాన్ని భూతంగా చూపటం ఇటువంటి కార్యక్రమాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలను రెచ్చగొట్టటానికి పనికి వస్తాయి. అధికారంలో ఉన్నప్పుడు తక్షణ సమస్యలను పరిష్కరించకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చి ప్రజలను తప్పుదారి పట్టించటానికి పనికొస్తాయి. భారతదేశంలో హిందూ జాతీయపార్టీ [illegible] రామమందిర నిర్మాణం, గో సంరక్షణ, ముస్లిం విడాకుల బిల్లు [illegible] నిర్మాణం, జాతీయ ఓటర్ల నమోదు చట్టం - ఇటువంటి ప్రణాళికలు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పయోగించుకుని దేశంలో అలజడి సృష్టిస్తుంది. అటు పాకిస్తాన్ జాతీయవాదం తమ దేశ సమస్యలను పక్కన పెట్టి కాశ్మీర్ అంశం మీదనే ముస్లిం జాతి భవిష్యత్తు, ఆధారపడినట్లు గర్జిస్తుంది. ప్రస్తుతం పాకిస్తాన్‌లో గానీ, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో గాని ప్రభుత్వ వ్యతిరేకత ముమ్మరంగా ఉంది. ప్రజల అసంతృప్తి పక్కదారి పట్టించటా ప్రస్తుతం కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు పరిచే ఆర్టికల్ 370 రద్దు గొప్పగా ఉపయోగపడుతున్నది. రెండు జాతీయవాద ప్రభుత్వాలు ఇరుగుపొరుగుగా ఉంటే ఎంత ప్రమాదమో ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తత చాటుతున్నాయి.

1929-33 ఆర్థిక మాంద్యం తదుపరి పరిణామాలు ఫాసిజ విజృంభణకు దారితీశాయి. అలాగే ప్రస్తుతం 2007-09 ఆర్థిక మాంద్యం కూడా నయా జాతీయవాదానికి చోటు ఇచ్చినట్లు కనబడుతుంది. నయా జాతీయవాదం అధికారంలో ఉంటే అది ఫాసిజంగా మారటానికి పెద్ద ఆటంకం ఉండదు. అంతర్యుద్ధాలకు, యుద్ధాలకు దారితీయవచ్చు. ఫాసిస్టు ప్రమాదాన్ని ఎదుర్కోవటానికి వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఒక్కటై కదలాలి. ఎన్నికల పొత్తులకు కాదు. దేశంలోని సామాజిక రాజకీయ, ఆర్థిక సమస్యల నిర్మాణాత్మక పరిష్కారం కోసం ప్రజల సమీకరించి ఉద్యమాలు నడపాలి. ప్రజల చైతన్యమే ఫాసిజానికి అడ్డుకట్ట. సక్రమమైన ఉద్యమాలు ప్రజలను చైతన్యపరుస్తాయి

పాలకులు సృష్టించిన వ్యవసాయ సంక్షోభం


తీవ్రమౌతున్న రైతుల బలవన్మరణాలు

బి. సాంబశివరావు (రైతుకూలీసంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్రకార్యవర్గ సభ్యులు)


రైతు లేనిదే రాజ్యంలేదు, రైతే దేశానికి వెన్నుముక, రైతుల శ్రేయస్సే మాకు ముఖ్యమని చెప్పే పాలకులే రైతుల వెన్నెముకలు విరుస్తున్నారు. బలవన్మరణాల పాలయ్యేలా చేస్తున్నారు.

నేటికీ వ్యవసాయరంగమే అత్యధిక దేశ ప్రజలకు ఉపాధి వనరుగా ఉన్నది. దేశ ప్రజలకు ఆహార పంటలు పండించే రైతాంగానికి పాలక ప్రభుత్వాల నుండి ఎటువంటి చేయూత లభించటం లేదు. సాగునీటిని అందించటంలోనూ, సంస్థాగత రుణాలు అందించటంలోనూ, సేద్యానికి అవసరమైన ఖాతి ధరలు తగ్గించటంలోనూ, పంటలకు న్యాయమైన ధరలు కల్పించటంలోనూ ఏ పార్టీ ప్రభుత్వమైనా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నాయి.

రైతు సేద్యానికి పెట్టుబడి చాలా కీలకమైంది. సేద్యానికి అవసరమైన ప్రతిదీ డబ్బుతోనే ముడిపడి ఉంది. చిన్న, సన్నకారు రైతులను, కౌలురైతులను పెట్టుబడి సమస్య తీవ్రంగా వెంటాడుతున్నది. వడ్డీ వ్యాపారుల కబంద హస్తాల నుండి రైతులను కాపాడటానికి బ్యాంకుల నుండి వారికి సంస్థాగత రుణాలు అందిస్తామని పాలకులు చెప్పే మాటలు ఆచరణలో అపహాస్యం అవుతున్నాయి. రిజర్వుబ్యాంక్ సూచనల మేరకు ప్రాధాన్యతా రంగాల్లో భాగంగా బడ్జెట్‌లో 18 శాతం నిధులు పంట రుణాలకు కేటాయించాలి. ఆ విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించబడటం లేదు. 27 శాతంకి మించి రైతులకు బ్యాంక్ రుణాలు అందటం లేదు. అందిన రుణాల్లో కూడా ఎక్కువభాగం భూస్వాములు, ధనిక రైతులే పొందుతున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన కోల్డ్ స్టోరేజీలు, కోళ్ళఫారాలు, చేపల చెరువులకు, ట్రాక్టర్లకు ఇచ్చే రుణాలు కూడా రైతులకు ఇచ్చే రుణాల్లో కలిపి లెక్కలు చెబుతున్నారు. 2019-20 సంవత్సరంలో సంస్థాగత రుణాల లక్ష్యం 84వేల కోట్లుకాగా అక్టోబరు ఆఖరుకు ఇచ్చింది 50 శాతం మేర కూడా లేదు.



రుణాలపై వడ్డీ వసూలు విషయంలో దేశీయ పాలకులకన్నా, బ్రిటీష్ వలస పాలకులే ఉదారంగా ఉన్నారు. రైతులకు ఇచ్చే రుణాలపై 4శాతం మించి వసూలు చేయరాదని, అది బారు వడ్డీ రూపంలో ఉండాలని, అసలుకు మించి వడ్డీ వసూలు చేయగూడదని వారు బ్యాంకులను ఆదేశించారు. దేశీయ పాలకులు మాత్రం బ్యాంక్‌లు ఇచ్చే రుణాలపై 9శాతం చక్రవడ్డీ రూపంలో బ్యాంకులకు అనుమతించారు.



రైతులు ఎదుర్కొంటున్న మౌలిక సమలు పరిష్కరించకుండా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎన్నికల సమయంలో రైతురుణాలు రద్దు చేస్తామని పాలక పార్టీలు ప్రకటిస్తున్నాయి. వారి మాటలు నమ్మిన రైతాంగం రుణాలు రద్దు అవుతాయని భావించి బ్యాంక్ అప్పులు తీర్చలేదు. రుణాలు రద్దు ప్రకటించిన రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు సక్రమంగా చెల్లించక పోవటం వలన బ్యాంక్‌లు చెల్లించాల్సిన రుణభారం ఎక్కువైంది. పంట రుణాలను ఏడాదిలోపు చెల్లిస్తేనే పావలా వడ్డీ వర్తిస్తుంది. ఆ గడువు దాటితే 9శాతం వడ్డీతో పాటు అపరాధ రుసుం కూడా రైతులు చెల్లించాలి. చాలా రాష్ట్రాల్లో రైతులు ఇందుకు గురయ్యారు.

తెలుగుదేశం పార్టీ 2014 ఎన్నికల్లో రైతులు అన్ని రకాల అప్పులు రద్దు చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. రుణాల రద్దు విషయంలో చంద్రబాబు ప్రభు త్వం మాటమార్చి, నామమాత్రపు రద్దు ప్రకటించి అదికూడా సకాలం లో బ్యాంక్‌లకు జమచేయలేదు. రుణాల రద్దు ఆశతో ఉన్న రైతులు గడువులోపు బ్యాంక్ రుణాలు తీర్చలేదు. ఫలితంగా 9 శాతం వడ్డీతో పాటు అపరాధ రుసుం చెల్లించాల్సి వచ్చింది. అసలుకు మించి వడ్డీభారం ఎక్కువైంది. రుణాలు రద్దుకాక అది ఎక్కువై, ఆర్థిక ఇబ్బందుల వలన రుణచెల్లింపులు చేయని రైతులకు తిరిగి బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదు. అసలు, వడ్డీ కలిపి రుణం ఇవ్వకుండానే దాన్ని రైతులకు రుణాలు ఇచ్చినట్లు నమోదు చేస్తున్నాయి. ఇది రైతులపై మరింత భారాన్ని పెంచుతున్నది. కౌలు రైతులకు కౌలు పత్రాలు లేవనే నెపంతో వారికి బ్యాంకులు రుణ నిరాకరణ చేస్తున్నాయి. కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయంగా ఉన్నాయే తప్ప కౌలుదారులకు కౌలు హక్కులు కల్పించలేకపోతున్నాయి. అది చేసిన చట్టాల్లోనే దాగి ఉంది. కౌలు రైతులకు రుణాలు ఇప్పిస్తామని చెప్పే మాటలు ఆచరణలో అమలు జరగక అపహాస్యమౌతున్నాయి. కౌలు హక్కులు లభించినప్పుడే బ్యాంక్ రుణాలు అందుతాయనే వాస్తవాన్ని తెలుసుకొని దాన్ని సాధించటానికి

ఉద్యమం తప్ప మరోమార్గం లేదని కౌలుదారులు గ్రహించాలి.

ఆర్థిక సంక్షోభంలో ఉన్న పేద, మధ్యతరగతి రైతులు బ్యాంక్ అప్పులు చెల్లించకపోతే వారి ఇండ్లను, పొలాలను, పశువులను, బ్యాంక్ అధికారులు జప్తు చేస్తున్నారు. ఈ విషయంలో వలస పాలకులకు ఉన్న హృదయం కూడా దేశ పాలకులకు లేదు. రుణాలు చెల్లించకపోతే రైతుల పొలాలను, ఇతర వస్తువులను జప్తు చేయరాదని బ్యాంక్‌లకు వారు ఉత్తర్వులు ఇచ్చారు. బడా వ్యాపారుల లక్షల కోట్ల రుణాలను మొండి బకాయిల పేరుతో రద్దు చేస్తున్న పాలకులు సంక్షోభంలో ఉన్న రైతుల కొద్దిపాటి అప్పులను మాత్రం రద్దు చేయటం లేదు. రైతులు అప్పులు చెల్లించకపోవటం వలనే బ్యాంక్‌లు నష్టపోతున్నాయని అధికారులు ఎలా చెప్పగలుగుతున్నారు. బడా వ్యాపారుల వలె మోసాలతో రుణాలు చెల్లించకపోవటం రైతులకు తెలియదు. అది రైతుల గుణం కాదు.

ఎరువులు నేడు సేద్యంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సస్య విప్లవం పేరుతో అధిక దిగుబడి కోసమంటూ విదేశాల నుండి హైబ్రీడ్ విత్తనాలు, రసాయనక ఎరువులు దిగుమతితో పాటు కొత్తకొత్త తెగుళ్ళు దేశంలో వచ్చిపడ్డాయి. రసాయనక ఎరువుల కొనుగోలుకు ప్రారంభంలో ప్రపంచబ్యాంక్ రైతులకు వాటిపై రాయితీలు ఇచ్చింది. అందుకు అలవాటు పడిన తర్వాత దాన్ని ఎత్తి వేసింది. నేడు రసాయనక ఎరువులు వాడందే పంట దిగుబడులు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రపంచవ్యాపితంగా గత సంవత్సరం 19.90 కోట్ల టన్నుల రసాయన ఎరువులు వాడితే, మనదేశంలోనే ఐదుకోట్ల టన్నుల వినియోగం జరిగిందంటే వాటి వాడకం దేశంలో ఏ స్థాయిలో ఉందో వెల్లడౌతున్నది. ఫలితంగా పంట భూములన్నీ గుల్లబారిపోవటమే కాకుండా విషపూరితమౌతున్నాయి.

సాంప్రదాయ ఎరువుల వాడకం కనుమరుగౌతూ, రసాయనక ఎరువులు సేద్యాన్ని ఆక్రమించటంతో వాటి ధరలను కంపెనీలు విపరీతంగా పెంచుతున్నారు. ప్రపంచబ్యాంక్ ఒత్తిడి తల ఊపుతూ వస్తున్న పాలకులు ఎరువులపై సబ్సిడీని క్రమక్రమంగా తగ్గిస్తున్నారు. 2012 వరకు ఎరువుల ధరలను కేంద్రప్రభుత్వమే నిర్ణయించేది.

ఆ తర్వాత యూరియా ఎరువు ధరను మాత్రమే కేంద్రం నిర్ణయించి, మిగతా వాటి ధరల నిర్ణయాన్ని అవి తయారు చేసే కంపెనీలకే వదిలివేసింది. లాభార్జనే ధ్యేయంగా పెట్టుకొన్న కంపెనీలు ఆరు సంవత్సరాల కాలంలో గతంలో ఉన్న ధరల కన్నా మూడు రెట్లకు పైగా ఎరువుల ధరలు పెంచాయి. ఎరువుల ధరల నిర్ణయాన్ని కంపెనీలకు వదిలివేయటమే కాకుండా ఎరువులకు ఇచ్చే సబ్సిడీని తగ్గించుకొనేందుకు పోషక విలువల సబ్సిడీని పాత సబ్సిడీ స్థానంలో ప్రవేశపెట్టింది. దాని ఫలితంగా అనేక ఎరువులకు ఇచ్చే సబ్సిడీ పెద్దమొత్తంలో తగ్గిపోయింది. ఆ తగ్గింపు ఇలా ఉంది.

2011-12 సంవత్సరంలో నత్రజనిపై రూ.27.15/-లు, భాస్వరంపై రూ.32.23/-లు, పొటాషియంపై రూ.26.75/-లు సబ్సిడీ ఉండడగా 2018-19 నాటికి రూ.18.19/- లు, రూ.18.21/-లు, రూ.11.12/-ల కు పడిపోయింది.

2010-11 సం॥ నుండి 2018-19 సం॥ మధ్య అన్ని రకాల ఎరువులపై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 65వేల నుండి 74వేలకు పెంచింది. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల్లో రైతులకు (భూకామందులు) ఇచ్చే రాయితీ గమనిస్తే మన దేశంలో రైతులకు ఇచ్చే రాయితీ సముద్రంలో నీటిబొట్టులాంటిది. దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతులకు ఇస్తున్న రాయితీని భారంగా భావిస్తున్న దేశ పాలకులు పరిశ్రమాధిపతులకు లక్షల కోట్ల రూపాయల్లో రాయితీలు ఇస్తున్నారు. ఇది రైతులయెడల పాలకులు చూపిస్తున్న వివక్షతకు, వ్యతిరేకతకు నిదర్శనం.

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ, పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి నిరంతరం పెరుగుతున్న పంట ఖర్చులను భరిస్తూ రైతాంగం చెమటోడ్చి పంటలు పండిస్తుంటే, ఆ పంటలకు న్యాయమైన ధరలు లభించటం లేదు. కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం పంటలకు ప్రకటించే మద్దతు ధరలకు శాస్త్రీయ విధానం కరువైంది. పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పుల వడ్డీని ప్రమాణంగా తీసుకొని మద్దతు ధరలు ప్రకటిస్తే వాస్తవ పంట ఖర్చుగా ఉంటుంది కేంద్రం మాత్రం పంట ఖర్చునే ప్రమాణంగా తీసుకొంటుంది. స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా పంటఖర్చుతో పాటు రైతు పొలానికు కౌలు కట్టి ఆ మొత్తానికి అదనంగా 50 శాతం పెంచి మద్దతు ధరలను ప్రకటించాలనే డిమాండ్ ముందుకు రావటంతో ఈ సంవత్సరం పంట ఖర్చులను మాత్రమే పరిగణనలోకి తీసుకొని దానిపై 50శాతం అదనంగా పెంచి మద్దతు ధరలను ప్రకటించింది. మద్దతు ధరల విషయంలో స్వామినాథన్ సిఫార్సులు అమలు జరపాలనే సంఘాలు, వ్యక్తులు, ఆయన సిఫార్సులో కౌలు ఖర్చు లేదన్న వాస్తవాన్ని ఎందుకు చూడటం లేదు. ఇలా ప్రకటించే మద్దతు ధరలు 50శాతం పైగా ఉన్న కౌలు రైతులకు తీవ్రమైన నష్టాన్ని కలుగచేయటమే కాకుండా సొంత భూమి ఉన్నవారికి కూడా పెద్ద ఉపయోగకరమేమీ కాదు. రైతుల ఆదాయం (% పెరిగిందని చెప్పేవారు, 11% పంట ఖర్చులు పెరిగిన విషయం మర్చిపోతున్నారు.

ప్రతి సంవత్సరం జూన్‌లో కేంద్రప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించినా అవి అమల్లోకి వచ్చేది. అక్టోబరు ప్రారంభం నుండే తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబరు నుండే కొత్తపంటలు రావటంతో వాటికి కూడా మద్దతు ధరలు వర్తింపచేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతున్నా కేంద్రంనుండి ఎటువంటి స్పందన లేదు. గత సంవత్సరంలో అనేక పంటలకు మద్దతు ధర లభించలేదని భారత వ్యవసాయశాఖ ధరల కమిషన్ (పీఏసీపీ) తాజా నివేదికలో పేర్కొంది.

పత్తి, నూనెగింజలు, మొక్కజొన్న మొదలైన పంటలకు ధరల్లో ఏర్పడుతున్న వ్యత్యాసాన్ని చెల్లించే పథకం (పీడీపీఎస్) అమలు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మార్కెట్‌లో రైతు అమ్మినప్పుడు లభించిన ధర, కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకన్నా తక్కువ ఉంటే ఆ వ్యత్యాసాన్ని ప్రభుత్వం రైతులకు చెల్లించాలన్నది పీడీపీఎస్ విధానం ఈ సిఫార్సు

అమలుపై కేంద్రం నోరు విప్పలేదు. 2017లో మధ్యప్రదేశ్ ప్రభుత్వం 'భవంతర్ బుగ్గాన్ యోజన' (బీబీవై) పేరుతో ప్రయోగాత్మకంగా అమలు జరిపి, ఆ తర్వాత నిలిపివేసింది. ఆ రాష్ట్ర వ్యాపారులు, రైతులను మోసం చేసే విధానాలను ప్రభుత్వం అడ్డుకోకపోవటంతో ఈ పథకం పక్కదారి పట్టింది. వ్యాపారుల మోసాన్ని అరికట్టే విధంగా బీబీవై విధానంలో మార్పులు చేసి పీడీపీఎస్ రూపంలో అమలు చేయాలని సీఏసీపీ కేంద్రానికి సిఫార్సుచేసింది. గత నాలుగు సంవత్సరాల్లో ఒక పంటలకు వచ్చిన సగటు ధరను ప్రామాణికంగా తీసుకొని ఈ సంవత్సరం ప్రకటించిన మద్దతు ధరకు మధ్య వ్యత్యాసం ఆ సొమ్మును పీడీపీఎస్ ద్వారా చెల్లించాలని చెప్పింది. ఈ ప్రామాణికం సరైంది కాదు. దాని వలన రైతాంగానికి పెద్దగా ఊరట లభించదు. అలాకాకుండా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మద్దతు ధర మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసం ఉన్న దాన్ని ప్రభుత్వం చెల్లించాలి. సీఏసీపీ సిఫార్సుల మేరకు కూడా అమలుకాకపోవటం వలన మార్కెట్ మాయాజాలానికి రైతులు గురౌతూనే ఉన్నారు.

మద్దతు ధరలను ప్రకటిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి. రాష్ట్రాలు మాత్రం కేంద్రమే కొనుగోలు చేయాలని కోరుతున్నాయి. కేంద్రం మాత్రం వ్యవసాయ ఉత్పత్తులను ఒక రాష్ట్రంలో పండే ఆహారధాన్యాలు, నూనెగింజలు పప్పుధాన్యాల్లో ఒక్క పంట మొత్తం దిగుబడిలో 25శాతం మాత్రమే కొంటానని ప్రకటించింది. ఇంతకుముందు 40 నుండి 50శాతం వరకు కేంద్రం కొనేది దాన్ని 25%కి అది కొన్ని పంటలకేననటం రైతుల పంటలను కొనుగోలు చేసే బాధ్యత నుండి పూర్తిగా తప్పుకోబోతున్నానని పరోక్షంగా చెప్పటమే. రాష్ట్ర ప్రభుత్వాలు పంటల కొనుగోలు విషయంలో తమ బాధ్యతను విస్మరిస్తున్నాయి. తమవద్ద నిధులు లేవని వాటిని సమకూర్చితే ఆ మేరకు కొనుగోలు చేస్తామని కొద్దికాలం క్రితం జరిగిన జాతీయ వ్యవసాయ సదస్సులో పేర్కొన్నాయి. పంటల కొనుగోళ్ళ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలేనితనానికి ఇది నిదర్శనం. జొన్న, మొక్కజొన్న పంటలను ఆహార పంటలుగా గుర్తించి కేంద్రం మద్దతు ధరలను ప్రకటించినా అనేక రాష్ట్రాల్లో 25% మేరకూడా కొనుగోలు చేయటం లేదు. రేషన్‌కార్డుల్లో వాటిని విక్రయించే రాష్ట్రాల్లో మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రప్రభుత్వం నిబంధన విధించింది. ఈ నిబంధనను అడ్డుపెట్టుకొని తెలుగు రాష్ట్రాల్లో ఒక్క కిలోకూడా కొనటం లేదు.

2018-19 సంవత్సరంలో మద్దతు ధరలతో పంటలను కొన్న శాతం

పంట	దిగుబడిలో కొనాల్సిన శాతం	కొనుగోలు చేసిన శాతం
కందులు	23	8.32
పెసలు	19	13.84
మినుములు	22	15.32
సెనగ	23	7.70
వేరుశనగ	19	11.08
సోయాచిక్కుడు	18	12.39
ఆముదం	19	12.40
పప్పుధాన్యాలు	22.18	9.38
నూనెగింజలు	18.08	11.69

21.11.2019 ఈనాడు

ఈ పట్టికను పరిశీలిస్తే 25శాతం మేరకు కూడా కేంద్రం రైతుల నుండి కొనుగోలు చేయటం లేదని, మొక్కుబడి కొనుగోళ్ళకే పరిమితమౌతున్నదని తేటతెల్లమౌతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవటానికి ప్రైవేట్ వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి రైతులు వారి దోపిడీకి గురౌతున్నారు.

బహిరంగ మార్కెట్‌లో పంటల ధరలు తగ్గినప్పుడు, మద్దతు ధర చెల్లించి రైతునుండి పంటలను కొని రైతాంగాన్ని ఆదుకొంటున్నాని ప్రభుత్వాలు ప్రచారం చేసుకొంటున్నాయి. ప్రభుత్వం చేసే స్వల్ప కొనుగోళ్ళు కూడా ఆచరణలో వ్యాపారులకే ఉపయోగపడుతున్నాయి. 2017లో 5450రూ. ఇచ్చి రైతుల నుండి కందులను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేశాయి. వాటిని ప్రజలకు అమ్మకుండా 6 నెలల పాటు నిల్వ ఉంచి, డిసెంబరులో కొత్తపంట మార్కెట్‌కి వచ్చే సమయంలో క్వింటా 3234 రూ.కు వ్యాపారులకు అమ్మారు. ఇవి మార్కెట్‌ని ఆక్రమించటంతో కొత్తపంటధర పతనమైంది. మరుసటి సంవత్సరం కూడా రైతుల నుండి కొనుగోలు చేసిన కందులను మరలా కొత్తపంట వచ్చే సమయంలో తక్కువ ధరకు వ్యాపారులకు అమ్మేందుకు టెండర్లు పిలిచారు. ఈ విధంగా ప్రభుత్వాలు వ్యాపారులతో లాలూచిపడి తమ ప్రయోజనం నెరవేర్చుకొంటున్నాయి. వ్యాపారులకు అమ్మిన ధరలకే మార్కెట్‌లో విక్రయించి ఉంటే కొనుగోలుదారులకు తక్కువ ధరకు దక్కటమే కాకుండా మార్కెట్‌లో ధర పతనమయ్యేదికాదు. మద్దతు ధరకు కొన్న వాటిని, కొత్త పంట వచ్చే సమయంలో టెండర్ల ద్వారా తక్కువ ధరకు అమ్మే విధానాన్ని ఆపి వేయాలని 2018లో సీఏసీపీ కేంద్రానికి సిఫార్సు చేసింది. అయినా కేంద్రంలో చలనం కన్పించలేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామమాత్రపు కొనుగోళ్ళతో సరిపెట్టటం, వ్యాపారులు, కొనుగోళ్ళను స్థంభింపచేయటంతో రైతాంగం పంటలను అమ్ముకోవటం సమస్యగా మారింది. వ్యాపారులు చెప్పిన ధరలకు అమ్ముకోవటమా లేక నిలబెట్టటమా అన్న పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతుల వద్ద పంట నిల్వలు పేరుకుపోయాయి. ఈ సంవత్సరం కొత్తపంట రావటంతో ధాన్యం నిల్వల పరిమాణం మరింత పెరిగే అవకాశం ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంటలు అమ్ముడుపోక, అప్పులు తీరక, కుటుంబ అవసరాలకు చేతిలో డబ్బులేక రైతులు అనేక అవస్థలు పడుతున్నారు.

పంటలు అమ్ముకోవటానికి రైతులు మార్కెట్ యార్డుకి వెళ్తే అక్కడా వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎత్తుడు, దించుడు కూలి

రైతులే భరాయించాలి. మార్కెట్ రుసుం చెల్లించాలి. అమ్మకానికి పెడితే పంట నాణ్యతలేదని, తేమ ఉందని, తాలు ఉందని అధికారులు ధరను దిగ్గోస్తున్నారు. తమకనుకూలమైన ధర లభించనప్పుడు నిల్వ చేసుకొందామన్నా గోదాముల కొరత వెన్నాడుతున్నది. ఆరు బయటే నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితుల్లో వర్షాలకు తడిసిపోవటంతో తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ గోదాములను అమ్మి వేయటం లేదా ప్రైవేట్ వ్యక్తులకు లీజ్‌కి ఇచ్చిన ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో 1,054 గిడ్డంగులు ఉన్నాయి. ఇవి పంటల నిల్వలకు ఏ మాత్రం సరిపోవటం లేదు. గిడ్డంగుల సమస్యలను పరిష్కరిస్తామని గత పాలకులు మాటలు చెబుతూనే ఉన్న వాటినే అమ్మి వేయటం వారి స్వభావానికి అద్దం పట్టింది.. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 875 నిల్వ గిడ్డంగులు నిర్మిస్తానని చెబుతున్నది. ప్రతి నియోజకవర్గంలో ఐదు గోదాముల లక్ష్యం అంటున్నది. ఇవి ఎంతవరకు ఆచరణలోకి వస్తాయో వేసి చూడాల్సి ఉంది.

నేటి వ్యవసాయ సంక్షోభం పాలకులు సృష్టించిందే. భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువని, వాటిని తక్కువ ధరలకు అమెరికా నుండి దిగుమతి చేసుకొని, రైతుల భూములను కాంట్రాక్టు, కార్పొరేట్ సంస్థలకు లీజుకివ్వటమో లేదా అమ్ముకొనేలా దేశీయ పాలకులపై అమెరికా సామ్రాజ్యవాదులు ఒత్తిడి పెంచుతున్నారు. అందుకు అనుగుణంగా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను పెంచి పంట ఖర్చులు పెరిగేలా చేయటం, నామమాత్రపు పంట రుణాలు ఇవ్వటం, పంటలకు న్యాయమైన ధరలు కల్పించకపోవటం, నామమాత్రపు కొనుగోళ్ళకే పరిమితం చేయటం, వ్యవసాయం నష్టదాయకం అన్న అభిప్రాయాన్ని రైతుల్లో కలుగజేసి, వారిని వ్యవసాయ నుండి వైదొలిగేలా చేసి, వారే కార్పొరేట్ సంస్థలకు భూములు ఇచ్చేలా చేయటం తదితర విధానాలు అమలు జరుపుతున్నారు. వీటి ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం.

ప్రకృతి వైపరీత్యాలతో పాటు ప్రభుత్వ విధానాల ఫలితంగా పెరుగుతున్న పంట ఖర్చులు, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, పండిన పంటలకు న్యాయమైన ధరలు లభించకపోవటంతో వ్యవసాయం నష్టదాయకంగా మారి అప్పుల ఊబిలో కూరుకుపోయి దాన్నుండి బయటపడే మార్గంలేక బలవన్మరణాల పాలౌతున్న రైతుల కుటుంబాల ఆర్తనాధాలు గుండెలను పిండి వేస్తున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ (ఎస్‌సీ ఆర్‌బీ) వెల్లడించిన వివరాల ప్రకారం 1995 నుండి 2016వరకు 3 లక్షల 30 [illegible] 407 మంది రైతులు బలిపీఠాన్ని కౌగిలించుకొన్న దే[illegible] పూర్తిస్థాయిలో పరిశీలించే ఈ సంఖ్య ఇంకా లక్షల్లోనే పెరుగుతుం[illegible] ఈ సంస్థ లెక్కలు ప్రకారమే 2016లో దేశవ్యాపితంగా 11,3[illegible]9 మంది రైతులు, వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలు చేసుకొన్నారు. [illegible] రోజుకి 31 మంది, నెలకు 948మంది అశువులుబాశారు. [illegible] నివేదికలోనే 2014లో 12,360 మంది, 2015లో 12,[illegible] మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. రైతుల బలవన్మరణాల జాబితాలో కొన్నాళ్ళుగా అగ్రస్థానంలో కొనసాగుతున్న మహారాష్ట్రంలో 201[illegible]లో 4వేలకు పైగా రైతులు బలవన్మరణాలపాలు కాగా, 2,07[illegible] మందితో కర్ణాటక, 1,321 మందితో మధ్యప్రదేశ్, 804మందితో ఆంధ్రప్రదేశ్, 682మందితో చత్తీస్‌ఘడ్, 645 మందితో తెలంగాణ ఆ తర్వాతి స్థానాలను ఆక్రమించాయి. పశ్చిమ బెంగాల్‌లో పూర్తి వివరాలు తెలియచేయకపోయినా ఎన్‌సీఆర్‌బీ తాజా నివేదికలో, [illegible] మంది రైతులు, 5,109 మంది వ్యవసాయ కూలీల ప్రాణాలు బలవన్మరణాలకు గురయ్యాయి. వ్యవసాయంలో ఎంతో అభివృద్ధి సాధించి, 2017-1[illegible]లో వరి ఉత్పత్తిలో అత్యుత్తమ ఫలితాలను సాధించి ప్రతి[illegible] క్రిషికర్మాన్ అవార్డు అందుకున్న పంజాబ్‌లో 2017 ఏప్రిల్ 1 నుండి 2019 ఆగస్టు 31 వరకు 1280 మంది రైతులు, వ్యవసాయ కూలీలు బలవన్మరణాలకు గురయ్యారంటే వ్యవసాయ సంక్షోభం లోతును తెలియచేస్తున్నది.

నేటి వ్యవసాయ సంక్షోభం పాలకులు సృష్టించిందే. భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువని, వాటిని తక్కువ ధరలకు అమెరికా నుండి దిగుమతి చేసుకొని, రైతుల భూములను కాంట్రాక్టు, కార్పొరేట్ సంస్థలకు లీజుకివ్వటమో లేదా అమ్ముకొనేలా దేశీయ పాలకులపై అమెరికా సామ్రాజ్యవాదులు ఒత్తిడి పెంచుతున్నారు. అందుకు అనుగుణంగా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను పెంచి పంట ఖర్చులు పెరిగేలా చేయటం, నామమాత్రపు పంట రుణాలు ఇవ్వటం, పంటలకు న్యాయమైన ధరలు కల్పించకపోవటం, నామమాత్రపు కొనుగోళ్ళకే పరిమితం చేయటం, వ్యవసాయం నష్టదాయకం అన్న అభిప్రాయాన్ని రైతుల్లో కలుగజేసి, వారిని వ్యవసాయం నుండి వైదొలిగేలా చేసి, వారే కార్పొరేట్ సంస్థలకు భూములు ఇచ్చేలా చేయటం తదితర విధానాలు అమలు జరుపుతున్నారు. వీటి ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం.

వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదులకు అనుకూల[illegible] విధానాలు అమలుచేస్తూ, రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే పాలకులను వ్యతిరేకిస్తూ, దేశీయ వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలనీ, పంట ఖర్చులు తగ్గించే విధంగా వ్యవసాయ [illegible] పెంచాలనీ, పంటలకు న్యాయమైన ధరలుచెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ యావన్మంది రైతాంగం, గ్రామీణ పేదలు [illegible] ఉద్యమించాలి.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం

గతం - వర్తమానం

ఎం.సి. వెంకటేశ్వర్లు

రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టుల ఓటమి దగ్గర పడే కొలది వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీల వ్యూహాలు, ఎత్తుగడలలో మార్పులొచ్చాయి. ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలలో ఆయా దేశాల స్థానిక పరిస్థితులు, వర్గ శక్తుల పొందికననుసరించి ఎత్తుగడలు రూపొందించుకున్నాయి. ఈ పరిస్థితుల్లో అంతర్జాతీయంగా ఒకే కేంద్రం నుండి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడపడం కష్టమన్న అభిప్రాయానికి కొమింటర్న్ కార్యవర్గం వచ్చింది. దరిమిలా 1943 జూన్ 10వ తేదీన కొమింటర్న్‌ను రద్దు చేస్తూ కార్యవర్గం, కార్యదర్శి వర్గం, అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ తీర్మానాన్ని ఆమోదించాయి.

దాదాపు 25 సంవత్సరాల పాటు కొమింటర్న్ ప్రపంచ కార్మికోద్యమానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి సేవలందించింది. మానవ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించింది. ఫాసిజంపై విజయం, జనతంత్ర ప్రజాస్వామ్య దేశాల ఆవిర్భావం, ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణంతో ఈ నూతన అధ్యాయం ప్రారంభమయింది. సామ్రాజ్యవాద వలస వ్యవస్థ నిర్మూలనను త్వరితం చేసింది. పెట్టుబడిదారీ దేశాలలో కార్మికోద్యమానికి నూతన జవసత్వాలను కలిగించింది.

మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ విప్లవ సాంప్రదాయాలను, విప్లవ పార్టీ యొక్క సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ సూత్రాలు, వర్గ పోరాటాలను రూపొందించుటలో కొమింటర్న్ అందించిన సేవలు ఈ నాటికి విలువైనవే. సామాజికాభివృద్ధి నియమాలు, వర్గ పోరాట నియమాలపై మార్క్స్, ఏంగెల్స్, లెనిన్‌లు రూపొందించిన సిద్ధాంతం నేటికీ ఆచరణ యోగ్యమే. అయినా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ బలాబలాలలో వచ్చిన మార్పు, వలస వ్యవస్థ విచ్ఛిన్నం, నూతన స్వతంత్ర దేశాల ఆవిర్భావం, రాజకీయంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బలంగా నాటుకుపోవడం నూతన తరహా పోరాటాలకు నాంది పలికింది. సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటుతో పాటు, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు బలంగా తయారయ్యాయి. సామ్రాజ్యవాదమూ ఎత్తుగడలను మార్చుకున్నది.

ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య అంతర్జాతీయ సంబంధాల సమస్య, అంతర్జాతీయ పెట్టుబడికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవ పోరాటాన్ని సమన్వయం చేసే సమస్య నూతన స్వరూపాన్ని ధరించింది. అతి కీలకమూ, అత్యంత తక్షణ సమస్య అయింది. నూతన పరిస్థితులకనుగుణంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో అంతర్జాతీయతను పటిష్టం చేయుట, వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీల స్వతంత్రతను, సమానత్వాన్ని గుర్తిస్తూ అంతర్జాతీయ సమస్యలపై సమన్వయం చేయుట, స్థానిక పరిస్థితులు, ప్రజాస్వామిక శక్తుల ఐక్యత తదితర సమస్యల కనుగుణంగా అంతర్జాతీయ విప్లవ సిద్ధాంతం, ఆచరణ సూత్రాలను సమిష్టిగా రూపొందించే కర్తవ్యం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎదురయింది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సాధారణ పంథా

రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజం ఓటమి – రష్యా విజయానికి కీలకపాత్ర వహించిన కామ్రేడ్ స్టాలిన్ చనిపోయిన తరువాత సోవియట్ రష్యా కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభ 1956 ఫిబ్రవరి 14 నుండి 25 వరకు మాస్కోలో జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ కృచ్చే స్టాలిన్ వ్యక్తి పూజను, ఆయన హయాంలో (రెండవ ప్రపంచ యుద్ధంలో) కమ్యూనిస్టు పార్టీలో అంతర్గతంగా జరిగిన ఘోర తప్పిదాలను బహిర్గతం చేశాడు. అవి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చర్చలకు దారి తీశాయి. సోవియట్ రష్యా అంతర్గత ఆర్థిక విధానాలతో పాటు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పాత్ర, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచంలో చోటు చేసుకున్న రాజకీయ మార్పులకనుగుణంగా నూతన దృక్పథాన్ని ఆవిష్కరింపజేసింది.

అదే సందర్భంలో మూడవ ఇంటర్నేషనల్ (కొమింటర్న్) రద్దయిన తరువాత మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి సాధారణ పంథా లేదా ఉమ్మడి పంథాను రూపొందించుకోవడానికి 1957, 1960, 1969 సంవత్సరాల్లో ప్రపంచ కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల సమావేశాలు మాస్కోలో జరిగాయి.

1957 నవంబరు 16 నుండి 19 వరకు జరిగిన సమావేశాలకు అంతర్జాతీయ కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీలకు చెందిన 64 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మార్క్సిజం, లెనినిజం ఒరవడిలో ప్రపంచ పరిణామ క్రమంలో ఏర్పడ్డ నూతన లక్షణాలను, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కార్మిక, శ్రమజీవుల, ఇతర ప్రజాస్వామిక శక్తుల ఐక్య పోరాట రూపాలు, శాంతి ప్రజాస్వామ్యం సోషలిజాలకై జరిగే పోరాటంలో కమ్యూనిస్టు పార్టీల వ్యూహం ఎత్తుగడలను ఈ పత్రాలు అభివృద్ధిజేశాయి. ఆధునిక యుగాన్ని గురించిన సర్వ సమగ్ర నిర్వచనంతో పాటు, యుద్ధానంతర కాలంలోని విప్లవ పోరాటం యొక్క చారిత్రక పరిస్థితులను పరిశీలించాయి.

"నేటి యుగపు ప్రధాన లక్షణమేమంటే పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పరివర్తన చెందుట. రష్యాలో మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవంతో ఇది ప్రారంభమయింది" అని 1957 సమావేశం ప్రకటించింది. "ఈనాడు సమాజ చారిత్రకాభివృద్ధి ప్రధాన సారాంశాన్ని, ప్రధాన ధోరణిని, ప్రధాన లక్షణాలను నిర్ణయించేది ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగాను, సమాజాన్ని సోషలిస్టు

పరివర్తన చెందించేందుకు పోరాడుతున్న శక్తులు" అని 1960 మాస్కో ప్రకటన వెలువరించింది. 1960 ప్రకటన "యుద్ధం అనివార్యం కాదు, యుద్ధాన్ని నివారించవచ్చు, శాంతిని సంరక్షించవచ్చు, సుస్థిరపరచవచ్చు" అని కూడా ప్రకటించింది.

స్థూలంగా చెప్పాలంటే ప్రపంచం సామ్రాజ్యవాద, సోషలిస్టు వ్యవస్థల క్రింద చీలి ఉన్నది. అనేక దేశాలు వలసాధిపత్యం నుండి స్వతంత్రం సంపాదించుకున్నాయి. జాతీయోద్యమాలు అంత్య దశకు చేరుకున్నాయి. ప్రపంచంలో బలాబలాలలో మార్పు వచ్చింది. అదే సందర్భంలో యుద్ధానంతరం వార్సా, నాటో సైనిక కూటాలేర్పడ్డాయి. సోవియట్ రష్యా, అమెరికాల మధ్య ఆయుధపోటీ తీవ్ర స్థాయికి చేరింది.

స్థూలంగా చెప్పాలంటే ప్రపంచం సామ్రాజ్యవాద, సోషలిస్టు వ్యవస్థల క్రింద చీలి ఉన్నది. అనేక దేశాలు వలసాధిపత్యం నుండి స్వతంత్రం సంపాదించుకున్నాయి. జాతీయోద్యమాలు అంత్య దశకు చేరుకున్నాయి. ప్రపంచంలో బలాబలాలలో మార్పు వచ్చింది. అదే సందర్భంలో యుద్ధానంతరం వార్సా, నాటో సైనిక కూటాలేర్పడ్డాయి. సోవియట్ రష్యా, అమెరికాల మధ్య ఆయుధపోటీ తీవ్ర స్థాయికి చేరింది. అణ్వాయుధ గుట్టలు పేరుకుపోయాయి. అణు యుద్ధం వస్తే విజేతలు, పరాజితలు అంటూ ఉండరు. మొత్తం నాశనం తప్ప.

ఈ నూతన పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలు పెట్టుబడిదారీ విధానానికి, సోషలిజానికి మధ్య ప్రధాన వైరుధ్యమని, పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పసరివర్తన చెందడమే నేటి యుగ లక్షణమని, తరుణ స్వతంత్ర దేశాలు ఆర్థికంగా నిలబడటానికి సోషలిస్టు దేశాలు ఆర్థిక సహాయం చేయుట ద్వారా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను పటిష్టం చేయవచ్చుని సూత్రీకరించాయి.

అణ్వాయుధ గుట్టలు పేరుకుపోయాయి. అణు యుద్ధం వస్తే విజేతలు, పరాజితలు అంటూ ఉండరు. మొత్తం నాశనం తప్ప.

ఈ నూతన పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలు పెట్టుబడిదారీ విధానానికి, సోషలిజానికి మధ్య ప్రధాన వైరుధ్యమని, పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పసరివర్తన చెందడమే నేటి యుగ లక్షణమని, తరుణ స్వతంత్ర దేశాలు ఆర్థికంగా నిలబడటానికి సోషలిస్టు దేశాలు ఆర్థిక సహాయం చేయుట ద్వారా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను పటిష్టం చేయవచ్చుని సూత్రీకరించాయి. ఇండియా, చైనా, యుగోస్లోవియా తదితర వర్థమాన దేశాలు అలీన విదేశాంగ విధానాన్ని అమలు జరిపాయి. అణ్వాయుధాలకు వ్యతిరేకంగా, యుద్ధ వ్యతిరేక ప్రపంచ శాంతి ఉద్యమం ముందుకు వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా అభ్యుదయ రచయితలు, కళాకారులు, మేథావులు, ప్రజాస్వామిక శక్తులు శాంతి ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ నేపథ్యంలో యుద్ధం అనివార్యం కాదు అని 1960 అంతర్జాతీయ కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల ప్రకటన ప్రపంచ శాంతి ఉద్యమానికి ఉత్తేజాన్నిచ్చింది. మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా నిలవరించడంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం, అలీన దేశాలు, శాంతి ఉద్యమం నిర్వహించిన పాత్ర ప్రశంసనీయం.

కాని 1957, 1960 ప్రకటనలను చైనా కమ్యూనిస్టు పార్టీతో పాటు, చిన్న పార్టీలు కొన్ని వ్యతిరేకించాయి. ప్రధాన వైరుధ్యం సామ్రాజ్యవాదం, జాతీయ విముక్తి ఉద్యమాల మధ్య ఉన్నదని, మూడవ ప్రపంచ యుద్ధం అనివార్యమని, శాంతియుత సహజీవనం, శాంతియుత పరివర్తన మార్క్సిజానికి వ్యతిరేకమని కామ్రేడ్ మావో సేటుంగ్ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం జేశాడు. విప్లవ కేంద్రం ఆసియాకు మారిందని, చైనా దానికి నాయకత్వం వహిస్తుందని మావో ప్రకటించాడు. యుద్ధం వస్తే పెట్టుబడిదారీ వ్యవస్థ మొత్తం కుప్పకూలి సోషలిజం వస్తుందని మావో సూత్రీకరించాడు.

మావో సూత్రీకరణలను అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలు అల్బేనియా, మరికొన్ని చిన్న, చితకా పార్టీలు తప్ప ఏవీ అంగీకరించలేదు. అంతర్జాతీయంగా చైనా, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీల మధ్య వచ్చిన విభేదాల ప్రభావం అనేక కమ్యూనిస్టు పార్టీలపై పడింది. చైనా అతివాద దుందుడుకు విధానాలు భారతదేశం, ఇండోనేషియా, తదితర అనేక దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల చీలికకు దారితీసింది. ప్రధానంగా ప్రపంచంలో సభ్యత్వంలో రష్యా తరువాత రెండవ అతిపెద్ద పార్టీ ఉన్న ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ ఊచకోతకు గురైంది. కొన్ని లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిట్టనిలువునా చీలింది. చీలికకు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అభిప్రాయ భేదాలు మాత్రమే ప్రధాన కారణంకానప్పటికీ ప్రేరణ మాత్రం అదే.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలు నూతన పరిస్థితులకు అనుగుణంగా చేసిన అనేక సూత్రీకరణలు కాల పరీక్షలో నెగ్గాయి. కొన్ని సూత్రీకరణలు రివిజనిస్టు భావజాలానికి లోనయ్యాయి. ప్రభుత్వ రంగం, జాతీయ బూర్జువా వర్గంపై భ్రమలు పెరగడానికి దారి తీసింది. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను అంచనా వేయుటలో అనేక కమ్యూనిస్టు పార్టీలు తప్పిదాలకు గురయ్యాయి. సోషలిజానికి పరివర్తన దశగా పెట్టుబడిదారీఏతర పంథా, జాతీయ ప్రజాస్వామిక విప్లవ పంథా కాలపరీక్షకు నిలబడలేకపోయాయి. ఈజిప్టు, సూడాన్, అల్జీరియా, ఇరాక్‌లలో కమ్యూనిస్టు పార్టీలను నిర్వీర్యం చేసి నియంతృత్వ శక్తులు పైచేయి సాధించాయి. దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ మాత్రం ఆ దేశ పరిస్థితులను బట్టి జాతీయ ప్రజాస్వామిక విప్లవం లక్ష్యంగా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్నది

కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీల 21వ సమావేశంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రసంగం

2019 అక్టోబరు 18 నుండి 20 వరకు టర్కీలోని ఇజ్మీర్‌లో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల 21వ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ కొమింటరన్ (కమ్యూనిస్టు ఇంటర్నేషనల్) శతవార్షికోత్సవం సందర్భంగా మనమందరం కలుసుకోవడం ఇది సరైన సమయం. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఆవిర్భావానికి ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఇది సమకాలీన ప్రపంచ చరిత్రపై గొప్ప ప్రభావాన్ని కలుగజేసింది. ప్రపంచ కార్మికోద్యమంలో మైలురాయి. ప్రపంచ సోషలిస్టు దేశాల వ్యవస్థ నిర్మాణంలో విలువైన సేవలందించింది. వలస దేశాల విముక్తి ఉద్యమాలు, స్వాతంత్రోద్యమాలకు ఉత్తేజాన్నిచ్చింది. ప్రపంచ దేశాల్లో శాంతి, సోషలిజం, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సాంఘిక సంక్షేమాన్ని కాపాడుకొనుటలో కొమింటర్న్ ఒక సూచికగా సేవ చేసింది. మానవ జాతి చరిత్రలో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నిర్వహించిన పాత్ర అత్యంత విలువైనది, అజరామరమైనది.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి సంక్లిష్ట, తీవ్ర పరిణామాలకు లోనవుతున్నది. రాజకీయాలలో అనేక సవాళ్ళు ఎదురవుతున్నాయి. అంతర్జాతీయ వ్యాపారం, చట్టాలు, ఆర్థిక పరిస్థితి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. భౌగోళిక ఆర్థిక, రాజకీయ పరిణామాలు అన్ని ప్రాంతాల్లో అస్థిరంగా ఉద్రిక్తంగా తయారయ్యాయి. ఆయుధ పోటీ, టెర్రరిజం పెరిగిపోతున్నాయి. పేద, ధనికుల మధ్య ఆర్థిక అసమానతలు చాలా తీవ్రంగా ఉన్నాయి. ఈ క్లిష్ట పరిస్థితులు శాంతి, స్వాతంత్ర్యాలకు, సార్వభౌమాధికారానికి, వివిధ దేశాల ప్రాదేశిక సమగ్రతకు, సమాంతర, సుస్థిరాభివృద్ధికి ఆటంకంగా మారాయి. ఒకప్పుడు సామ్రాజ్య వాదులకు వియత్నాం యుద్ధ భూమిగా ఉంది.

వియత్నాం పునరైక్యతకు, స్వాతంత్ర్యా నికి, వియత్నాం కమ్యూనిస్టు పార్టీ 30 సంవత్సరాలు పోరాడింది. సామ్రాజ్యవాదులు సృష్టించిన యుద్ధంలో లక్షల మంది వియత్నామీయులు ప్రాణాలర్పించారు. శాంతిని గురించి వియత్నామీయులు అర్థం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేరు.

ఈ క్లిష్ట అంతర్జాతీయ పరిణామంలో ప్రజాస్వామ్యం, సాంఘిక సంక్షేమం, ప్రజా హక్కులు, యుఎన్ చార్టర్, అంతర్జాతీయ చట్టాల మౌలిక సూత్రాలు, శాంతి కొరకు మనస్ఫూర్తిని నిలబెట్టుకోవాలి. గతం కంటే ఎక్కువగా ఉద్యమాలు నిర్మించాలి. కమ్యూనిస్టులు, వర్కర్స్ పార్టీలు, ప్రగతిశీల శక్తుల మధ్య దృఢమైన మైత్రిని సాధించాలి. రాజకీయ సిద్ధాంతం, పార్టీ నిర్మాణం, సైద్ధాంతిక రచనలలో మన అనుభవాలను, అభిప్రాయాలను పరస్పరం మార్పిడి చేసుకోవాలి.

కామ్రేడ్స్..

మా పార్టీ మా ప్రజలు నవీకరణ విధానంలో ప్రధాన దశలోకి ప్రవేశించాం. అనేక సవాళ్ళు ఎదురవుతున్నప్పటికీ సమగ్ర ఫలితాలను సాధిస్తున్నాం. గత సంవత్సరాల్లోనూ, ఈ సంవత్సరం స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 7 శాతం వృద్ధి సాధించాం. సామాజిక అభివృద్ధి, న్యాయం, పౌర సేవలు, విద్య, ఆరోగ్యం, పేదరికం తగ్గింపు తదితర రంగాల్లో మా పార్టీ గణనీయ విజయాలను సాధించింది. పార్టీ నిర్మాణం, దిద్దుబాటు, నాయకత్వాన్ని పటిష్టం చేయుటలో, పోరాట పటిమను పెంచడం ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకుంటున్నాం.

గత కాలంలో వియత్నాం పునర్నిర్మాణానికి తీసుకున్న చర్యలు సోషలిస్టు తరహా అభివృద్ధి ఫలితాల ఆధిక్యతను ధృవపరిచాయి. మా పార్టీ ప్రజల్లో సోషలిజం మార్గంపైన విశ్వాసం పెరిగింది.

మేము 2021లో 13వ జాతీయ మహా సభకు సిద్ధమవుతున్నాం. జరగబోవు మహా సభ అత్యంత ప్రాధాన్యత కలిగింది. సోషలిజం పరివర్తన దశలో జాతీయ నిర్మాణానికి సంబంధించి 10 సంవత్సరాల అనుభవాలను సమీక్షించుకోనున్నాము. ఆచరణ, శాస్త్రీయ వాదనల ప్రాతిపదికగా 30 సంవత్సరాల అమలును తిరిగి అంచనా వేయుటంతో పాటు వివిధ మార్గాలను గుర్తించి, రాబోవు 5 సంవత్సరాలకు లక్ష్యాలను నిర్దేశించుకుంటాము. అదే సందర్భంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం 100 సంవత్సరం 2030, వియత్నాం ఆవిర్భావం 100వ సంవత్సరం 2045 నాటికి వ్యూహాత్మక లక్ష్యాలను రూపొందించుకుంటాము.

మహాసభ నివేదికలను రూపొందించుకోవడంలో మార్క్సిజం, లెనినిజం, హోచిమన్ ఆలోచన ప్రాతిపదికగా సోషలిజం, జాతీయ స్వాతంత్ర్యం లక్ష్యాలను పొందుపరుస్తాము. వారసత్వం- అభివృద్ధి మధ్య, స్థిరత్వం - పునరుద్ధరణ మధ్య, సిద్ధాంతం - ఆచరణ మధ్య ఉన్న సంబంధాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలను చేపడతాము. నూతన పరిణామాల సమయంలో నూతన, కష్టతర సమస్యలను గుర్తించడం, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనుటకు మా పని విధానాన్ని సమీక్షించుకుంటాము.

మా దేశ నిర్మాణం, పునర్నిర్మాణం, అదే విధంగా పునరైక్యత, స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో మాకు సంఘీభావం ప్రకటించి అండగా నిలబడిన కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీలకు, ప్రగతిశీల శక్తులకు విప్లవాభివందనాలు, ధన్యవాదాలు.

రెచ్చగొడుతున్న అమెరికా

అమెరికా, ఉత్తర కొరియా సంబంధాల గురించి ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి ప్రకటన చేస్తూ మేము విధించిన గడువు ఈ సంవత్సరం (2019 డిసెంబర్‌తో) పూర్తవుతుంది. కాని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నారు. కార్యదర్శి పాంపియో యుఎన్ ఆంక్షలను అమలు జరపాలని అరుస్తున్నాడు. భద్రతా సమితి సమావేశంలో ఉత్తర కొరియా (డిపిఆర్‌కె)ను రెచ్చగొడుతూ మాట్లాడాడు. ఇది ఐక్యరాజ్య సమితి చార్టర్, సూత్రాలకు, కర్తవ్యాలకు, ప్రపంచ శాంతికి విరుద్ధం.

(2వ పేజీ తరువాయి)

ప్రసాదించింది. వారు బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ నుండి వచ్చిన హిందువులైనా, సిక్కులైనా, బౌద్ధులైనా, జైనులైనా, పార్సీలైనా, క్రిస్టియన్లు అయినా వారికి క్షమాభిక్ష లభించింది. అయితే 1955 పౌరసత్వ చట్టానికి చేసిన సవరణ సమానత్వ సూత్రాల మూలాలను దెబ్బతీస్తున్నది. ఈ సవరణ కేవలం మూడు దేశాల నుండి వలస వచ్చిన మైనారిటీలనే పేర్కొంది. ఆ విధంగా దక్షిణాసియా ముస్లింల పట్ల భారత్‌కున్న విరోధ భావం బహిరంగంగానే ప్రకటించినట్లైంది. అయితే ప్రస్తుత పౌరసత్వ చట్టం కింద పౌరసత్వం మంజూరు కోసం దరఖాస్తుదారు గత 12 మాసాలుగా, అదే విధంగా గత 14 ఏళ్లలో కనీసం 11 ఏళ్ళు భారతదేశంలో నివసించి ఉండాలి. ఈ సవరణ రెండవ తప్పనిసరి నిబంధనను 11 ఏళ్ల నుండి ఆరేళ్లకు సడలించింది.

ఎన్‌ఆర్‌సి వలలో చిక్కుకున్న హిందువులకు భయపడాల్సిన పనిలేదని బిజెపి భరోసా ఇస్తున్నట్లు కనబడుతున్నది. దాని ప్రధాన ఉద్దేశం మెజారిటీ కమ్యూనిటీని రక్షించడమే. ఎన్‌ఆర్‌సిని గనుక అన్ని రాష్ట్రాల్లో అమలుపరచిన పక్షంలో ప్రభుత్వం చట్టబద్ధంగా ముస్లింలను ఏకాకులను చేసి వారిపై దర్యాప్తు చేయగలుగుతుంది. ఈ మతస్థులు ఈ సవరణ బిల్లు పరిధిలోకి ఎందుకు రావటం లేదన్నది నిజంగా విస్తుగొలిపే అంశం. ఈ దేశానికి చెందిన ముస్లింల పౌరసత్వానికి ఇబ్బందులు కలిగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందా?

మరో ముఖ్యమైన తప్ప ఏమిటంటే, భారతదేశంతో సరిహద్దు కలిగిలేని ఆఫ్ఘనిస్థాన్‌ను ఈ సవరణ బిల్లులో చేర్చారు. అదే సమయంలో, మన దేశంతో సరిహద్దును పంచుకునే మయన్మార్‌ను చేర్చలేదు. ఎందుకంటే, అది పాలక పార్టీకి సైద్ధాంతికంగా ఇబ్బందికరమైన అంశం. అది తన దేశంలోని ముస్లిం జనాభాను తుడిచిపెట్టేస్తోంది. వారు తలదాచుకుందుకు భారత్‌కు వచ్చి వుంటారు.

ప్రజాస్వామిక, సమ సమాజంలో చాలామంది రాజకీయ నాయకులు లౌకికవాదానికి కట్టుబడి ఉన్నామని ప్రమాణం చేస్తున్న పరిస్థితుల్లో, ముస్లింల పట్ల ఇలాంటి వైఖరి ఎంతమాత్రం సమర్థించలేనిది. అనేకమంది ముఖ్యమంత్రులు ఎన్‌ఆర్‌సిని తీవ్రంగా విమర్శిస్తున్న పరిస్థితుల్లో, ప్రపంచ అభిప్రాయం కూడా అటువంటి చర్యకు అనుకూలంగా ఉండదు. ఐరాస కూడా సిఎబిని విమర్శించింది. అంతర్గత అభిప్రాయం కూడా చాలా వరకు దీనికి వ్యతిరేకంగా ఉంది.

జాతీయ రిజిస్టర్ రూపొందించేందుకు రాష్ట్రాల పై ఒత్తిడి తీసుకురావడం, బిజెపికి ఏమాత్రమైనా ప్రయోజనకరంగా ఉంటుందా అన్న అంశంపై రాజకీయ విశ్లేషకులు పర్యాలోకిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి మరింత క్షీణిస్తున్న పరిస్థితుల్లో కొత్త సంవత్సరం 2020లోని మొదటి అర్థభాగంలో, చివరకు రెండవ సగంలోనైనా ఏమైనా మెరుగుదల ఉంటుందా అన్న సందేహాలున్న పరిస్థితిలో ఓట్లు రాబట్టుకునేందుకు బిజెపి ఎన్‌ఆర్‌సిపైనా, ఇంకా అయోధ్య తీర్పుపైనా ఆధారపడవచ్చు. అయితే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, వెనుకబడ్డ ప్రాంతాల్లో, తమ మత పరమైన మూలాలపై కంటే మౌలికావసరాలైన ఆహారం, నివాసం ప్రాధాన్యత సంతరించుకోవచ్చు.

ప్రజలు వాస్తవాలు తెలుసుకొంటున్నారు. అధికారంలో కొనసాగేందుకు రాజకీయ నాయకుల ఎత్తుగడలు వారికర్థం అవుతున్నాయి. వారిలో చైతన్యం పెరుగుతోంది. భారతదేశాన్ని హిందూ దేశంగా రూపొందించేందుకు బిజెపి ఇస్తున్న అధిక ప్రాధాన్యత, బెడిసికొట్టవచ్చు. ఎందుకంటే ముస్లింలు, క్రిస్టియన్లు ఇప్పటికే బిజెపి అంటే మండిపడుతున్నారు. అది తన హిందూ అనుకూల వైఖరితో ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ఇంకా అనేక రాష్ట్రాల్లో ముస్లింలు, క్రిస్టియన్లు చెప్పకోదగ్గ సంఖ్యలో ఉంటున్నప్పుడు అక్కడ అధికారంలోకి రాగలనని ఎలా ఊహించగలదు? దక్షిణాదినే గనుక మనం తీసుకుంటే అక్కడ మైనారిటీలు చెప్పకోదగ్గ సంఖ్యలో ఉన్నారు. అక్కడ విద్య, చైతన్యం హెచ్చు స్థాయిలో ఉండటంచేత, ఇలాంటి ప్రతిపాదనను హిందువులలోని పెద్ద విభాగం సైతం తిరస్కరించే అవకాశం ఉంది. అలాంటి వారిలో చాలామందితో ఈ రచయిత కోల్‌కతా, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో చర్చించడం జరిగింది. వారు ఎన్‌ఆర్‌సిని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇలాంటి ఎత్తుగడలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టును ఆశ్రయించాలని కూడా వారు ప్రతిపాదిస్తున్నారు.

మహాత్మాగాంధీ 150వ జయంత్యుత్సవాల మధ్యలో మనం వున్నాం. ఆయన వివిధ మతాల మధ్య ఐక్యత గురించి మాట్లాడేవారు. అందరినీ కలుపుకొనిపోయే ఏర్పాటులో అందరికీ న్యాయోచితమైన పరిగణనను కోరుకున్నారు. కాబట్టి, నిర్ణయాలు తీసుకునే క్రమంలో సామాన్యులకు కూడా కొంతు ఉండాలని కోరుకున్నారు.

ఈ విలువలు ప్రపంచమంతటా వ్యాప్తిలోకి వస్తుండగా ఎన్‌ఆర్‌సిని బలవంతంగా ప్రజలపై రుద్దడమంటే, పౌరుల, ముఖ్యంగా ప్రధాన మైనారిటీ అయిన ముస్లింల ప్రజాతంత్ర హక్కులను కాలరాయడమే అవుతుంది. అంతేగాక మనం ఆధునిక పరిపాలన గురించి మాట్లాడుకుంటున్న పరిస్థితుల్లో పగ, ద్వేషం తప్ప దీనికేమైనా సమర్థన దొరుకుతుందా?

(ఇన్ఫా)

R.N.I. Regd.No. 27682/75 | Postal Regd.No. VJ/171/2018-2020

Communism (Telugu Monthly) | Vol : 45 No. 1 | January 2020

Postage Date : 2, 3 | Pages 44 | Publishing on 28th

కమ్యూనిజం

పత్రికలో వెలువరించిన వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆ వ్యక్తులకు మాత్రమే పరిమితం. సి.పి.ఐ.కి ఏవిధమైన సంబంధం లేదు.

సమకాలీన రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, తాత్విక, చారిత్రకాంశాలపై మార్క్సిస్టు దృక్కోణం నుండి అమూల్యమైన వ్యాసాలను అందించే "కమ్యూనిజం" పత్రిక చందాదారులుగా చేరండి.

<u>వివరాలకు సంప్రదించవలసినవారు</u>

మేనేజర్, కమ్యూనిజం, 0866-2431301; Cell : 8121223457, 9492366328

Email : editorcommunism@gmail.com
editcommun@gmail.com

చందా వివరాలు

విడి ప్రతి	రూ.	15-00
సంవత్సర చందా	రూ.	150-00
జీవిత చందా	రూ.	1500-00

చందాను ఎం.ఒ. లేక డి.డి. లేక పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆన్‌లైన్ అకౌంటు నెం. 3629002100011823 ద్వారా పై అడ్రసు పేర పంపగోరుతాం.

Printed and Published by **E. Nageswara Rao** for Visalaandhra Vignana Samithi at Visalaandhra Press, Chandram Buildings, Vijayawada-520 004
Editor : **M.C. Venkateswarlu**

పుస్తకం సంఖ్య	KLVA102M191
పుస్తకం పేరు	కమ్యూనిజం
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	45
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినవారు	Sharmila
పేజీలు విడదీసినవారు	Sharmila
స్కాన్ చేసినవారు	akshaya
పరీక్ష చేసినవారు	LAKSHMI
పేజీలు సరిచూసినవారు	
బైండింగు చేసినవారు	
ప్యాకింగు చేసినవారు	
పరిస్థితి	Good